THE ANDHRA PATRIKA-MADRAS

ప్యాస్‌పోర్టుపద్ధతి వాయిదాకు పాకిస్థాన్ అభ్యర్థన : భారతప్రభుత్వ నిరాకరణ

—8 వ పేజీ

ఆంధ్రపత్రిక

318353

పర్షియా ప్రభుత్వంపై కుట్ర: టెహరాన్‌లో విరివిగా అరెస్టులు

—8 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 193 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO. బుధవారం 15-10-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

కొత్తపంటవచ్చేవరకూ రాయలసీమకు యథాప్రకారం సహాయం

ఢిల్లీలో ఆర్థిక మంత్రుల సభ

చింతామణి దేశముఖ్ అధ్యక్షత

కేంద్ర, రాష్ట్ర, స్థానికపన్నుల విధానంపై సమగ్ర పరిశీలన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 14; రాష్ట్ర ఆర్థికమంత్రులసమావేశం కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ అధ్యక్షతను నేడు ప్రారంభమైంది. ఈ సభకు ఆర్థికమంత్రులతో పాటు కొన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు రాజాజీ ప్రభృతులు హాజరౌతున్నారు.

అమ్మకపు పన్ను సమస్య మీద వారు మొదట చర్యను ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

వివిధ రాష్ట్రాలనుంచి కి మంది ముఖ్యమంత్రులూ, ఆర్థికశాఖ, తత్సంబంధ శాఖల అధ్యక్షులు సుమారు 22 మంది మంత్రులు సమావేశంలో పాల్గొన్నారు. కాశ్మీర్ ప్రతినిధి కూడా ఇందులో ఉన్నారు. రిజర్వుబ్యాంక్ గవర్నర్ బెనగల్ రామారావుగారు కూడా దీనికి హాజరయినారు.

చింతామణి దేశముఖ్, మహావీర త్యాగి, గుల్జారీలాల్ నందా, రఫీ అహ్మద్ కిద్వాయ్, టి. టి. కృష్ణమాచారి, అజిత్ ప్రసాద్ జైన్, డాక్టర్ కేస్కర్, కె. సి. రెడ్డి, వి. వి. గిరి, జగజ్జీవనరాం, డాక్టర్ కట్జూ, సర్దార్ స్వర్ణసింగ్, ఎం. పి. షా లు మొదలైన కేంద్రమంత్రులు పాల్గొంటున్నారు.

మద్రాసునుంచి పి. సుబ్రమణ్యం, ఎస్. వి. పి. పట్టాభిరామారావుగారు సుబ్రహ్మణ్యమంత్రి, జి. ఎస్. మేల్లూరే (హైదరాబాద్), కడిదల్ మంజప్ప (మైసూరు) గార్లూ, ప్లానింగ్ కమిషన్ పక్ష్యులయిన దుర్గాబాయి, వి. టి. కృష్ణమాచారిగార్లు కూడా ఇందులో పాల్గొంటున్నారు.

సభా కార్యక్రమం

ఈ సభలో ఆర్థిక మంత్రుల అమ్మకాల పన్ను, వినోదాల పన్ను మొదలైన పన్నులు అన్నిరాష్ట్రాల్లోను ఒకే విధంగా వుండేటట్లు చూడడానికి సమాలోచనలు జరుగగలవని, అట్లాగే, క్రాస్‌బర్డ్ కాంపిటేషన్‌ల విషయమైన పన్నుల విషయంలో గూడా చేయడానికి ప్రయత్నిస్తారని తెలుస్తున్నది. ఈ క్రాస్‌బర్డ్ కాంపిటేషన్ పన్ను అన్ని రాష్ట్రాల్లో ఒకే విధంగా లేకపోవడంవల్ల పోటీని ఏర్పాటు చేసే అనుకూల రాష్ట్రాలయిన బొంబాయి మొదలైన రాష్ట్రాలలో చెరి అధికంగా లాభాలు చేస్తున్నారు.

ఈ సభలో బెంగాలు, సౌరాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు, కేంద్రం, రాష్ట్రం ఇస్తున్న జీతాలను ధృవపుచ్చే తేడావల్ల వస్తున్న ఇబ్బందులను గూర్చి ఈ సభలో ఒక ముఖ్యమైన చర్చను లేవదీయ గలవని తెలుస్తున్నది. ఒక రాష్ట్ర ప్రభుత్వం తన క్రిందపని చేసే ఫ్యూనుకు నెలకు 80 రూపాయలు

(2-వ పేజీ చూడుడు)

ఆకలిబాధవల్ల దొంగతనం

కోర్టులో విద్యార్థి

కలకత్తా, అక్టోబరు 13. క్షుద్బాధవల్ల తాను ఒకయింటిలో దొంగతనం చేయ ప్రయత్నించినట్లు ఒక కళాశాలా విద్యార్థినేడు పోలీసు మేజిస్ట్రేటు కోర్టులో ఒప్పుకున్నాడు.

ఆగస్టు 29 తేదీవేకువజామున ఈ విద్యార్థి ద. కలకత్తాలో ఒక డాక్టరు యింటిలోకి డ్రాయరును తెరవ ప్రయత్నిస్తూవుండగా పోలీసులు అతణ్ణి అరెస్టుచేశారు. క్షుద్బాధవల్ల తాను నేరంచేసినట్లు విద్యార్థి ఒప్పుకున్నాడు.

తన్ను కనికరించాలని, ఇక మీద వ్యాయాంగా ప్రవర్తించడానికి అవకాశ మివ్వాలని ఆతడు కోర్టువారిని ప్రార్థించాడు. మందలింపుతో మేజిస్ట్రేటు అతన్ని విడుదల చేశారు.

స్టర్లింగ్ ప్రాంత ఆర్థిక విధానం

కామన్వెల్తు ఉద్యోగుల ప్రత్యేక నివేదిక

లండన్, అక్టోబరు 18: స్టర్లింగ్ ప్రాంతానికి (కెనడా మినహా మిగిలిన కామన్వెల్తు దేశాలు) అంతటికీ కలిపి స్థూలంగా ఒక ఆర్థిక విధానాన్ని ఏర్పాటు చేయటానికి కామన్వెల్తు ఆర్థిక ఉద్యోగులు ఒక నివేదికను తయారు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు నేడిక్కడ వెల్లడించాయి. నవంబర్, డిసెంబర్‌లలో ఇక్కడ జరిగే కామన్వెల్తు సభ్యదేశాల సమావేశానికి ఇది సమర్పించబడింది.

పౌండ్ [illegible] చర్చలు జరుపుతున్న ఈ ఉద్యోగులు బుధవారం (15 వ తేదీ) తుది సమావేశం జరుపుతారని భావించబడుతున్నది.

అందులో ముఖ్యాంశాలివి:-

(1) స్టర్లింగ్ ప్రాంతపు ఆర్థికస్థితి, డాలర్, బంగారు నిలవలు, వ్యాపార లావాదేవీల వెల్లింపు.

(2) విడివిడిగా వివిధ స్టర్లింగ్ ప్రాంత దేశాల వ్యాపార లావాదేవీల పరిస్థితి.

(3) కామన్వెల్తు పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధి, పెట్టుబడుల ఆవశ్యకత.

(4) వస్తు వ్యాపార విధానాలు, డాలర్లను సంపాదించే ఉన్నత పద్ధతి జనరు, రబ్బరు తగరం మొదలైన సరుకులను గురించి.

కైరోలో డాక్టర్ యస్. రాధాకృష్ణన్, నజీబుల వద్ద స్వాగతాభినందనలు.

దక్షిణాఫ్రికాపట్ల అట్లీ ప్రభృతుల వైఖరి కేవలం కృతఘ్నతట

దక్షిణాఫ్రికా ఆర్థికమంత్రి స్వోత్కర్ష

బ్లాంఫాంటెన్, అక్టోబరు, 18: దక్షిణ ఆఫ్రికా ఆర్థిక శాఖామంత్రి ఇ. హెచ్. లో ఈ వేళ ఇక్కడ ఆఫ్రికా వాణిజ్యమండలి మహాసభను ప్రారంభిస్తూ, అట్లీ ప్రభృతులు దక్షిణ ఆఫ్రికామీద పాగిస్తున్న ప్రచారం, తాగివరోమ్మే గుడ్డు రా అన్నట్లు వుందనీ, ఇంతకన్న కృతఘ్నత జగత్తులో మరి ఉండబోదనీ అన్నారు. అట్లీ మంత్రివర్గం అధికారంలో వుండగా, బ్రిటన్‌కు దక్షిణ ఆఫ్రికా చేసిన సహాయం ఇంతా అంతా కాదు. అదంతా మరచిపోయి, ఆయన ఆయన అనుయాయులు దక్షిణ ఆఫ్రికాను ఇప్పుడు తిట్టినతిట్టు తిట్టకుండా తిడుతున్నారు.

బ్రిటన్‌లోనే కాదు అమెరికాలో కూడా ఏడాదినుంచి మనమీద ఇల్లాగే దుష్ప్రచారం జరుగుతోంది.

అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశం

ట్రిగ్వీలీ ప్రకటన

విక్యరాజ్య కార్యాలయం, అక్టోబరు 18: జనరల్ అసెంబ్లీ సమావేశానికని ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికా రష్యాల విదేశాంగ మంత్రులు నవంబరులో ఇక్కడికి వచ్చినప్పుడు, తమ అగ్రరాజ్య విదేశాంగమంత్రుల సమావేశం జరిపించడానికి ప్రయత్నిస్తానని విక్యరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వీలీ నేటిరాత్రి యిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడిచేశాడు. ఈ సమావేశంలో అంతర్జాతీయ రాజకీయ సమస్యలను గురించిచర్చ జరుగుతుంది. జనరల్ అసెంబ్లీసమావేశ సందర్భంగా అగ్రరాజ్య విదేశాంగమంత్రులు న్యూయార్కులో కనీసం రెండువారాల పాటైనా మకాముచేస్తారు.

కొరియాలో భారీ ఎత్తున మిత్రసేనల దాడి

టోక్యో, అక్టోబరు 14: దాదాపు ఏడాదినుంచీ జరగనంతటి భారీ ఎత్తున కొరియా రంగంలో మిత్రసేనలు ఈ వేళ పెద్దదాడిని ప్రారంభించినవి. మిత్రసేనల కాల్బలం టాంకులు, విమానాల, ఫిరంగుల సాయంతో దాడిచేసి, మధ్య రంగంలో కుంహ్యోకు ఉత్తరంగా రెండు చరియలను పట్టుకున్నవి.

మిగిలిన చోట్ల కొండ కొనలకోసం పోరాటాలు సాగుతున్నవి.

కొరియా పశ్చిమ తీరంలో మిత్రబలాల స్థావరంగా ఉన్నచోడోద్వీపాన్ని అగ్నిమయంగా తిమ బాంబుల్లు చేసినవని ఉత్తర కొరియన్‌ల ప్యాంగ్యాంగ్ రేడియో ప్రకటించింది.

బ్రిటిష్ నౌకపై కమ్యూనిస్టు కాల్పులు

హాంకాంగ్, అక్టోబర్ 14: హాంకాంగ్‌కి నైరృతి దిక్కున 15 మైళ్ళ దూరాన ఉన్న వింటింగ్ ద్వీపం నుంచి అక్కడి కమ్యూనిస్టు ఫిరంగులు నేడు హాంకాంగ్ ప్రభుత్వపు మాటాను పడినవనీద కాల్పులు జరిపినవని హాంకాంగ్ ప్రభుత్వం ప్రకటించింది.

నేపాల్ వెళ్లే భారతీయులు

న్యూఢిల్లీ, అక్టోబరు 14: నేపాలుకు గాని, ఖట్మాండుకుగాని వెళ్లే భారతీయులకు ఇకనుంచీ పర్మిట్లతో నిమిత్తం లేదు. జిల్లా మేజస్ట్రేటు దగ్గరనుంచి ఒక అభిజ్ఞా పత్రాన్ని పుచ్చుకుంటే చాలు.

తూర్పుబెంగాల్లో నానాటికీ అధ్వాన్న పరిస్థితులు

అల్పసంఖ్యాకులకష్టాలపరిశీలనకు మంత్రులసభ

అవసరమని పాకిస్థాన్‌కు భారతప్రభుత్వ సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 13: 'తూర్పు బెంగాలు రాజకీయ పరిపాలనా పరిస్థితులు నానాటికీ అధ్వాన్నమవుతున్నవి. ఇందువల్ల మైనారిటీలకు నష్టకష్టాలు కలుగుతున్నవి. ఈ పరిస్థితులనుగూర్చి విచారించి, వాటిని అంతం చేయడానికి జరూరు చర్యలు గైకొనేనిమిత్తం త్వరలో ఉభయ దేశాల మైనారిటీ మంత్రుల సభ జరపాలి,' అని భారతప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వానికి సూచించినట్లు తెలుస్తున్నది.

అక్టోబరు 1 తేదీ నుండి తూ. బెంగాలు నుండి వచ్చే హిందువుల సంఖ్య యిబ్బడి అయినందుకు కారణభూతమైన పరిస్థితులకు ఆందోళన వెల్లడించే తంతి వార్తను అక్టోబరు 11-వ భారతప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వానికి పంపింది. అక్టోబరు 9 వరకు పదిరోజులలో తూ. బెంగాలునుంచి ప. బెంగాలుకు 94149 హిందువులు వచ్చారు. ప. బెంగాలు నుంచి తూ. బెంగాలుకు వెళ్లిన వారి సంఖ్య 68886. అనగా ప. బెంగాలుకు నికరం 27,816 మంది వచ్చారు. ఇది రైల్వేలమీద వచ్చినవారి సంఖ్య మాత్రమే. భూమార్గమునను, జలమార్గమునను వచ్చినవారి సంఖ్య దీనిలో చేరలేదు. ఇదిగాక దాదాపు 20,000 మంది పరిసర్దు జిల్లాలయిన కూచ్ బీహారు, దినజ్ పూరు, జాదియాలలోనికి ప్రవేశించారు. ఇతర పరిసర్దు జిల్లాలలోనికీ అదేరకమైన వలసలు వచ్చినట్లు తెలుస్తున్నది. ఈ పదిరోజుల్లో తూ. బెంగాలు నుండి ప. బెంగాలుకు 81,669 ముస్లిములు వచ్చారు. ప. బెంగాలు నుండి తూ. బెంగాలుకు వెళ్లిన వారి సంఖ్య 29,159. అనగా ప. బెం

(2 వ పేజీ చూడుడు)

బాలబాలికలకు ప్రత్యేక గంజి సత్రాల ఏర్పాటుకై ప్రభుత్వాలోచన

రివెన్యూమంత్రి మాణిక్యవేలు నాయకర్ వివరణ

మదరాసు, అక్టోబరు 14; ఇటీవల రాయలసీమ జిల్లాలలో అక్కడక్కడా వర్షములు పడ్డప్పటికీ, వెంటనే లాభించేది ఏమీలేదనీ సహాయ కార్యక్రమములు రెండు మూడు నెలలవరకు-అంటే పంట ఏదైనా చేతికివచ్చేవరకు-యథాప్రకారం కొనసాగించవలసి వుంటుందని రివిన్యూ మంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకర్ ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

సహాయ కార్యక్రమం, సహాయ ప్రమాణం గురించి వారం పదిరోజుల్లో కేంద్ర ప్రభుత్వంనుండి సహాయం ఎంత అభిస్తుందో తెలిసిన మీదట నిర్ణయించ బడుతుందనికూడా రివిన్యూ మంత్రి చెప్పారు.

ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ అభిమతము ననుసరించి రాయలసీమ జిల్లా ప్రాంతాలలో పిల్లల నిమిత్తం విడిగా గంజి కేంద్రములను ఏర్పాటు చేయుట గురించి ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ మాణిక్యవేలు నాయకర్ తెలియ జేశారు.

ఈ ప్రతిపాదనను వివరిస్తూ పిల్లల నిమిత్తం గంజి కేంద్రంతోపాటు స్కూలును కూడ ఏర్పాటుచేసి వారికి నిర్దుష్టమైన పాఠ్య క్రమంతో నిమిత్తం లేకుండా బాబాపు కిండర్ గార్టెన్ పద్ధతిలో బోధన ఇచ్చుటకు ఉద్దేశించబడినదని రివిన్యూ మంత్రి అన్నారు.

స్కూలువున్న చోట్లా గంజి కేంద్రము ఏర్పాటు చేస్తారా అనగా అందుకు ఎక్కువవసరం కావలసి వుంటుందనీ ప్రస్తుతమునకు గంజికేంద్ర మున్న చోట పిల్లల నిమిత్తం స్కూలును ఏర్పాటుచేసి అక్కడ వారికి ఆట పాటలు చేయుటయేగాక గంజికూడా ఇస్తారని మంత్రిగారు అన్నారు.

ఫామన్ కోడ్‌ను మార్చే ఉద్దేశ్యమేమైనా వుందా అనగా ఆ విషయం ఆలోచనలోకి లేదనీ ఫామిన్‌కోడ్‌తో నిమిత్తం లేకుండా నే ప్రభుత్వం సహాయ కార్యక్రమము కొనసాగిస్తున్నదన్నారు.

టోక్యో, అక్టోబరు 18: దాదాపు రెండున్నర లక్షల మంది జపాన్ బొగ్గుగని కార్మికులు జీతాల హెచ్చింపుకోసం నేడు సమ్మెప్రారంభించారు.

యు. పి. ఉద్యోగులు విధిగా ఖద్దరు ధారణ

లక్నో, అక్టోబరు 18: 200 రూపాయలు, అంతకంటె తక్కువ జీతం పుచ్చుకొంటున్న ఉద్యోగులు ఆఫీసు గంటలలో నిర్బంధంగా ఖద్దరు ఉపయోగించేటట్లు చేసే సూచన ఒకటి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ విచారణలో వున్నదని నేడు యు. పి. ఎసెంబ్లీలో పరిశ్రమలశాఖామంత్రి శ్రీ హనుమంసింగ్ వెల్లడించారు. రాష్ట్రంలో ఖద్దరు అమ్మకం బాగా పెరిగిపోయిందని మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి తెలిపారు.

ఇండియాకు మరి 50 వేల టన్నుల చైనా బియ్యం

పెకింగ్‌లో ఉభయుల ఒప్పందం

హాంకాంగ్, అక్టోబర్ 14: ఇండియాకు మరి 50 వేల టన్నుల బియ్యం అమ్మటానికి చైనా అంగీకరించింది. ఉభయప్రభుత్వ ప్రతినిధులు నిన్న పెకింగ్‌లో ఒప్పందంపై సంతకాలు పెట్టారు.

చైనా ఉపవాణిజ్యమంత్రి లైచెన్నింగ్ సంతకంచేస్తూ, బియ్యమేకాక ఉభయదేశాల మధ్యనూ వ్యాపారానికి ఉపయోగించే అవకాశ సరుకులు ఉన్నవనీ, వ్యాపారాన్ని అభివృద్ధి చేయటానికి ప్రయత్నించాలనీ కోరారు. భారత ప్రతినిధి టి. ఎన్. కౌల్ సమాధానమిస్తూ చైనాలోని ధాన్యపు అవసరం పెరుగుతున్నప్పటికీ, చైనా ఇండియాకు బియ్యం పంపుతున్నందుకు కృతజ్ఞత తెలిపారు.

గడచిన మేలోలో లక్ష టన్నుల బియ్యాన్ని సప్లయిచేయటానికి చైనా అంగీకరించి ఉన్నది. నిన్న జరిగిన ఒప్పందం ధాన్యసప్లయిలో చేసుకున్న ఒప్పందాల్లో అయిదవది.

రష్యా ఆర్థికవిధానం

కమ్యూనిస్టుపార్టీ ఆదేశం

లండన్, అక్టోబరు 18: రష్యా ఆర్థిక సమస్యలనుగూర్చి స్టాలిన్ ప్రకటించిన పత్రాన్ని దృష్టిలో వుంచుకొని, దేశఆర్థిక కార్యక్రమానికి కొత్త రూపాన్ని కల్పించవలసిందిగా కోరుతూ పాలిటిక్యుట్ కమ్యూనిస్టుపార్టీ ఒక కమిటీని, స్టాలిన్‌ను ఆదేశించింది. ఈ కమిటీలో సభ్యులు పదిమందిఅని మాస్కో రేడియో ప్రకటించింది.

'రాయిబారి కెన్నన్‌ను తొలగించవలసిందే'

మాస్కో, అక్టోబరు 14: మాస్కోనుంచి అమెరికన్ రాయబారిని జార్జి కెన్నన్‌ను ఉపసంహరించ వలసిందిగ పువరుద్ఘాటిస్తూ, రష్యా అమెరికాకు ఈ వేళ మళ్ళీ ఒకసందేశం పంపింది. కెన్నన్ రష్యానుగురించి చేసిన ద్వేషపూరితమైన ప్రకటనలను అమెరికా సమర్థించడాడటం ఏమాత్రం సంభావ్యంగా లేదనీ, ఈ విషయమై అక్టోబరు 8వ తేదీన అమెరికా వ్రాసిన లేఖను తాము పాటిగా తీసుకోమనీ, రష్యా స్పష్టంచేసింది.

పేరు మోసిన దుండగీడు సయద్ హుసేన్

ఉద్గీర్‌లో అరెస్టు

హైదరాబాదు అక్టోబరు 14 పేరు మోసిన దుండగీడుగా పోలీసులు చేసే పేర్కొనబడిన సయ్యద్ హుసేన్ మొన్న 11వ తేదీనాడుఉద్గీర్‌లో అరెస్టు అయినాడు. అతనివద్ద ఒక పైస్టలు తుపాకి, ఏరో కొన్ని సొత్తులూ కూడ దొరికాయి.

ఈ హుసేన్ ఇదివరకు ఎన్నో శిక్షలు అనుభవించి యున్నట్లూ, అతని దుశ్చర్యలు బీదరు జిల్లాకు మాత్రమే పరిమితం కాక పాని ఇరుగు పొరుగు లనున్న ప్రాంతాలకు గూడ వ్యాపించినట్లు పోలీసులు ఇవాళ ఇక్కడ చెప్పారు.

మహబూబాబాదులో ఇద్దరు దుండగుల అరెస్టు

హైదరాబాదు, అక్టోబరు 14 - ఎ వెంకులు, యస్. కొండయ్య అనే యిద్దరు మహబూబాబాదుకు చెందిన ప్రచ్ఛన్న దౌర్జన్య వాదులను పోలీసులు ఇటీవల పట్టి కేసినట్లు అక్కడి నుంచివచ్చిన ఒక వార్త తెలుపుతున్నది కాని, ఈ వార్త ఇక్కడ ఇంకా అధికారిత్యా ధ్రువ పడలేదు.

జెకోస్లోవాకియాకు అమెరికా హెచ్చరిక

అమెరికాకు రష్యా హెచ్చరిక

వాషింగ్టన్, అక్టోబర్ 13 జెకోస్లావాకియా ప్రభుత్వం అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి విలియమ్ ఓటెన్‌ను నిర్బంధంనుంచి విడిచిపెట్టనంతకాలం అమెరికా జెకోస్లావాకియాల మధ్య సత్సంబంధాలు నెలకొనటం అసంభవం అని, అమెరికా ప్రభుత్వం వాషింగ్టన్‌లోని నూతన జెక్ రాయబారికి స్పష్టంచేసింది

జెకోస్లావాకియా నూతన రాయబారి డా॥ కారెల్ పెట్రిజెల్కా ఈ వేళ విదేశాంగ కార్యాలయంలో సహాయ కార్యదర్శి డా॥ బ్రూస్‌ను కలుసుకున్నాడు

అబలసుధ స్త్రీల సమస్తవ్యాధులకు వజ్రాయుధం

స్త్రీల కుసుమవ్యాధులకు చాల ప్రశస్తమైనది. అకాల ఋతుస్రావము బహుగా జారీకాక పోవుట, లేక మిశ్రమముగా స్రవించుట, తుకుకూల, యోనికూల, ఒడలునొప్పులు, నడుమునొప్పులు, తలనొప్పులు, కుంగిపడడ, కాళ్లలాగట, పిన్నుపూసలో నొప్పి, మన స్తిమితము లేకుండుట, నిద్రపట్టకుండుట, జ్వరము వచ్చినట్లుండుట, పైత్యవికారములు, శరీరము కృశించుట, అరుచి, బలహీనత, మలబద్ధకము, హిస్టీరియా మొదలగు సమస్తవ్యాధులకు ప్రశస్తమైనది వంధ్యా స్త్రీలు తప్పక సంతానవతులగుదురు. వీసా 1-8 రు 8/- పోస్టేజి 0-14-0

ఇండియన్ మెడిసన్ హౌస్ (24), లక్ష్మీటాకీస్ రోడ్ విజయవాడ-3.

గంటల పంచాంగం

సంవత్సరం సం॥ ఆశ్వయుజ బ॥ ద్వాదశి
1952 సం॥ అక్టోబరు 15 బుధవారం
బు॥ ద్వాదశి రా 12-14 పూర్వాభాద్ర 24-0
వర్జ్యం ప 1-25 ల 3-12 కు.
బ॥ త్రయోదశి అక్టోబరు 16 గురువారం
గు॥ త్రయోదశి రా 2-5 పూర్వాభాద్ర ఉ 7-12
వర్జ్యం ప 8-5 ల 4-50 కు.

ఆంధ్రపత్రిక

ఇడుపులపాయ నుండి పుట్టిన కరవు పుష్పమిదియు తన మనంబున కగి తా కొనుటకు నవనీతమునకు కరవాయజమా నరమదర్శనవదనుల కెల్లన్-(మహాకారకము)

సంవత్సరం సం॥ ఆశ్వయుజ బ॥ ద్వాదశి
బుధవారం

పాకిస్తాన్ ద్వంద్వ విధానం

లోగడ వార్తలు సూచించినట్లే పాస్పోర్టు పద్ధతిని మరొకమారు పంపాటు వాయిదా వేయవలసిందని పాకిస్థాన్ ప్రభుత్వం భారతప్రభుత్వాన్ని కోరింది. కాని భారత ప్రభుత్వం ఆ కోరికను తిరస్కరించి లోగడ ఏర్పాటు ప్రకారం 14 తేదీ రాత్రినుంచీ పాస్పోర్టు విధానం అమలు జరుపనిశ్చయించింది.

అసలు మొదట పాకిస్తాను ప్రభుత్వమే ఈ పద్ధతిని అమలు జరుపాలని పట్టుపట్టింది. భారత ప్రభుత్వం కాదన్నా వినలేదు. ఇపుడు తీరా అన్నిఏర్పాట్లు జరిగినతరువాత ఆఖరుక్షణంలో వాయిదా వేయమని పాకిస్తాను అడగటానికి కారణా లేమిటో వివరించలేదు.

వారు వివరించక పోయినా బోధపడుతూనే ఉన్నాయి. పాస్పోర్టులను ఇవ్వటానికి ఏర్పాట్లు పూర్తికాలేదని, అందు కవసరమైన కాగితాలు సిద్ధంకాలేదని కుంటి సాకు ఒకటి పరోక్షంగా వదిలారు కాని ఇది ఎవరికీ నచ్చేదికాదు. ఈ పద్ధతి ఇపుడు వద్దని భారత దేశం తనవిని ఇల్లు కట్టుకొని అడిగినా పాకిస్తాను వినలేదు. పైగా దీనినిగురించిన ఒప్పం దాన్ని భారత ప్రభుత్వంతో చెప్పకుండానే ప్రకటించింది. ఇంతా చేసి ఇపుడు కాగితాలు తయారు కాలేదనటంచూస్తే పాకిస్తాను పరిపాలనా యంత్రం శిథిలమైపోయి యుండాలి. దానికి భారత ప్రభుత్వం ఏమి చేయగలదు? కాని అసలుకారణం ఇది కాదు. తూర్పు పాకిస్తానులో ఆర్థికస్థితి విపరీతంగా చెడిపోయింది. తరుచు అనేకచోట్ల బందిపోట్లు, దొంగతనాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత దేశం వెళ్ళిపోదలచినవారిని బాధపెట్టడం జరుగుతోంది. కేవలం హిందువులు మాత్రమే వెళ్ళిపోతుంటే వారికేమాత్రం బాధ ఉండేదికాదు. ముస్లిములు కూడా భారతదేశానికి వచ్చేస్తున్నారు.

ఇలా వచ్చే ముస్లిములు సామాన్యపౌరులైతే వారికి కష్టం, అభ్యంతరం ఉండవు. కాని అలా వెళ్ళిపోదలచినవారిలో ప్రభుత్వ ఉద్యోగులు, రైల్వే ఉద్యోగులు, సైనికోద్యోగులూ కూడా ఉన్నారు. వీరు తమ కేదో పాకిస్తానులో ఒరగబోతున్నదని వెళ్ళారు. ఆశాభంగం చెందారు. అందువల్ల తిరిగి భారతదేశానికి రావాలనుకుంటున్నారు.

వీరందరు వెళ్లిపోవటంవల్ల పరిపాలనా యంత్రం, ప్రజోపయోగకాళులు తారుమారు అవుతాయని భయపడి యుండవచ్చు. ఈ ఎద్దడినుండి తప్పించుకోటానికి వ్యవధి కోసం పాస్పోర్టు పద్ధతిని వాయిదా వేయమని అడిగి యుండాలి. పాకిస్తాన్‌ను వదలి పోవద్దని ముస్లిము దేశభక్తి పేరిట వీరికి విజ్ఞప్తులు చేసినా ప్రయోజనం ఉన్నట్లు లేదు. పాకిస్తాను ప్రధాని నజీముద్దీను కూడా ఢాక్కాకు వెళ్లారు.

అదీకాకుండా పాస్పోర్టు పద్ధతి వాయిదా పడినట్లయితే ఈ లోపున హిందువులు అనేకమంది వెళ్లిపోతారని కూడా వారి ఉద్దేశం అయి యుండవచ్చు. సరిహద్దు కు వెళ్ళితే ఈ అనుమానము ధృవపడుతోందంటున్నారు. ఈ క్రింది లెక్కలు కూడా ఆ అంశాన్ని ధృవపరచగలవు.

ఈ నెల 9 వ తేదీతో అంతిమైన 10 రోజులలోనూ దాదాపు 94149 మంది హిందువులు పశ్చిమబెంగాలుకు వచ్చారు. తూర్పు బెంగాలుకు 68836 మంది వెళ్ళారు. 25313 మంది ఎక్కువగా పశ్చిమ బెంగాలుకు వచ్చారన్నమాట. వీరు రైలుమీద వచ్చినవారు. వీరుకాకుండా లెక్కకు తేలియకుండా రోడ్లమీద, పడవలమీద కూచిబీహారు, దింజాపూరు తదితరచోట్లకు వచ్చినవారు ఇంకా 20 వేలమంది ఉన్నారు. పశ్చిమ బెంగాలుకు 31,769 ముస్లిములు వస్తే వెళ్ళినవారు 29,179. అంటే 2,690 మంది ముస్లిములు ఎక్కువగా వచ్చారు. దీనివల్ల అల్పసంఖ్యాకులకు రక్షణ లేదని విదితమవుతోంది. నజీముద్దీన్ పరిపాలన కేవలం నాజీ పరిపాలన క్రింద తయారవుతున్నది. ఉభయ దేశముల అల్పసంఖ్యాకుల మంత్రులు సమావేశమవవలెనని కోరటం తప్పనిసరి అయినది.

పాస్పోర్టు పద్ధతిని వాయిదావేయటానికి భారత ప్రభుత్వం తిరస్కరించింది. 15వ తేదీనుండి అమలులో ఉండటానికైనా ఒప్పుకోవాలి. లేదా అసలు ఆ పద్ధతికి స్వస్తిచెప్పటానికైనా ఒప్పుకోవాలి. అంతేకాని పాకిస్తాను రెండువిధాలా లాభంపొందటానికి వీలులేదు.

ఆర్థిక మంత్రుల సభ

[1 వ పేజీ తరువాయి]

జీతం ఇస్తుంటే, కేంద్రం 80 రూపాయలు ఇస్తున్నది. దీనితో అప్యాయులలో అసంతృప్తి, పనిలో మార్పు ముట్లూ అన్నీ పుట్టుకువస్తున్నాయి. అందువల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఇస్తున్న జీతాలతో సమంగా వీరికి జీతాలు ఇచ్చేందుకు సబ్సిడీ ఇవ్వవలసిందిగా కోరగలవని తెలియవస్తున్నది.

పన్నుల విభాగసంఘాన్ని నియమించబడాన్ని గూర్చి వర్తమానాలు వచ్చినప్పుడు ఏ విషయాలను అట్టిసంఘం దృష్టిలో పుంచుకుని పనిచేయాలో గూడా ఆర్థికమంత్రులు ఆలోచించగలరని తెలుస్తున్నది.

(1) కేంద్ర, రాష్ట్ర, స్థానిక సుంకాల పరిశీలన (2) అభివృద్ధి ప్రణాళికల అమలు జరపడానికి ప్రస్తుతం పన్నులపద్ధతి అనుకూలంగా వున్నదా? (3) పన్నుల భారాన్ని సమంగా, న్యాయంగా వివిధ తరగతులమధ్య పంచేది ఎట్లా? (4) ద్రవ్యోల్బణాన్ని పన్నులు ఎంతవరకు అరికట్టగలుగుతున్నాయి? వీటిని ప్రయోగించడంలో లోపాలేమున్నాయి?

ఈసమావేశం ఎజెండాలో తక్రింది అంశాలుగూడా వుంటాయని పి. టి. ఐ. వార్తాసంస్థ తెలియజేస్తున్నది. (1) వివిధ రాష్ట్రాల బడ్జెటువిధానాల సమీకరణ (2) వస్తువుల ధరల కంట్రోలు (3) చిల్లర ఆదాయాల పాదుపు, (4) రాష్ట్రాల ఆర్థిక అవసరాలు (5) రాబడి పన్నుల వసూలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారం (6) జీతాలు, వాటిస్కేలులు (7) ప్రజలవద్ద ఋణం తీసుకోవడం.

గుంటూరుజిల్లా విద్యార్థి సమ్మేళన మహాసభలు, గుంటూరులో, నవంబరులో జరుగుటకు, మొన్న 10 వ తేదీన గుంటూరులో కొమ్మనేని వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన జరిగిన సమ్మేళన మహాసభల అభ్యర్థనసంఘంవారు నిశ్చయించారు.

బెంగాల్ హిందువులకు భద్రత చేకూర్చాలి

నెహ్రూ లియాకత్ ఒప్పందం రద్దు కావాలని ఆర్.ఎస్.ఎస్. నాయకుడు గోల్వాల్కర్ సూచన

న్యూఢిల్లీ అక్టోబరు 14: తూర్పు బెంగాలు నుంచి హిందువులు పారిపోయిరా నవసరంలేని దర్యాప్తును భారత ప్రభుత్వం వెంటనే అవలంబించి, ఈసమస్యను ఫైసలు చేయాలని ఆర్.ఎస్.ఎస్. నాయకుడు శ్రీగోల్వాల్కర్ నేడిచ్చిన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఇందుకుగాను ముందుగా నెహ్రూ లియాఖతలీ ఒప్పందం రద్దయినట్లు ముందు ప్రభుత్వం ప్రకటించాలని, తరువాత తూర్పుబెంగాలు హిందువుల్లో భయంపోయి భద్రత ఏర్పడేటట్లు చూడాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నెహ్రూ కలకత్తాకు ప్రయాణం పెట్టుకోవడం గూడా యోగ్యమైన పనిగా ఆయన పేర్కొన్నారు.

అక్టోబరు 24 నుంచి గోవధను నిషేధించాలని కోరుతూ ఇంటింటికిపోయి ప్రచారంచేసి, అందరి సంతకాలను తీసుకొని రాష్ట్రపతికి మహజరును పంపడానికి తాము ఒక ఉద్యమాన్ని ప్రారంభింపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిని డిసెంబరు 5-వ తేదీనాడు అధ్యక్షునికి సమర్పించాలని తన ఆలోచన అయినట్లు గూడా ఆయన ఈ సందర్భంలో తెలియజెప్పారు.

ప్రభుత్వం గనుక ఈ మహజరును నెరవేర్చకుంటుకోకపోతే, ఆర్.ఎస్.ఎస్.అప్పుడుచట్టబద్ధమైనమార్గాల ద్వారా గోవధను నిషేధించడానికి ఉద్యమాన్ని ప్రారంభిస్తుందని శ్రీ గోల్వాల్కర్ చెప్పారు.

'కాశ్మీర్‌లో పరిస్థితి సక్రమంగానే ఉన్నది'

అబ్దుల్లాతో సంప్రదించిన కరియప్ప ప్రకటన

జబల్పూర్, అక్టోబర్ 14: కాశ్మీరులో పరిస్థితి అన్నివిధాలా సక్రమంగానే ఉన్నదనీ, తాను ఇటీవల షేక్ అబ్దుల్లాతోనూ, తదితర నాయకులతోనూ సంప్రదించి వచ్చానని భారత సర్వసేనాని జనరల్ కరియప్ప నేడిక్కడ వెల్లడించారు.

నేడిక్కడ ఏర్పాటయిన ప్రత్యేక సైనిక పెరేడ్‌లో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు.

తూర్పు బెంగాలు అధ్వాన్న పరిస్థితి

(1-వ పేజీ తరువాయి)

గాలకు వచ్చినవారి నికరం సంఖ్య 2,790.

బీహారు, ఒరిస్సాలకు ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

కలకత్తా, అక్టోబరు 18: తూర్పు బెంగాలు నుండి వచ్చిన శరణార్థులలో బీహారు 15 వేల మందిని, ఒరిస్సా 15 వేలమందిని అంగీకరించాలని ప్రధాని నెహ్రూ స్వయంగా బీహారు, ఒరిస్సా ప్రభుత్వాలను ప్రార్థించినట్లు నేడు అధికారికత్యా తెలిసింది. ఈ రెండు ప్రభుత్వాలు పాస్పుకుంటే త్రోత్తగా తూర్పు బెంగాలునుండి వచ్చినవారిలో 30 వేలమందిని పశ్చిమబెంగాలు ప్రభుత్వం ఈ రెండు రాష్ట్రాలకు పంపుతుంది.

రాష్ట్ర పునర్నిర్మాణానికి పార్లమెంటుసభ్యుని సూచన

పాట్నా, అక్టోబరు 18: బ. బెంగాలు శరణార్థి సమస్యను పరిష్కరించ వీలు కలగడానికి బీహారునందలి శాంతాళ్ పరగణాలు, పూర్ణియా, మానభూమున్నగుజిల్లాలను ప. బెంగాలులో కలిపివేసి, ఉత్తరప్రదేశ్ తూర్పు జిల్లాలయిన దేవారియా, బాలియా, గాజీపూరు, అజామ్‌ఘర్లను బీహారులో కలపాలని పార్లమెంటు సభ్యుడయిన శ్రీ మహేశ్వరప్రసాద్ నారాయణ్ సింగ్ గారు ఒక ప్రకటనలో సూచిస్తున్నారు.

"ఉత్తరప్రదేశ్ తూర్పు జిల్లాల విజ్ఞానము, భాష, ఆచార వ్యవహారములు బీహారు ప్రజల విజ్ఞానానికనుగుణంగా వుండడంవల్ల వాటిని బీహారులో కలపడం సులభమవుతుంది. ఉత్తరప్రదేశ్ 50 జిల్లాలతోకూడిన రాష్ట్రం మరదంవల్ల పరిపాలనా సంబంధమైన కష్టములుండవు. పైగా పరిపాలనా సంబంధమైన యిబ్బందులు తగ్గుతవి. ఉదారహృదయులు, దయామయులు అయిన పండిత పంత్ మున్నగు మంత్రులు, ఉత్తరప్రదేశ్ ప్రజలు ఈ సూచనకు అనుకూలంగా వుంటారని విశ్వసిస్తున్నాను" అని సింగుగారు ప్రకటనలో చెప్పుతున్నారు.

నెల్లూరులో వర్షం

నెల్లూరు, అక్టోబరు 13: ఇక్కడ వానలు కురుస్తున్నవి. పెన్నానదికి రెండు అడుగుల నీరు వచ్చింది.

తాడేపల్లిగూడెం తాలూకాలో కరువు

మూర్తిరాజుగారి ప్రకటన

తాడేపల్లిగూడెం, అక్టోబరు 13:- ఉంగుటూరు, భీమడోలు, తాడేపల్లిగూడెం తీర్థాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలి. వెంటనే కరువు నివారణ పనులు ప్రారంభించాలి. అని శాసనసభ్యుడు చింతలపాటి వరప్రసాదమూర్తి రాజుగారు ప్రకటన చేశారు. పెట్టుబడిలేక వ్యవసాయపు పనులు పక్షాలంలో జరగకపోవటంవల్ల పాటకజనంచాలా హీనస్థితిలో వున్నారనీ, నిత్యజీవితావసరాలైన వస్తువులను కూడా కొనుక్కోలేకుండా వున్నారనీ వారు తెలుపుతున్నారు. స్వ. వి.

తూర్పు గోదావరిలో కరువుపనుల అవసరం

కాకినాడతాలూకా వ్యవసాయ కూలీ కాంగ్రెస్‌వారి తీర్మానాలు

కాకినాడ, అక్టోబరు 12: పెద్దాపురం, రాజమండ్రి, పిఠాపురం, కాకినాడ, తుని తాలూకాలలోవ్యవసాయ కూలీలు చేసేందుకు పనులు లేక ఇబ్బంది పడుతున్నారు. కనుక కరువునివారణ పనులు ప్రారంభించాలి. అని తాలూకా వ్యవసాయకూలీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో తీర్మానించారు. రెడ్డికామయ్యగారు అధ్యక్షత వహించారు. కూలీవాడలలో చౌకదుకాణాలు వెంటనే పెట్టించాలి. ఆధికారికోత్పత్తి ప్రణాళికక్రింద కూలీజనులు పాసుచేసికొంటున్న భూములను వారికి దఖలు చేయాలి. కౌలుభూములను భూములులేని వారికిచ్చే పద్ధతిని వెంటనే అమలు పరచాలి. కమ్యూనిటీ ప్రాజెక్టు పథకాల సంఘాలలో జిల్లా వ్యవసాయకూలీ కాంగ్రెసుకుకూడా ప్రాతినిధ్య మివ్వాలి. వెంటనే తీర్థాలు చేశారు. ఈ దినవ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. కామయ్యఅధ్యక్షుడు, కనకశ్రీ వీరన్న ఉపాధ్యక్షులు. ఎం. ప్రభుదాసు ప్రధానకార్యదర్శి, ఇనకోటి కామయ్య సంయుక్త కార్యదర్శి.

చెన్నరాష్ట్ర రైతు మహాసభ

నవంబరు 2 న మీంజూరులో ఏర్పాటు

విజయవాడ, అక్టో: 13. రైతాంగమునకు సంబంధించిన వివిధసమస్యలను చర్చించుటకుగాను. చెన్నరాష్ట్ర రైతు మహాసభ నవంబరు 2 వ తేదీన వెంకట్టపాలెం జిల్లా మీంజూరులో యేర్పాటు చేయబడినదనిన్నీ, యీ మహాసభకు, మద్రాసురాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టి. సి. రామస్వామిరెడ్డియార్ అధ్యక్షతవహించెదరనీ కృషికార్ లోక్ పార్టీవాయకులు రంగాగారు ప్రారంభించెదరనిన్నీ ఆంధ్రకిసాన్ సమ్మేళన, అధ్యక్షులు గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు తెలుపుతున్నారు.

రైతుల కష్టనష్టములు. ప్రస్తుతము మద్రాసు రైతాంగంలో పైఅదనపు పన్నులవేయుటకు, ప్రస్తుతం మద్రాసుప్రభుత్వము తెలపెట్టిన బిల్లుల ప్రతిఘటన, ఇనాం రద్దుబిల్లు, కౌలుబిల్లు, వ్యవసాయకూలీల రక్షణ బిల్లు, ప్రాజెక్టులు, వగైరా అనేక ప్రధానవిషయములు చర్చకు రానున్నవి. రాష్ట్ర రైతాంగములో నూతన చైతన్యము కల్గించుటకు రైతులను సంఘటితపరచుటకు, యీ మహాసభ కు కార్యక్రమాన్ని యివ్వగలదు. ప్రతిజిల్లానుండి రైతు ప్రతినిధులు పాల్గొనాలి మహాసభను జయప్రదం చేయాలని. వెంకటసుబ్బయ్యగారు తెలుపుతున్నారు. మహాసభకు హాజరయ్యే ప్రతినిధులకు ఆహ్వానసంఘము వారు భోజనాదివసతులు యేర్పాటు చేసెదరు. ప్రతినిధి రుసుము 8/-యిలు.

బెంగుళూరువద్ద గూడ్సుబండి పట్టాలు తొలగినది

మదరాసు, అక్టోబరు 13: బెంగుళూరు నగరంనుండి అర్సికెరకు వస్తూఉండిన ఒక గూడ్సుబండి హరేహల్లి రుంకూరు స్టేషనులమధ్య అక్టోబరు 12 వ తేదీ సాయంత్రం పట్టాలుతొలగి రైళ్ళ రాకపోకలకు అటంకం కలిగింది. అక్టోబరు 18 వ తేదీ ఉదయం 10-10 గంటలకు రైళ్లు సరాసరిగా వెళ్లడం వీలైంది.

కీ॥ శే॥ వేలూరు రాజగోపాల మొదలియార్

మదనపల్లి, అక్టోబరు 12: ఈ పట్టణ ప్రముఖుడు వేలూరు రాజగోపాలమొదలియార్ గారు గత గురువారం రాత్రి హృద్రోగముచేత ఆకస్మికంగా చనిపోయారు. వీరికి యున్నూ 70సం॥రాలు. ముగ్గురు కుమార్తెలు, యిద్దరు కుమారులు గలరు. వీరు యెన్నో ఆధ్యాత్మిక సంస్థలకు మేనేజింగ్ ట్రస్టీగా ప్రముఖులు. (స్వ. వి.)

నవంబరు 4-5 లలో స్వామీ సీతారాం ఢిల్లీ యాత్ర

భీమవరం, అక్టోబరు 13: ఆంధ్రరాష్ట్ర సాధనకై, తాము సంకల్పించిన కార్యక్రమమును, అమలు జరుపుటకు స్వామీ సీతారాం, యీ నెలాఖరున భీమవరంలో బయలుదేరి నవంబరు 4, 5, తేదీలలో,-పార్లమెంటు సమావేశము జరుగు సమయమునకు-ఢిల్లీ చేరుకొనెదరని, సేవా వెంకటాచలపతి గారు తెలుపుచున్నారు.

ప్రకాశంగారి యింటి ముందర సత్యాగ్రహం

మదరాసు, అక్టోబరు 14: ప్రకాశం గారి యింటి వరండాలో ఆమరణాంతర ప్రాయోపవేశము చేయుచున్న శ్రీ టి. అమృతరావు, శ్రీ పత్తి సీమయ్యగారలు నేడు 5 వ రోజు ఉల్లాసం కొనసాగిస్తున్నారు. వీరు ఉన్నవా సంగాను ధైర్యంగాను తమ దీక్షను సాగిస్తున్నారు. జలము, అవసరమైతే నిమ్మరసము ఉపయోగిస్తున్నారు.

నిన్న స్థానిక ఆంధ్రులు చాలామంది వచ్చి వీరి ఆశయమును బలపరుస్తూ, దీక్షాపరులకు పూలమాలలు వేసి సత్కరించారు. ప్రకాశం గారిని ఆంధ్రరాష్ట్ర సాధనకు, పూనుకొనవలసినదిగా వినతి పత్రముల ద్వారా, తీర్మానముల ద్వారా కోరుటకు స్థానికాంధ్రులు నిర్ణయము చేసుకొనిరి.

ఇవ్వాళ మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ గొట్టిముక్కల వెంకన్న స్థానిక ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు శ్రీ మంతెన రామరాజు ఏలూరు పురప్రముఖులు శ్రీ భోగరాజు బుచ్చి రామయ్యగారలు దీక్షా పరులను పరామర్శించి, వీరి లక్ష్యసిద్ధికి తామునూడా కృషి చేసెదమని తెలియ జేశారు.

ప్రాయోపవేశము ప్రారంభించిన సీమయ్యగారికి వారి భార్య శ్రీ మతి మణిగారు లేఖద్వారా, సీమయ్య, అమృతరావులు చేస్తున్న ప్రాయోపవేశమును బలపరుస్తూ, ప్రకాశంగారిని రంగంలో దింపడానికి తామునూడా ప్రాయోపవేశము చేయగలనని తెలియజేశారు. వీరుకూడా రాష్ట్ర సాధనకు భీమవరంలో సత్యాగ్రహము చేసి యున్నారు.

పొట్టి శ్రీరాములుగారి ఆమరణ నిరశనదీక్ష

స్వామీ సీతారాం ఆశీస్సులు

భీమవరం, అక్టోబరు 13: మద్రాసు నగర సమస్యా పరిష్కారముతో గూడిన ఆంధ్రరాష్ట్ర సాధనకై ఆమరణాంత ఉపవాసము సంకల్పించి, పొట్టి శ్రీరాములుగారు భీమవరం వచ్చి స్వామీ సీతారాం ఆశీస్సులు పొందారని, శ్రీరాములుగారు 15 వ తేదీన చెన్నపట్నం చేరుకొని 19వ తేదీ లగాయతూ ఉపవాస యజ్ఞం ప్రారంభిస్తారని సేవా వెంకటాచలపతిగారు తెలుపుతున్నారు. ఈ ఉపవాస ప్రారంభము నకై శ్రీరాములుగారు గాంధీ స్మారక నిధి ఆంధ్రదేశ పంచాలక పదవికి రాజీనామా ఇచ్చివట్టుగూడా చలపతిగారు తెలుపుతున్నారు.

కృష్ణాజిల్లా నందికొండ ప్రాజెక్టు ప్రాంతీయసభ

జగ్గయ్యపేట, అక్టో 18: కృష్ణాజిల్లా నందికొండ ప్రాజెక్టుప్రాంతీయ సభ ఈ 19వ తేదీన, యిక్కడ, రాష్ట్రశాసనసభ్య ప్రతిపక్ష నాయకులగు తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతన యిక్కడ యేర్పాటు చేయబడినది. బానిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రారంభోపన్యాసకులు. పుట్చలపల్లి సుందరయ్య, జి. వి. పన్నయ్యశాస్త్రి శ్రీ వి. కృష్ణారావు, మోతే నారాయణరావు, రావి నారాయణరెడ్డి, ప్రభృతులు సభలో ఉపన్యసించెదరని తెలుపుతూ కరపత్రం ప్రకటింపబడినది. జగ్గయ్యపేట నియోజకవర్గ ఎం. ఎల్. ఏ. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు యీ సుహృత్సభను జయప్రదం చేయుటకు అన్ని ప్రాంతములనుండి ప్రతినిధులు రావలెనని కోరుచున్నారు.

ఆకస్మికమరణం

తాడిపత్రి, అక్టోబరు 12: ఇక్కడికి 25 మైళ్ళ దూరములో ఉన్న కల్లూరు గ్రామమునకు చెందిన నెయ్యి వ్యాపారి, నిన్న యీ వూరు సంతకు వచ్చి, స్థానిక పర్తకుని అంగడిలో నెయ్యి మచ్చు చూపిస్తుండగానే ఆకస్మికంగా ప్రాణాలు విడిచాడు. ఈ సుధ్యాహ్నం, యీ గ్రామ మేజిస్ట్రేటు, పోలీసులు శవపరీక్ష జరిపారు. సుధ్యాహ్నం 12 గంటలకు శవం దహనం చేయబడింది.

గోవధ నిషేధమునకు ఆందోళన

నాగపూరు అక్టోబరు 16 గోవధ నిషేధానికై ఆర్.ఎస్.ఎస్. ప్రారంభించిన ఉద్యమానికి అన్నిమతాలవారు అన్ని రాజకీయ పక్షాలవారు తోడ్పడాలని ఆంధ్ర సంచాలకుడు శ్రీగోల్వాల్కరు నేడు విజ్ఞప్తి చేశారు. అక్టోబరు 26 వ తేదీన నిషేధ దినమును జరపాలని సంస్థ కోరింది. గోవధను నిషేధించేశాసనాన్ని భారతప్రభుత్వం చేయాలనే మహజరు పంపుతారని, బాలంటీర్లు గ్రామాల్లో ప్రతియింటికీ వెళ్లి ఈమహజరులో సంతకాలు తీసుకుంటారని గోల్వాల్కర్ చెప్పుతూ ఈ ఉద్యమానికి ప్రజల సహాయం చేయాలని కోరుతున్నారు.

తిరుపతి మున్సిపల్ ఎన్నికలు

16 స్థానాలకు పోలింగు ప్రారంభం

తిరుపతి, అక్టోబరు 14: ఈ పురపాలక సంఘంలోని 20 స్థానాలకు, 4 స్థానాలు మినహా మిగతా 16 స్థానాలకు యివాళ పోలింగు ప్రారంభమైంది. ఈ 16 స్థానాలలో ఒకటి స్త్రీల రిజర్వుడు స్థానం, ఒకటి షెడ్యూలు తరగతుల రిజర్వుడు స్థానం. ఒకటి కమ్యూనిస్టు సహా మొత్తం 48 గురు పోటీ చేస్తున్నారు. ఓటర్లు మొత్తం 12 వేలు. పోటీలో కాంగ్రెస్, వైస్ ఛైర్మన్, తో మిగిలినుంది ప్రస్తుత కౌన్సిలర్లుగూడా ఉన్నారు.

ఇవాళ పోలింగు అన్ని వార్డులలోనూ చురుకుగానే ఉంది. ఇదివరకే నాలుగు స్థానాలకు పలువురు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికైనారు. ఎన్నికల ఉద్యోగి, ఎ. శంకరయ్య పోలీసు సర్కార్ ఇన్‌స్పెక్టరు వీరాస్వామయ్యగారులు, పోలింగు బూతులవద్దకు వెళ్లి తనిఖీ చేస్తూ, బందోబస్తు చేపడుకుండా చూస్తున్నారు. (బ్యు. వి.)

ధర్మపురం తాలూకాలో వర్షము

నీటి ఎద్దడి నివారణ

ధర్మపురం, అక్టోబరు 13: నిన్న రాత్రి 11 గంటలు లగాయతూ, యీరోజంతా తెరపిలేకుండా వర్షంకురుస్తునే ఉన్నది. గత రెండు సంవత్సరాలుగా యింతవర్షం ఎప్పుడూ పురియలేదు. తాలూకా కచ్చేరీలోని కొలతప్రకారం రోడ్డుకు పైచిలుకు వర్షం పడేవట్లు తెలియవచ్చింది. తాలూకాలోచాలాభాగములలో యీ వర్షం ఉన్నది. గొట్టూరు, అపరార్జునపు, తాడిమర్రి చెరువులకు 8 వేలకు పరిపోవునీరు వచ్చినట్లు తెలియవచ్చింది.

ఈ యేరి చెరువుకు 1½ వేలకు పరిపోవునీరు వచ్చింది. నీటిఎద్దడి తీరినట్లేనని ప్రజలకు ధైర్యంవచ్చింది. దెబ్బతిన్నపంటలు కోలుకోవచ్చునని, వేరుశెనగపంట అర్ధభాగమైనా కాపుచ్చునని, అనుకొంటున్నారు. ఉలవపైరుకు యిది మంచి అదనుగాన, యీవాన ఎంతైనా ఉపయోగకరం.

సేట్స్ కౌన్సిల్ ఎన్నిక చెల్లదని దావా

మదరాసు, అక్టోబరు 14: మదరాసు రాష్ట్రంలో ఇటీవల జరిగిన సేటు కౌన్సిలు ఎన్నికలు చెలదని ఆక్షేపిస్తూ శ్రీ కే. సుబ్రహ్మణ్యం అనే అభ్యర్థి వేసినదావా యీ వారం ఎన్నికల ట్రిబ్యునల్ ఎదుట విచారణకు వచ్చింది. ఆ దావాలో యిమ్యూలు నిర్ణయించి శేషవిచారణ అక్టోబరు 30 వ తేదీవాటికి వాయిదా వేయబడింది.

సేటుకౌన్సిలుకు ఎన్నుకోబడిన అందరిసభ్యుల ఎన్నికగాని లేదా ప్రత్యేకంగా శ్రీ వి. సురేంద్రదాస్ ఎన్నికగాని చెల్లదని ప్రకటించవలసిందిగా పిటిషనరు శ్రీ కే. సి. సుబ్రహ్మణ్యంగారు తన పిటిషనులో కోరియున్నారు.

జిల్లాజడ్జి నియామకం

మదరాసు, అక్టోబర్ 18: మదరాసు ప్రభుత్వంవారు హైకోర్టులో ఆలోచించి తిరుచిరాపల్లి అడ్వకేటు శ్రీ యస్. రంగరాజన్‌గారిని సరాసరిగా జిల్లా సెషన్సుజడ్జిగా నియమించియున్నారు. ఆయన తూర్పు గోదావరి జిల్లాలో ప్రాబేషనరీగా నియమింపబడ్డారు. అక్కడ ఉండిన శ్రీ డి. ఆర్. వెంకటశేషయ్యర్ గారిని విశాఖ జిల్లా మేజిస్ట్రీటుగా తాత్కాలికముగా మార్చడమైనది.

రాయపురంలో రాత్రి పగలూ పోలీస్ పహరా

మదరాసు, అక్టోబర్ 14; రాయపురం ప్రాంతాన వదుస్తున్న బండ్లలోని సామానుల దోపిడీలనూ త్యాగరాయనగరులో యింట్ల దోపిడీలను విశేషంగా ఎక్కువై పోయినందున పోలీసు పహరాను రాత్రింబగళ్లు అక్టోబరు 12 వ తేదీనుండి అధికారులు ఏర్పాటు చేసియున్నారు.

రెడ్‌హిల్సు చెరువు నీటి మట్టం

మదరాసు అక్టో 14: రెడ్ హిల్సు చెరువులో నీటిమట్టం నిన్న ఉండిన 34-76 అడుగులనుండి యీవాళ 34-80 అడుగులకు హెచ్చింది-దీనివల్ల సప్లయి కాలువలలో 2½ అడుగుల నీరు ఎక్కువకాలవలలో ¾ అడుగు ప్రవహిస్తోంది.

కీ॥ శే॥ సి. వెంకట రాఘవచెట్టి

మదరాసు, అక్టోబరు 18: శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ధర్మముల ధర్మకర్తయును అధ్యక్షుడునూ కొల్లా పంగన్న చెట్టి ధర్మముల ట్రస్టీయును అగు శ్రీ కొల్లా వెంకట రాఘవ చెట్టిగారు కొంచీపురంలో అక్టోబరు 10 వ తేదీ మరణించారు. ఆయనవయస్సు 68 యేండ్లు. ఆయన హృద్రోగముగా శ్రీకన్యకా పరమేశ్వరి ధర్మములు కంగన్న చెట్టి ధర్మముల అక్టోబరు 10 వ తేదీని మూయబడినవి.

కాపింగ్టన్, అక్టోబరు 14: పోలియట్ యూనియన్‌కి అమెరికన్ ఆటంబాంబు రహస్యాలను దేర వేసినదని మరణశిక్ష విధింపబడ్డ కె. ఎథెల్ చేసుకున్న అపీలును అమెరికన్ సుప్రీంకోర్టు నేడు విచారించి నిరాకరించింది.

బాలిక అపహరణకు విఫల ప్రయత్నం

హనుమకొండలో ఇద్దరి అరెస్టు

వరంగల్, అక్టోబర్ 13: హనుమకొండలో ఇరువురు బాలికలను అపహరించడానికి పన్నుగడ పన్నిన ఇరువురు వ్యక్తులను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. మిఠాయి ఆశచూపి ఈ బాలికలను తల్లించుకు పోవడానికై వీరు ప్రయత్నించగా, సమయానికి ఆబాలికల సోదరుడు పోలీసు వారికి తెల్పినందున, వారి ప్రయత్నం విఫలమైంది.

డాక్టర్ల బాధ్యతలు: వరంగల్లులో ఉపన్యాసం

వరంగల్లు, అక్టోబరు 13: ధనికులను, పేదలను సమానంగా ఆదరించవలసిన బాధ్యతి ప్రతి డాక్టరుపైనా ఉందనీ, కేవలం ధనాకర్షణకోసం సేవాభావంతో వ్యవహరించటం డాక్టర్ల కనీస ధర్మమనీ టి. వి. యస్. చలపతిరావుగారు ఇచట ఉద్ఘాటించారు.

చలపతిరావుగారు, స్థానిక డాక్టర్ సుబ్బారావుగారు స్థాపించిన X-కిరణ్ యంత్రము ప్రారంభించడానికి ఇచటికి వచ్చారు. వరంగల్ జిల్లా మొత్తంమీద అనధికార X-రే యంత్రాలయం ఇదొక్కటే.

"అమిత వ్యయప్రయాసల కోర్చి డాక్టరు సుబ్బారావుగారు ఈ యంత్రాన్ని స్థాపించినందుకు, స్థానిక డాక్టర్లు, తదితర ప్రముఖులు ప్రశంసిస్తూ ఉపన్యసించారు.

శ్రీ పాములపర్తి సదాశివరావుగారు తమ ఉపన్యాసంలో ముల్కీ సమస్యను ప్రస్తావించి, 'ఇది కేవలం కొందరి ఉద్రే

'కళాపీఠ స్థాపన అవసరం'

బాపిరాజుగారి స్మారక సభలో ప్రముఖుల సూచనలు

మదరాసు, అక్టోబరు 13: ఆంధ్ర గ్రామండలి మదరాసు రైల్వే (మదరాసు) అధ్వర్యమున అక్టోబరు 10 వ తేదీ సా 5-30 గం. వై. యం. సి. ఏ. ఆడిటోరియంలో స్వర్గీయ శ్రీ అడివి బాపిరాజుగారి అకాల మరణమున సంతాపమును తెలియజేయుటకు ఏర్పరచిన సభలో అధ్యక్షులు శ్రీ గిడుగు సీతాపతిగారు ఉపన్యాసకులు శ్రీ పిలకా గణపతిశాస్త్రి, శ్రీ యస్. యస్. చామకూరు, శ్రీ పందిరి మల్లికార్జునరావుగార్లు బాపిరాజుగారి వివిధ గానైపుణ్యమును వర్ణించి పాసుగాతిని వెల్లడిజేసినారు.

శ్రీ గిడుగు సీతాపతిగారు మాట్లాడుతూ బాపిరాజుగారితో వారి తొలి పరిచయాన్ని వెల్లడిజేశారు. వారి కథల రచన చిత్రలేఖనముయొక్క విశిష్టతను గురించి చెప్పి స్వరాష్ట్రం ఏర్పడిన కారణంగా గతించిన ఆంధ్ర మహనీయుల జ్ఞాపకార్థంయేట్టిచిహ్నం గురితిని ఏర్పాటుకాలేదనియూ కనీసం పాశ్చాత్య దేశంలోవలె మనదేశము నందుకూడా 'కళాపీఠం' ఒకదానిని స్థాపించి మహనీయుల చిత్రపటము లుగాని శిలావిగ్రహము లనుగాని నిలుపగా ఆవిష్కరించుటం చాలా ప్రాముఖ్యమైనపని అని చెప్పారు.

శ్రీ పిలకా గణపతిశాస్త్రిగారు బాపిరాజుగారి గేయములను గొన్ని యింపుగా చదివి వినిపించి వారి రచనా వైపుణ్యాన్ని వెల్లడిచేశారు. బాపిరాజుగారు కవులలో కవియని చిత్రకారులలో చిత్రకారుడని నవలా రచయితలలో నవలా రచయిత అని వారి పర్వతోముఖ పాండిత్యాన్ని ప్రశంసించారు.

శ్రీ యస్. యస్. చామకూర్ గారు బాపిరాజుగారు ఆంధ్ర చిత్రకళకు పత్ర పుష్పాలు దిద్ది అపారసేవ చేసినారని ఆయన చిత్రలేఖనములో జీవకళ తాండవించేదనిన్నీ అచిత్రలేఖనానకు ఒక ప్రత్యేకత కలదని చెప్పారు.

శ్రీ మల్లికార్జునరావుగారు బాపిరాజుగారి అముద్రిత రచనలన్నిటిని ముద్రించటం ఎంతో అవసరమని అంటూ వెంటనే అట్టి పనికి కంకణం కట్టుకోవలసిందిగా ఉద్బోధించారు.

తరువాత మండలి కార్యదర్శి శ్రీ వి. రామచంద్రరావుగారు ఉత్తమ నవలా రచయిత సుప్రసిద్ధ చిత్రకారుడు కళాపేత్త కళాధారుడు రసజ్ఞుడు అగు శ్రీ అడివి బాపిరాజుగారి కాల మరణానికి సభవారు తీవ్ర సంతాపాన్ని వెల్లడిచేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరుగాకయని ప్రార్థించుచున్నామనే తీర్మానం ప్రతిపాదించగా సభ్యులందరూ రెండునిమిషముల పాటు నిలబడి దానిని ఆమోదించారు.

కార్యదర్శి వందనార్పణములతో ముగిసింది.

బాపిరాజు ఆర్టుగ్యాలరీ సూర్యనారాయణ రాజుగారి సూచన

భీమవరం, అక్టోబరు 11: శ్రీ అడివి బాపిరాజుగారి 59 వ జన్మదినోత్సవం వారి స్వగృహంలో అనేకమంది బంధుమిత్రుల సమక్షాన అతి విరాడంబరంగా జరిగింది. శ్రీ బాపిరాజుగారి చిత్రకళాభిమానికి పెదపాడు వెంకట సుబ్బారావుగారు పూలమాలలు వేశారు. మద్రాసునుంచి శ్రీ. కే. రాజగోపాలరావుగారి, ఉమాదేవి ప్రభృతులు లాలి పుష్పహారాన్ని పంపారు. మతిరాధాపసంత తిండిగారైన శ్రీ బాపిరాజుగారిపై రచించిన గేయాలను పాడారు. శ్రీ అత్తిలి సూర్యనారాయణగారిగారు బాపిరాజుగారి ప్రతిభా విశేషాలను చెప్పారు. శ్రీ గూడూరి సత్యనారాయణగారు బెజవాడ సభలో మాట్లాడుతూ బాపిరాజుగారి చిత్రాలు ఒక్కొక్కటి ఒక్కొక్కటి ఉన్నవి కొన్నింటిని చెప్పారు. యింకా ఎక్కడైనా ఉన్నవా మహా వస్తువులంతా తెల్సుకొని వీటన్నింటినీ సేకరించి ఆంధ్రదేశం లో ఎక్కడైనా సరే శ్రీ అడివిబాపిరాజు ఆర్టుగాలరీ అని పెడితే బాగుంటుంది, అది అతనికి సముచితమైన మన్నాంకాగలదు. ఆ కేంద్రంలోనే బాపిరాజు రచనలూ అతను సేకరించిన సంపత్తి కూడా పెట్టవచ్చు అని సూర్యనారాయణమూర్తిగారు అన్నారు.

బాపిరాజుగారి పై వ్రాసిన గేయాలు పాడినవారు. భీజవతో సమావేశం ముగిసింది.

గుంటూరు రైల్వే వర్క్‌షాపు కార్మికులు

గుంటూరు, అక్టోబరు 10: స్థానిక రైల్వే వర్క్‌షాపు కార్మికులలో, ఆయా, యీనెల జీతములు పుచ్చుకోలేదు. దుర్గాపూజ కేలవులు ముందుగా 3 వ తరగతి, బాలవ తరగతి కార్మికులకు, 50, 30, రూ.లు అడ్వాన్సుగా యిచ్చి, అడ్వాన్సు మొత్తము ఒక్కపాలిగా యీనెల జీతంలో మినహాయించుకొనుటే యిందు కారణమని తెలుస్తున్నది. నెలకు లక్షల చొ॥న మినహాయించుకొనవలసిగా కార్మికులు ఇండియన్ లేబరు యూనియన్ ద్వారా తెలుపుకొన్నా కార్మికులు ఒప్పుకోలేదట. కార్మికులు రేపు, నేడు సభజరిపి, తమ సమస్యలు పై అధికారులకు తెలుపుటకు నిర్ణయించారు. (స్వ. వి.)

ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్ సర్ అలెగ్జాండర్ క్లటర్‌బక్ మొన్న 11వ తేదీ ఉదయం రాజఘాటుకు వెళ్లి గాంధీజీ సమాధిమీద పుష్పగుచ్ఛం సమర్పించి వచ్చారు.

పర్షియాప్రభుత్వంపై కుట్ర: పిరివిగా అరెస్టులు

ఒక విదేశీ రాయబార కార్యాలయ ప్రోద్బలం వున్నదని విదేశాంగమంత్రి ఆరోపణ

టెహ్రాన్, అక్టోబరు 13: పర్షియా ప్రభుత్వానికి విరుద్ధంగా ఒకానొక విదేశీ రాయబారి కార్యాలయం ప్రోద్బలంతో జరిగిన కుట్ర-ఒకటి బయటపడినట్లు పర్షియా విదేశాంగ మంత్రి హుస్సేన్ ఫతేమి నేడు వెల్లడి చేశారు. ఆ రాయబారి కార్యాలయం ఏదోమాత్రం పేరు చెప్పలేదు.

ఈ కుట్రను ఇద్దరు సేనానులు, ఇద్దరు పెన్షనర్లు కలిసి పన్నినట్లు డా॥ ఫతేమీ పేర్కొన్నారు. వీరిలో ఒకడైన జనరల్ హెజాజీని, అతని ముగ్గురు తమ్ముళ్లతో సహా ప్రభుత్వం అరెస్టు చేసింది. ఇంకో సేనాని జనరల్ జహీదీ పర్షియా పార్లమెంటులో పెన్షనర్‌గా వుంటున్నాడు. పెన్షనర్లమ అరెస్టు చేయాలంటే, పార్లమెంటు తాలూకు రెండు సభల అనుమతిని పొందవలసివుంది. అందువల్ల ఈయన్ను, ఈ కుట్రలో పాల్గొన్న తక్కిన ఇద్దరు పెన్షనర్లను ఇంకా అరెస్టు చేయలేదు. వీరినిగూర్చి ఏమి చేయాలో ప్రభుత్వంఆలోచిస్తున్నట్లు డా॥ ఫతేమీ వ్యక్తం చేశారు.

ఫతేమీ తన ఈ ప్రకటనలో ఈ కుట్రయొక్క వివరాలనుగాని, ఈ కుట్రకు ప్రోద్బలం ఇచ్చిన విదేశీ రాయబారి కార్యాలయం పేరుగాని తెలియ జెప్పలేదు. కాని ముందు ముందు ఇట్టి కుట్రలు ఎట్టివి జరిగినా, ఆకుట్రలు పన్నిన వారిని వారు ఎంతటి వారైనా నిర్దాక్షిణ్యంగా శిక్షించడం జరుగుతుందని మాత్రం ఆయన హెచ్చరిక ఒకటి చేశారు.

ఈ కుట్రలోపాల్గొన్న అరెస్టుకాని ఇతరులను ప్రభుత్వం గట్టి పోలీసు నిఘాలో వుంచింది. అంతేకాక ప్రభుత్వం వివిధ శాఖల్లోను క్రమశిక్షణను పెంపొందించడానికి గట్టిచర్యలు అవలంబిస్తున్నది.

టెహ్రాన్ రేడియో, పర్షియా ప్రజలంతా డా॥ మొసాదిక్‌ను బలపరుస్తున్నట్లు ఒక ప్రకటన జేసింది. మొసాదిక్ ఆడినమాటే, ఇరాన్ ఆడిన మాట. పర్షియా వ్యవహారాల్లో విదేశీ వాళ్ళ ఒత్తిడిని ప్రజలు గట్టిగా ఎదుర్కొంటారు. ఆ ఒత్తిడి హెచ్చిన కొద్దీ ఈ ప్రతిఘటనకూడా హెచ్చుతుందని ఈ రేడియో ప్రకటించింది. పర్షియా పార్లమెంటు స్పీకరు అయతుల్లా ఖసేమీగూడా ఇదేమాటఅన్నారు. ఈమధ్య తాను ప్రధాని కావాలని చూస్తున్నట్లు బయలుదేరిన పుకార్లను ఖండిస్తూ, తనకు అట్టిభావం ఎన్నడూ లేదని, డా॥ మొసాదిక్ క్రిందనే పర్షియా ఏకకంఠంతో ముందుకు నడవాలని ఆయన అన్నారు.

పర్షియా ప్రతిపాదనలకు బ్రిటన్ జవాబు

నూనెసమస్య విషయంలో పర్షియా తరపున డా॥ మొసాదిక్ పంపిన ప్రతిపాదనకు బ్రిటిష్ ప్రభుత్వం ప్రత్యుత్తరాన్ని నేడు విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ ఆమోదించారు. వెంటనే దాన్ని టెహ్రాన్‌కు బట్వాడా గూడా చేశారు.

ఈ ప్రత్యుత్తరంలో బ్రిటన్ డా॥ మొసాదిక్ సూచనలు రెండింటిని తిరస్కరించినట్లు తెలుస్తున్నది. అంటే 20 వేల మిలియన్‌ల పౌనులు చెల్లించడానికిన్నీ, రాయబారాలు జరపడానికి ఆంగ్లో-ఇరానియన్ నూనెకంపెనీ ప్రతినిధివర్గాన్ని పంపడానికిన్నీ బ్రిటన్ తిరస్కరించిందన్నమాట. పోతే పరిహారం విషయమైన వివాదం తేలేదాకా రాయబారాలు జరపడం బ్రిటన్‌కు ఇష్టంలేనట్లు తెలుస్తున్నది.

మదరాసు కార్పొరేషన్ కాంగ్రెస్‌సభ్యులు

ఆల్డర్మన్ స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం

మదరాసు, అక్టోబరు 14: మదరాసు కార్పొరేషనుకు ఏన్నికైన కాంగ్రెసుపార్టీ సభ్యులు నిన్న సాయంత్రం మూంటు రోడులో కాంగ్రెసు శాసనసభా పార్టీ ఆఫీసువందు సమావేశమై రెండు గంటలసేపు చర్చ జరిగిన అనంతరం శ్రీయుతులు వి. పరమేశ్వరన్ యం. యల్. ఎ (మాజీ మంత్రి) శ్రీ యం. పి. శివజ్ఞానగ్రామణి. యం. యల్. యం రాధాకృష్ణపిళ్లై టి. వెంగల్వరాయన్ మిసిన్ తారా చెరియన్‌గార్లను ఆల్డర్మెన్‌గా ఎన్నుకోబడుటకు పార్టీ అభ్యర్థులుగా నిలపటానికి నిశ్చయించారు. తమిళ కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ పి సుబ్బరాయన్‌గారు అధ్యక్షత వహించారు. ఈసభకు 84 మంది సభ్యులు హాజరైనారు.

నగర మునిసిపల్ చట్టం ప్రకారం కార్పొరేషను కౌన్సిలర్లు 5 గురు ఆల్డర్మెన్ ఎన్నుకోవలసియున్నది. అందులో ఒక స్త్రీని విధిగా ఎన్నుకోవాలి. కార్పొరేషను ఎన్నికలు పూర్తి అయిన సమయంలో కాంగ్రెసు పార్టీ యందుండి 33 మంది సభ్యులు ఉండినారు. తరువాత ఒక స్వతంత్ర సభ్యుడు ప్రత్యేక ప్రాతినిధ్యంగల సంస్థల ప్రతినిధి ఒకడు కాంగ్రెసు పార్టీలో చేరినందున సంఖ్యాబలం 35 అయియున్నది.

ముస్లిములు క్రైస్తవులు ఆంగ్లో ఇండియన్లకు కౌన్సిలులో ప్రత్యేక స్థానాలు ఉండరాదని హైకోర్టు ఒకనాడు తీర్పువల్ల కార్పొరేషను సభ్యులమొత్తం సంఖ్య 85 నుండి 78కి గ్రిగియున్నది.

ఆల్డర్మెన్ ఎన్నికకేపు 15 వ తేదీ సా 5-15 గంటలకు రిప్పన్ భవనంలో జరుగుతుంది.

మదరాసు సాంఘిక సేవా పాఠశాల

పై పాఠశాలవారు సాయంత్రం వేళ జరుపనెంచిన తరగతుల ప్రారంభోత్సవం తేలు 15 వ తేదీ సా 5 గం. లకు జరుగుతుంది. ఈ స్కూలుకు సర్ దోరాబ్జీ తాతా ధర్మనిధి నూనెళ్లకు రూ 500 గ్రాంటు నొసగియున్నది.

ప్యాస్‌పోర్టుపద్ధతి వాయిదాకు పాకిస్థాన్ అభ్యర్థన: భారతప్రభుత్వ నిరాకరణ

ఈ 15 నుంచి అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 13: ప్యాసుపోర్టు పద్ధతిని అమలు జరపటం ఒక నెలరోజులపాటు వాయిదా వేయవలసిందని కోరుతూ పాకిస్తాన్ ప్రభుత్వం పంపిన విజ్ఞప్తిని ఇండియా నిరాకరించింది.

భారత ప్రభుత్వ విదేశాంగశాఖ నేడు ఈ విషయాన్ని ప్రకటించింది.

"ఇండియా పాకిస్తాన్ల మధ్య పాసుపోర్టు పద్ధతిని ముందు అనుకున్న ప్రకారం అక్టోబరు 15 వ తేదీనుంచే అమలు జరపడానికి భారత ప్రభుత్వం తనమటుకు తాను నిశ్చయించుకుంది" అని ఈ ప్రకటనలో వున్నది.

ప్రకటనలోని ఇతర విషయాలు ఇలా వున్నవి: ఈ పాసుపోర్టు విధానాన్ని అమలుజరపటం ఒక నెలరోజులపాటు వాయిదా వేయవలసిందని పాకిస్తాన్ ప్రభుత్వం అక్టోబరు 10 వ తేదీన కరాచీలోని భారతీయ హైకమిషనరుకు ప్రతిపాదన చేసింది.

ఇండియానుంచి పాకిస్తానుకూ పాకిస్తాన్‌నుంచి ఇండియాకూ ప్రయాణమై వెళ్ళగోరుతున్న అనేకమందికి ఏవో కారణాంతరాలవల్ల విసాలు (అనగా ప్రవేశానుమతి పత్రాలు) యింకా లభ్యం కాలేదని తెలుస్తున్నది. ఈ విషయాన్నికూడా దృష్టిలో పెట్టుకొని భారతప్రభుత్వం పాకిస్తాన్ ప్రతిపాదనను తిరిగి పరిశీలించింది. కాని దురదృష్టవశాత్తు ఈ పాసుపోర్టులవిధానాన్ని పురస్కరించుకొని తూర్పు బెంగాలులో ఖయలు జేరిన కొన్ని వదంతులు కారణంగా, ముస్లిమేతరులు భయగ్రస్తులై పోవటం, ఎప్పటికన్న అధిక సంఖ్యాకంగా ఇండియాకు వారు వలసరావటం ప్రారంభమైంది. ఇప్పుడు పాకిస్తాన్‌ప్రభుత్వం కోరికను అనుసరించి ఈ పాసుపోర్టుల విధానాన్ని అమలుజరపటం కొద్దిరోజులపాటు వాయిదా వేసినట్లయితే కాంక్షితకీలుల ప్రవాహం యింకా వృద్ధి అయిపోవటమే తప్ప, దానివల్ల వేరేప్రయోజనమేమీ వుండదు. పాసుపోర్టుల పద్ధతిని అమలుజరపడానికి చేయవలసిన ఏర్పాట్లన్నీ ఉభయత్ర యించుమించు పూర్తి అయేవున్నవి. కాకపోతే, విసాలు మాత్రం అందరికీ యింకా లభ్యం కాలేదు. అంతమాత్రం చేత పాసుపోర్టుల పద్ధతి వాయిదా వేయ వలసరం లేదు. చక చకా పని చేస్తే, 15 వ తేదీలోపల వలసినవారందరికీ విసాలు జారీచేయటం పెద్ద కష్టమేమీ కాదు. ప్రవేశానుమతి పత్రాలు జారీచేయడానికి పాకిస్తాన్‌లో భారతప్రభుత్వం అనేక కార్యాలయాలను ఏర్పాటుచేసింది; ప్రయాణీకులను అట్టే ఇబ్బందిపెట్టకుండా కావలసిన వారందరికి విసాలు త్వరత్వరగా జారీ చేయవలసిందని భారతప్రభుత్వం ఆ కార్యాలయాలన్నిటికీ తాఖీదు పంపింది."

అక్టోబరు 15 వ తేదీనుంచి పాసుపోర్టుల పద్ధతిని పాకిస్తాన్ ప్రభుత్వం తాను ప్రవేశపెట్టినా ప్రవేశపెట్టక పోయినా, భారతప్రభుత్వం మటుకు ఆ పద్ధతిని అమలుపన్న ప్రకారం అమలుజరుపుతుందని పశ్చిమ బెంగాలు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఈవేళ వ్యాఖ్యానించారు. పాకిస్తాన్‌నుంచి వచ్చే ప్రయాణీకులకే తప్ప కాందిశీకులెవరికీ విసాలు అక్కర్లేదని తెలుస్తున్నది. అయితే పరిహారద్దువద్ద కాందిశీకులను పరీక్షించి వారు నిజంగా కాందిశీకులు అవునో కాదో తేల్చుకొని గాని వారిని లోపలికి వెళ్లనివ్వరు.

భారత ప్రభుత్వం నిర్ణయాన్ని గురించి పాకిస్తాన్ ప్రభుత్వాధికారులు వెంటనే వ్యాఖ్యానం ఏమీ చేయడానికి నిరాకరించారు.

బెంగాలు రాష్ట్ర హిందూ మహాసభ కార్యవర్గం ఈవేళ కలకత్తాలో సమావేశమై, ఇండియా పాకిస్తాన్లు అల్ప సంఖ్యాల వర్గాలవారిని పరస్పరం చేసుకోవలసిన తిరుగుడు వచ్చిందనీ, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సమస్యా పరిష్కారానికి ఇదే శ్రేష్ఠమైన మార్గం అనీ చెబుతూ ఒక తీర్మానం చేసింది.

పార్లమెంటు సభ్యుడు పండిట్ ఎల్. కే. మైత్రాగారు ఈ తాయంత్రం ప్రధాన మంత్రిని కలుసుకొని తూర్పు బెంగాలులో అల్ప సంఖ్యాక వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తూర్పు బెంగాలు పశ్చిమ బెంగాలు పరిహద్దువెంట పాకిస్తాన్ తన సైన్యాన్ని మోహరించినట్లుగానే ఇండియాకూడా తన సైన్యాలను మోహరించాలనీ, అట్లా చేస్తే, అల్ప సంఖ్యాక వర్గాలవారికి స్థైర్యంకలిగి పరిస్థితులు కొంత కాంతించ వచ్చునని, ఆయన సూచించారు.

భారత ప్రభుత్వ నిశ్చయం: పాక్ ప్రధాని ఆశ్చర్యం

ఢాకా, అక్టోబరు 13: ప్యాస్‌పోర్టు విసాలపద్ధతి వాయిదా వేయాలని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని అంగీకరించ భారత ప్రభుత్వం అయిష్టంగా వున్నందుకు ఆశ్చర్యం తెలిపే తంతి వార్తను పాకిస్తాన్ ప్రధాని ఖ్వాజా నాజిముద్దీను భారత ప్రధాని పండిత నెహ్రూగారికి ఢిల్లీలోని పాక్ హైకమిషనరుద్వారా పంపారని తెలుస్తున్నది. ఈ విషయమై భారత ప్రభుత్వ వైఖరిని పూర్తిగా తనకు అక్టోబరు 1 వ తేదీలోపుగా తెలపాల్సిందని నాజిముద్దీన్ ఢిల్లీ యందలి పాక్ హైకమిషనరునుకోరాడు. ప్యాస్‌పోర్టుపద్ధతిని ఒక మాసంవరకు వాయిదా వేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించిందని భారత హైకమిషనరు కరాచీలో చేసిన ప్రకటనను ఖ్వాజా నాజిముద్దీన్ ఈ సందర్భమున ఉదాహరించాడు.

ముస్లిములవలసకు పాక్ అధికారుల ఆందోళన

కలకత్తా, అక్టోబర్ 13: తూర్పు బెంగాల్‌లోఉన్న ముస్లిము లనేకమంది పశ్చిమ బెంగాలుకు వలసరావాలని ఉత్సాహిస్తున్నారనీ, ఇందులో రైల్వే ఉద్యోగులూ, సైనికులూ ఉన్నందువల్ల, పాకిస్థాన్ అధికారులు ఆందోళన చెందుతున్నారనీ తెలుస్తున్నది.

'తూర్పుపాకిస్థాన్ రైల్వేలో పని చేస్తున్న బిహారీ ముస్లింలు వెయ్యిమంది తమ ఉద్యోగాలకు రాజీనామాఇచ్చి ఇండియాకువచ్చి పనిచేయాలని చూస్తున్నట్లు వార్తలువస్తున్నవి. పాకిస్థాన్ సైన్యంతో, పనిచేస్తున్న రాజపుత్ర ముస్లింలు-8 నుంచి 12 వేలరకూ ఉన్నారు-కూడా ఇండియాకువచ్చి పనిచేయాలని కోరుతున్నారట.

వీరిపైఖరికి ఆర్థిక, మానసిక కారణాలుఉన్నట్లు తెలుస్తున్నది సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్‌వరకూ పశ్చిమబెంగాలుకు 32 వేలమంది ముస్లిములురాగా, 29 వేలమందిమాత్రమే అటువెళ్లారు.

ఈ కారణంవల్ల అత్యవసర సర్వీసుల కట్టుబాటు చెడి వ్యవహారం తలకిందులు కావచ్చునన్న భయంవల్లనే, పాకిస్థాన్ సెలరోజుల గడువుకోరినట్లు ఇక్కడ భావించ బడుతున్నదని యూపీ. ఐ. విలేఖరి తెలియజేస్తున్నాడు' ఈ సెలరోజుల్లో వాటి విషయమై తగిన ఏర్పాట్లు చేసుకునేందుకు పాకిస్థాన్ ఈ వ్యవధికోరింది.

కాశ్మీర్ సమస్యపై మండలిలో చర్చ

16 వ తేదీ జరిగే అవకాశం

ఐక్యరాజ్య కార్యాలయం, అక్టోబరు 13: కాశ్మీర్ సమస్యనుగూర్చి చర్చించడానికి భద్రతామండలి అక్టోబరు 16 వ తేదీన సమావేశం అవుతుందని తెలుస్తున్నది. ఈ చర్చలో ఇండియా తరపున శ్రీమతి విజయలక్ష్మి పండిట్, రాజేశ్వర్ దయాళ్ గారలూ, పాకిస్తాన్ తరపున సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ పాల్గొంటారు.

సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ఈ రాత్రి లండన్‌నుంచి న్యూయార్కుకు విమానంమీద బయలుదేరారు. బయలు దేరేముందు ఆయన పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, భద్రతామండలి ఈ విషయాన్ని ఎలాగైనా యింతటితో తుంచి వెయ్యాలనీ, కనీసం లోగడ జరిగిన ఒడంబడికలనైనా అమలు జరపవలసిందిగా మండలి ఉభయ పక్షాలకు ఆదేశించాలనీ, అన్నారు. బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్‌తోను కామన్వెల్తు వ్యవహారాలశాఖ కార్యదర్శి హాలిస్టరీ ప్రభువుతోను జఫ్రుల్లాఖాన్ ఈవేళ వేర్వేరుగా సంప్రతింపులు జరిపారు.

పాకిస్థాన్ ముస్లింలీగు కౌన్సిలు తీర్మానం

ఢాక్కా, అక్టోబర్ 14: అఖిల పాకిస్థాన్ ముస్లింలీగ్ కార్యవర్గం కాశ్మీరులో పేలల తొలగింపుకూ, జనవాళ్ళ నిర్వహణకూ తగిన చర్యలు తీసుకోవలసిందని ఐక్యరాజ్యసమితిని కోరుతూ నేడు తీర్మానించింది.

ఇండోచైనాలో ఫ్రెంచి దాడి పరాజయం

అమెరికన్ ఆయుధాల ఉరికింపు

హనోయ్, అక్టోబర్ 13: ఇటీవలకొన్ని వారాల వ్యవధిలో జరిగిన పెద్ద ఫ్రెంచి సైనికదాడి విఫలమయిందని ఫ్రెంచిసైనికవర్గాలు నేటిరాత్రి వెల్లడించాయి. వాతావరణం పరిగాలేకపోవటానికి వీట్నిక్ సేనలు ఫ్రెంచి సేనల ఉచ్చులోనుంచి తప్పించుకున్నవని వారు చెపుతున్నారు. లాయ్‌చౌకి 28 మైళ్లు వాయవ్యంగాఉన్న థాన్‌నాంపై స్థావరాన్ని వీట్నిమ్ సైనికులు ఆక్రమించుకున్నారు.

ఇండోచైనాలో ఫ్రెంచి సేనలకు ఆయుధసప్లయిని అమెరికా మరితీవ్రంగా సంపుతున్నదని ఇండోచైనాలోని అమెరికా సైనిక సలహాసంఘ నాయకుడు నేడు వెల్లడించారు.

ఇండోచైనా ఫ్రెంచిసేన కడచిన వాలుగు నెలల్లో 42 వేల టన్నుల అమెరికన్ సామగ్రి అందిందని వెల్లడించారు.

1953 లో 74 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

కలకత్తా అక్టోబరు 13: 1953 సంవత్సరంలో మేలు రకాల బొగ్గు ఉత్పత్తి 74 లక్షల టన్నులుగా వుండాలని భారత బొగ్గుసంఘంవారు నిర్ణయించినట్లు నేడు యిక్కడ తెలిసింది. వివిధ బొగ్గు గనుల ఉత్పత్తి లక్ష్యాలను గూర్చి, ప్రతిమాసం సప్లయి చేయాల్సిన వాగన్లను గూర్చి నిర్ణయాలు చేస్తున్నారు.

నజీబ్ విప్లవాన్ని అణచివేయడానికి ఈజిప్టు మాజీరాజు ఫరూక్ బ్రిటిష్ సహాయాన్ని అర్థించారట

—కైరోపత్రిక ఆరోపణ

కైరో, అక్టోబరు 13: క్రిందటి జులైలో ఈజిప్టులో జనరల్ నజీబ్ విప్లవం లేవదీసినప్పుడు, మాజీరాజు ఫరూక్ బ్రిటిష్ వారిని సైన్యాలు పంపి, ఆ విప్లవాన్ని అణచివేయవలసిందిగా కోరినట్లు అల్ అక్బార్ ఈవేళ ప్రకటించింది. ఇది దేశద్రోహం కిందికి వస్తుందికనుక ఫరూక్ ను, ఈ నేరానికి త్వరలోవిచారించటం అవుతుందనీ, మరణశిక్ష విధించవలసిందిగా గూడా ప్రభుత్వం కోర్టువారిని అర్థించవచ్చునని ఆ పత్రిక వ్రాయసింది. బ్రిటిష్ వారికి ఫరూక్ ఇట్టి విజ్ఞప్తి ఒకటి చేసినట్లు, ఆయన నాకరు మహమ్మద్ హుస్సేన్ వాజ్మూలం ఇచ్చాడట. "కెంగ్ పెట్టుకోకు. ఈఉదయమే బ్రిటిష్ వారితో మాట్లాడాను. వారు సమ్మ రక్షించడానికి సైన్యాలు పంపుతారు. విప్లవాన్ని అణచివేస్తారు." అని ఫరూక్ తనతో జులై 23వ తేదీ ప్రాద్దున అన్నట్లుగా ఈ మహమ్మద్ హుస్సేన్ చెల్లడించాడు. మాజీ ప్రధాన మంత్రి అలీ మెహర్ కూడా ఫరూక్ ఇదే విధంగా తనతోకూడా మాట్లాడినట్లు ప్రకటించాడు.

జనరల్ నజీబ్ ఉద్యమానికి కమ్యూనిస్టు ఉద్యమం అని పేరు పెట్టి బ్రిటిష్ వారి సహాయాన్ని ఆయన అర్థించాడట. అల్ అక్బర్ ప్రకటించిన ఈ వార్తలన్నీ పట్టి అబద్ధాలని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకడు ఈవేళ వ్యాఖ్యానించాడు.

రీజెన్సీ కౌన్సిల్ సభ్యుని బర్తరఫ్

జనరల్ నజీబ్ చర్య

కైరో, అక్టోబరు 14: ఈజిప్టుప్రధానమంత్రి పర్వసేనానీ అయిన జనరల్ నజీబ్ రీజెన్సీ కౌన్సిలునుంచి కల్నల్ రోషా మెహన్నాను బర్తరఫు చేశాడు. రీజెన్సీ కౌన్సిలు సభ్యుడైనవాడు రాజకీయాలకు అతీతుడై వుండాలనీ, ఈ మెహన్నా అట్లాకాక రాజకీయాలలో అనవసర జోక్యం కల్పించుకుంటున్నాడనీ, జనరల్ నజీబ్ ఆరోపణ చేశాడు.

మద్రాసు ప్రభుత్వపు కొత్త పన్నులు

కృషికార్‌లోక్ పార్టీ ప్రాతికూల్యం

విజయవాడ, అక్టోబరు 13: కరువు కాటకాలతో సతమతమవుతూవున్న యీ కష్టకాలంలో ప్రభుత్వం రైతులపై వేయ దలపెట్టిన కొత్తపన్నులను పూర్తిగా వ్యతిరేకించాలని రైతాంగాన్ని హెచ్చరిస్తూ ఆంధ్ర కృషికార్‌లోక్ పార్టీ కార్యవర్గం తీర్మానించారు.

వీరి సమావేశం నిన్న ఇచ్చట గాతులచ్చన్నగారి అధ్యక్షతన జరిగింది. మొదట కృష్ణా జిల్లాలో వేపా కృష్ణమూర్తి, ప్రభృతి ఇంజనీర్లు, కూలీల, దుర్మరణానికినీ, జి. సుబ్రహ్మణ్యాలు, అడివి బాపిరాజుగార్ల అకాల మరణానికి సంతాపము తెల్పారు. తర్వాత ప్రభుత్వం రైతులపై వేయ దలపెట్టిన కొత్తపన్నులు, పెద్ద రైతులమీదనే పడుతాయని, చిన్న రైతులకేమీ సంబంధ లేదనే ప్రచారంలో సత్యం లేదనీ, రు. 50/- లు కిస్తు కెల్లించే ప్రతి రైతు యీ పన్నులకు గురి అవుతాడనీ పేర్కొంటూ పై తీర్మానం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవటానికి మద్రాసు రాష్ట్ర రైతుమహాసభను మీనాక్షిపురులో నవంబరు 2 వ జరుపటానికి ప్రయత్నాలు జరుగుతున్నవనీ ఆంధ్రరైతులు ప్రతినిధులను పంపి, వేలాదిగా హాజరై సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తిచేశారు. కరువు నివారణ నందికొండ ప్రాజెక్టు, చేనేత పరిశ్రమ రక్షణ చెరకుధరల గురించి రాష్ట్ర కిసాన్ సమ్మేళన కార్యవర్గం చేసిన తీర్మానాలనే చేశారు.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 14

బంగారం-పెండి వేలవర్తకాన్ని 1 గంటకు, సవరసు 1-8 ఎత్తుర్తుబొమ్మ పేర్లుగల కోసం రు. 62 8.0 పెట్టాలంగారు తులం 89.4.0 మూవ బంగారం 87-0-0 పేరుపెండి తులం 100-8 (రెడి) 159.8.0 పెండితులం 1-8 1.10 6

వేరుశెనగ: (531 పా 1-8 ఎత్తుకోట్ గిడంగుడు పెషీన్ - పేర్లుగల్గుతో సహా)

పెద్దవరుసు	రు. 169
ఉత్తరపు వరుసు	రు. 172

వేరుశెనగమూవ ఎత్తుపెల్లర్ బలో 3% (500 కా.) రెడి రు. ఎల్లరకర 335-0.0

పెంకాయ మూవ (37½ కొబ్బరి గం అంబుమార్కు రు. 30-0-9

ఎం ఎస్. ప్రాంత్ కత్తా) రు. 30-0-9

ఎస్. " రు. 29-12-9

తీ ముదం

500 కొబ్బరి గం తరువ ఒకటికి

తిరువత్తూర్ 350.0.0

పేలం (లోకస్వాన్ ప్రాంత్) 38 పా. రు. 26-8.0

పంచదార

ఉయ్యూరు రు. 89-12 0 90-8-0

పీఠాపురం రు. 89 12.0 90-8,0

ప్యాలి రు. 89.12.0 90,8,0

" కంట్రోలు రు 86-14-8

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబరు 14: ఇవాళ స్థానిక మార్కెట్‌లో వెండిబంగారం ధరలు నిలకడగా వున్నవి.

వెండి నూరుతులాలు	రు. 175-0-0
బంగారం తులం	రు. 85-8-0
సవరసు	రు. 61-8-0

కలకత్తా ధరలు: 175-5-0; 88-10-0; 62-2-0.

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం.)

హైద్రాబాద్, అక్టోబరు 14:

బంగారం తు. 1-8	102-0-0
వెండి 100 తు.	188-0-0
పసుపు పల్లా	37-56
పెసలు	53-8-0-56-12-0
కందులు	58-8-0, 59-0-0
మినుములు	61-0-0-62-0-0
లంకెలు	57-8-0-58-0-0
ఉలవలు	52-0-0-53-0-0
కందిపప్పు పెద్దది	77-0-0
కందిపప్పు చిన్నది	74-74-8-0
పెసరపప్పు	81-81-8-0
మినప పప్పు	87-88

స్త్రీలకు రాజకీయ పక్షాలు కూడదు

ఈజిప్టు ప్రభుత్వ నిర్ణయం

కైరో, అక్టోబరు 12: స్త్రీలకు ఎక్కువ ప్రాతినిధ్యం ఇవ్వాలన్న స్త్రీలసంఘాలు పెట్టుకున్న విజ్ఞాపనలన్నిటిని ప్రభుత్వం తిరస్కరించ దలచిన దని తెలియుచున్నది.

పార్టీలను పునర్నిర్మాణం చేయాలన్న చట్టం పార్టీ సభ్యులపేర్లు ఓటర్ల జాబితాలో పేర్కొనవలసినదని నియమించుటచేత స్త్రీలకు ప్రత్యేక పార్టీలంటూ లేకపోవటం చేతను, ఇలా తిరస్కరించారని అనుకుంటున్నారు.

స్త్రీలకు ఇంకా విడుదలగా శక్తిలేని వారిగా పరిగణించే చోటంలో, వారికి ఇపుడు ప్రత్యేకంగా పార్టీలను ఏర్పరచటం అవసరం అంటున్నారు. కాబట్టి స్త్రీలకు చెందిన రాజకీయ పక్షాలు ఉండవు. కాబట్టి స్త్రీ జాతి పురుషులు ఏర్పరచిన రాజకీయపక్షంలో చేరవచ్చునని పెద్దలు అంటారు. వాళ్ళడిస్టుపార్టీ స్త్రీలను చేర్చుకోవచ్చునని అనుకుంటున్నారు. సమానహక్కులకు తాను పోరాడుతుంటే ఉంటానని, తమపక్షంలో పురుషులను చేర్చుకుంటానని డోరీయా షఫిక్ తెలియచేసింది.

ఈజిప్టుతో చేరికనే సుడాన్ కోరుతున్నది

రాజకీయవేత్త ప్రకటన

లండన్, అక్టోబర్ 13: సుడాన్ రాజకీయ పక్షాలన్నీ సుడాన్ ఈజిప్టుతో ఏకం కావాలని కోరుతున్నవని సుడాన్ యునైటెడ్ ఫ్రంటు తరపున ఇక్కడి కివచ్చిన రాయబారవంశపు సభ్యుడు ఖాదిర్ ఉమర్ నేడు లండన్ టైమ్స్‌లో ఒక లేఖను వ్రాస్తూ ఉన్నాడంటాడు.

బ్రిటిష్ యూనియనిస్టు కాంగ్రెస్, అధికారుల అమర్దతుగల బ్రిటిష్ యూనియనిస్టు ఫెడరేషన్, ఆసక్తి సుడాన్ రాజకీయ పక్షాలుకలిసి ఏర్పాటుచేసిన యునైటెడ్ ఫ్రంటు బ్రిటిష్ పెత్తనాన్ని తొలగించాలని కోరుతున్నదని ఆయన ప్రకటించారు.

'భూ సమస్యను పరిష్కరించాలి'

లేకపోతే తిరుగుబాటు తప్పదని కామత్ అభిప్రాయం

లండన్, అక్టోబరు 12: హెచ్. వి. కామత్ గారు గతరాత్రి యిక్కడ ఉపన్యసిస్తూ, భారత ప్రభుత్వం భూమిసమస్యను గనుక పవ్యంగా పరిష్కరించక తేకపోయినట్లయితే ప్రజలు త్వరలోనే తిరుగుబాటు ప్రారంభించగలరని హెచ్చరిక చేశారు.

"20 వ శతాబ్దం ప్రథమార్ధభాగంలో ఆసియా జాగృతమైతే, ద్వితీయార్ధభాగంలో ఆఫ్రికా జాగృతమౌతుంది. ఇండియా ఆహారసమస్యమీద్రుడానికి, పెద్దపెద్ద ప్రాజెక్టులకంటే కూడా చిన్నచిన్న ప్రాజెక్టులను అమలుజరపటం అవసరం." కార్మికుల కనిష్ఠ వేతనాలను ప్రభుత్వం నిర్ణయించక తోటటం శోచనీయం అనీ, ఇందువల్ల కార్మికులలో చాలా అసంతృప్తి ప్రబలిందనీ ఆయన అన్నారు.

ఆ తర్వాత ఫెబ్రవరి బ్రాత్వయిట్ మాట్లాడుతూ, "ఒక్క దక్షిణ ఆఫ్రికాలోనే కాదు. అన్ని దేశాలలో సహజా అన్ని తరగతులకు అన్నిజాతులకు న్యాయం జరగాలి. ఇండియా మీ తెల్లివాళ్ళల్లో నేను ఒకణ్ణి. ఇండియా స్వతంత్రమై అభివృద్ధికి రావడం తథ్యమవుతుంది." అని అన్నారు.

నిమ్నజాతులు తమ హక్కులకై పోరాడాలి

జగ్‌జీవనరాం అభిప్రాయం

అహమదాబాద్, అక్టోబరు 18: రాజ్యాంగంలో చెప్పిన హక్కులు అమలు జరిగేటట్లు చేసేనిమిత్తం నిమ్నజాతులు పోరాడవలసి ఉంటుందనీ, కృషి చేయవలసి వుంటుందనీ కేంద్ర తంత్రి తపాలా మంత్రి, నిమ్న జాతీయుడూ అయిన జగ్‌జీవనరాంగారు జాబ్బరిక చేశారు. అఖిల గుజరాత్ నిమ్నజాతి సభకు ఒక సందేశం పంపుతూ ఆయన పై అభిప్రాయం వెల్లడించారు.

చిరకాలంనుంచీ ఉన్న ఆచారాలు వెంటనే పోవనీ, వాటిని తొలగించటానికి ఓర్పు, కొంత కాలవ్యవధీ అవసరమనీ ఆయన అందులో తెలియజేశారు.

తూ. బెంగాలునుండి ఆసాముకు విపరీతమైన వలస

కరీమ్‌గంజ్ (అసామ్) అక్టోబరు 13: తూర్పు బెంగాలునుండి శరణార్థులు విపరీతంగా రైళ్లలోను, బస్సులలోను యిక్కడికి వస్తున్నారు. రైళ్ళలో స్థలంకోసం చాలా మంది శరణార్థులు సరిహద్దు స్టేషన్లలో వేచి వున్నారని తెలుస్తున్నది. ఇక్కడికి 7 మైళ్ళ దూరమున వున్న సరిహద్దు స్టేషను సుబార్ కండీనుంచి శరణార్థులను చేరవేయడానికి కరీంగంజ్ బస్సు కుజమానుళ్ళ శరీరం చొప్పున బస్సు నడప యేర్పాట్లు చేసింది.

'రేపల్లె తాలూకాలో చౌకడిపోలను స్థాపించాలి'

ప్రభుత్వానికి కాంగ్రెస్ కమిటీ విజ్ఞప్తి

రేపల్లె అక్టోబరు 11: ఈ తాలూకా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ నిన్న ఇచ్చట శ్రీ కుడితిపూడి. పుండరికాక్షయ్యగారి అధ్యక్షతను సమావేశమై వ్యవసాయకూలీలు హెచ్చు ధరలతో బియ్యం కొనలేక బాధపడు చున్నందున వెంటనే ఈ తాలూకాలోని అన్ని గ్రామములలోను చౌకధర డిపోలను తెరచి బియ్యం అమ్మించవలసినదిగా ప్రభుత్వంవారిని కోరుచూ తీర్మానము చేశారు. తాలూకాలోని కాంగ్రెసు కార్యకర్తలను అభిమానుల అను త్వరలో సమావేశ పరచి ఈ తాలూకాలో కాంగ్రెసు పురోభివృద్ధికి తను సహాయ సంపదలు పొందుటకు న్నూ ఆ సమావేశమునకు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులను ఆహ్వానించుటకునున్నూ నిశ్చయించారు. స్వ. వి.

విజయనగరం విద్యార్థి ఫెడరేషన్

విజయనగరం, అక్టోబరు 9: విజయనగరం పట్టణ విద్యార్థి మహాసభ ఈ రవ తేదీన ఇక్కడ శ్రీ డి. లక్ష్మీనరసింహమూర్తిగారి అధ్యక్షతన జరిగింది. విద్యార్థి ఫెడరేషను కార్యక్రమం, ఆశయాలనుగురించి శ్రీ రాధాకృష్ణమూర్తిగారు ఉపన్యసించారు. తరువాతఆ శేష తీర్మానాలతోపాటు శ్రీ అడవి బాబిరాజుగారి అకాల మరణానికి సంతాపాన్ని తెలియచేస్తూ తీర్మానించారు. తరువాత ఈ క్రిందివార్ని కార్యనిర్వాహకవర్గమునకు ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: ఎ. తమ్మినాయుడు, కార్యదర్శి: వి. ఎస్. ఎస్. వర్మ, సహాయ కార్యదర్శి: పి. ఎస్. సుబ్రమణ్యం, సభ్యులు: శ్రీమతి కె.విశాలాక్షి, కె. కొండబాబూర్తి, పి. ఎస్. రెడ్డి, పి. శ్రీరామమూర్తి, డి. సూర్యనారాయణమూర్తిగార్లు. (స్వ. వి.)

బందరు ఎన్నికల రద్దుకు యత్నాలు

సక్రమంగా జరగలేదని ఆరోపణలు

బందరు, అక్టో 12: ఈ పురపాలక సంఘానికి ఈ 6. వ జరిగిన ఎన్నికలు సక్రమంగా జరగలేదని, వాటిని రద్దు చేయించుటకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. ఈ ప్రయత్నాలు చేసేవారు తెలుపుతున్న 'అక్రమాలు' ఇవి: కమీషనరును ప్రభుత్వం రిటర్నింగు ఆఫీసరుగా నియమించకపూర్వమే అయన ఆహోదాలో నామినేషనులు స్వీకరించారు. నామినేషనులు దాఖలైన తర్వాత ఓటర్ల జాబితాలలో మార్పులు చేశారు. వార్డుల హద్దులుకూడా మార్చారు. స్త్రీల పోలింగు బూతులలో స్త్రీలను పోలింగు ఆఫీసర్లుగా వేయలేదు. రాజ్యాంగానికి విరుద్ధంగా స్త్రీలకు స్థానాలు ప్రత్యేకించారు. (స్వ. వి.)

దివి తాలూకాలో మలేరియా

చల్లపల్లి, అక్టోబర్ 10: దివితాలూకా. పక్కలంక, చిట్లూరు గ్రామములలో మలేరియా ప్రబలంగా ఉంది. కృష్ణాజిల్లా, హెల్త్ ఆఫీసరు డా॥ ఆర్. నారాయణప్పగారు, చల్లపల్లి రేంజి హెల్త్ ఇన్‌స్పెక్టరు యం. శేషదానయ్యగారితో పై గ్రామములకు వెళ్లి హరిజనవాడలలో తిరిగి, పాలుడ్రిన్, క్వైనామాత్రలను ఉచితముగా పంచి తగు సలహాలిచ్చారు. మలేరియావ్యాధి కొంతివరకు అదుపులోనికి వచ్చినట్లు తెలుస్తోంది. (స్వ. వి.)

చెరకుపల్లి ప్రాంతంలో వర్షం: పొగనార్లకు నష్టం

చెరకుపల్లి, అక్టో 10; ఈ ప్రాంతములలో వారంరోజులనుంచి వర్షములు పడుతున్నవి. పరిస్థితి బాగా వున్నవి. పంటలు బాగా వుండువని రైతులు తృప్తిపడుచున్నారు. కాని వర్షాధిక్యతవల్ల పొగనారు పాడైపోయి రైతులకు చాలా నష్టము గలిగినది.

ఏలేరు నదిపై ఆనకట్టద్వారా తిమ్మరాజుచెరువుకు నీటిసప్లయి

ఖర్చులో కొంత భరించడానికి రైతుల సంసిద్ధత: గ్రామోద్ధరణ మంత్రికి విజ్ఞప్తి

ఏలేశ్వరం, అక్టోబరు 10: తిమ్మరాజు చెరువుకు నీటివసతి కలిగించేందుకు ఏలేరునదికి డామునట్టి కాలువ తియించాలని చెరువుకింది ఆయకట్టు గ్రామాల రైతుల ప్రతినిధులు యీ మధ్య గ్రామోద్ధరణమంత్రి పట్టాభి రామారావుగారికి పాలకుర్తి కోటలో విన్నవించారు. ఇందుకు అయేఖర్చులో కొంత రైతులు భరిస్తారనికూడా తెలిపారు. మంత్రిగారు ప్రభుత్వం యిందుకు తప్పక సహాయం చేస్తుందన్నారు. ఈ సందర్భంలో మంత్రిగారిని కలుసుకొన్నవారు పరకు వెంకట్రావు, పరుపుల తిమ్మయ్య, చందక అప్పారావు, ఉడతల నరసింహమూర్తి ప్రభృతులు. వీరు మంత్రికి అందజేసిన విజ్ఞాపికలో యీ వివరా లున్నాయి!

చెరువుక్రింద సుమారు యు 7000 లు దంప, సుమారు యు 800 మెరక వున్నది. చెరువు గర్భము 2000 లు పైగా యున్నది. చెరువు చిరకాలము క్రిందట దగుటచే చెరువునునింపే నీటి వనర్లు పూడుకపోయి అయకట్టుకు నీరు సప్లయి చేసేస్థితి సుమారు సం॥ 40 లేక 50 రం ల నుంచి లేకుండా పోయినది. అప్పటినుంచి రైతులు నీరు చాలక పంట నష్టమును పొందుతూ తమ కష్టములను డి. పి. డబ్లియు. యింజనీర్లకు, రివిన్యూ ఆఫీసర్లకు తెలుపుకొంటూ వున్నారు. ధనిశేశ్వరం సూపరింటెండింగు యింజనీరు అయ్యాదొరయ్యర్ చెరువుకు వచ్చేవాళ్లు, చెరువు, పరిశీలించి, చెరువుకువచ్చే నీటి వనర్లు పాడైనవనిన్ని, ఆవాళ్ళు చెరువును నీటితో నింపలేవనిన్ని, యీ చెరువును మంచిస్థితిలోనికి తీసుకొని వచ్చుటకు ముక్రివీడుపద్ద యీ చెరువుకు వచ్చే వాలుకు ప్వల్పదూరంలో ప్రవహించే యేలేరు నదికి డామునట్టి దానినుండా కాలువతీసి చెరువుకు నీరు పంపాలని చెప్పారు. తి బారత్య ప్రభుత్వానికి దీనిని గురించి రైతులు మెరపెట్టకొనుచుండగా 1950 లో ఆకతకంటె మంచి స్కీము యేర్పరచి శామనిన్నీ యేలేశ్వరం యొగుదల అడ్డతీగల లైనులో 1 వ మైలు 6 వ ఫర్లాంగులో యేలేరుకు రిజర్వాయరు కట్టితే దానినుంచి ఈ చెరువుకుకూడా నీరు సప్లయి అవుతుంది అనిన్నీ, పైగా పెద్దాపురం పిఠాపురం, కాకినాడ తాలూకాలలో సుమారు 2,75,000 యకరముల యేరియా గల 275 గ్రామములకు నీరు సప్లయి అవుతుందనీ చెప్పారు. పై స్కీము ప్రస్తుత పంచవర్ష ప్రణాళికలో వుండి మాకు పనిజరిగేటట్లయితే మా బాధలు వదలును. లేదా యింతడబ్బు ఖర్చు పెట్టి పైస్కీము జరిగించుట ప్రస్తుతము ప్రభుత్వము పూనుకొనక పోయినచో 1987 సం॥లో మర్రివీడుదగ్గర యేటికి డామునట్టి చెరువుకు నీరునింపే చిన్న స్కీము కొన్ని లక్షలలో అవును. దీని వల్ల మా గ్రామముల యేరియా గాక యింకా 7 లేక 8 వేల యెరకములు మా ఆయకట్టున చేరిన యిరతగ్రామముల భూమి అదనంగా కూడా సాగుబడి అగును. గనుక ఆ పనికి అయ్యే డబ్బులో కొంత మావల్ల పుచ్చుకొని వెంటనే పని ప్రారంభింప చేయగలందులకు మిమ్ములను వినయముగా ప్రార్థించుచున్నాము.

గద్వాలకు ఇతోధిక ఆహారధాన్యం

డెప్యూటీ కలెక్టరు హామీ

గద్వాల, అక్టోబరు 8: తాలూకా ఆహార పరిస్థితి విషయమై గద్వాల డెప్యూటీ కలెక్టరు వి. కన్నయ్యగారిని విచారించగా, గద్వాలకు నెలకు 2000 పల్లాల ఆహారధాన్యం అవసరమనీ, దానిని మంజూరుచేయమనీ తాము ప్రభుత్వానికి నివేదించినట్లు ఆయన ఇవాళ సాయంత్రం మూటల సందర్భంలో చెప్పారు. తాలూకా మొత్తంమీద అయిదేసి గ్రామాలకొక చౌకధాన్యం డిపో అవసరమనీ, ఈ పద్ధతిని తాలూకాలో కనీసం 20 చౌకధాన్యం డిపోలు ఏర్పాటుకావాలనీ కూడ ఆయన అన్నారు. ప్రొవిశంగానూ ఇంకా కొన్ని డిపోలు అవసరమని చెప్పారు. (స్వ. వి.)

కరీంనగరు కొత్త కలెక్టరు

హైదరాబాదు, అక్టోబరు 13: నిన్న మొన్నటిదాకా ప్రధాన ఎన్నికాధికారిగా ఉంటూవచ్చిన శ్రీ ఎ. కృష్ణస్వామి అయ్యంగారును కరీంనగరు కలెక్టరుగా వేశారు. ఆయన త్వరలో ఆ పదవి భార్యీపుచ్చుకొంటారు.

అప్పులు

అతి సులభమైన షరతులమీద అప్పులు యేర్పాటు చేయబడును. మీకు కావలసినది తెలుపుతూ కూడుకు యింక్లీషులో వ్రాయండి. Noble Bros., Post Box No. 23, Baroda.

ప్రకటన



పై ట్రేడ్‌మార్కు చట్టప్రకారము వేలూరు, K. S. పెరియ స్వామి మొదలియార్ అండ్ కంపెనీయున్నది. దీనిని ఎవరు గాని దొంగతనముగా పరిచయ యొడల చట్టప్రకారము చర్యకు బాధ్యులు కాగలరు.

వి ఆర్. వెంకటేశన్, ట్రేడ్ మార్కు ఎటర్నీ, వేలూరు, యస్. ఎ.

రాష్ట్ర వార్తలు

మారుటేరు

స్థానిక యువజన రెడ్డిసంఘంవారు డిప్యూటీ పంచాయతీ ఆఫీసరు పత్తి రామిరెడ్డి గౌరవార్థం తేనీటివిందుచేశారు. వెలగల కొండారెడ్డిగారు అతిథి గుణగణాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

ఆదోని

గాంధి జయంతినాడు పెద్దహోతూరు ఫీర్కాలో గ్రామాభ్యుదయ కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. ఆ సందర్భంలో ఆ ప్పరిలో ఆలూరి తాపిల్లారు శ్రీనివాస రావుగారి అధ్యక్షతను సభ జరిగింది. గ్రామాభ్యుదయాధికారి ఆర్. హనుమంతరావుగారు ఆలూరు, చిప్పగిరి హోళగుంది ఫీర్కాలలో జరిగిన కృషి వివరించారు. విరూపాక్ష రెడ్డిగారి వందనాలతో సభ ముగిసింది.

గురజాల

గురజాల పెంటరు ప్రాథమికోపాధ్యాయుల సమావేశం ఈ 4వ జరిగింది. 26 వ ఒక్కడ జరిగే తాలూకా మహాసభకు ప్రతిపెంటరునుంచి ముగ్గురు, ప్రతిస్కూలునుంచి ఒక్కరు చొప్పున ఉపాధ్యాయులు వచ్చి పాల్గొనాలని ఆర్. కాశీశ్వరరావుగారు ప్రసంగించారు.

నర్సారావుపేట

ఇటీవల మరణించిన కాకుమాను పిరిరెడ్డిగారి ఆత్మశాంతికొరకు వారి కుమారులు వీరారెడ్డి ప్రభృతులు 2000 మంది పేదలకు అన్నదానం చేశారు.

రాజానగరం

ఈ ఫీర్కాను గ్రామాభ్యుదయ ప్రణాళికలో పేర్కొన సందర్భంలో నీరుకొండ వెంకట్రామారావు (యమ్. ఎల్. ఎ.) గారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగినది. రాజమండ్రి సబ్ కలెక్టర్ గొట్టుముక్కల వెంకటరాయపరాజు, పక్కలంక గోపాలకృష్ణమూర్తిగార్లు ప్రణాళికమనుగురించి ఉపన్యసించారు. బాణాపేట సేరాజుగారు ఫీర్కా తరఫున వందనసమర్పణ గావించారు.

చిత్తూరు

స్థానిక గీతాబోధ సంఘం వారు ఏర్పాటుచేసిన గీతోపన్యాసాలు 4-వ పూర్తిఅయినవి. ఆరోజున 100 పేదలకు అన్నదానం చేశారు. జీవకారుణ్య అన్నదాన సమాజంవారు జ్యోతి రాములింగస్వామి జయంతిసందర్భంలో 200 మంది బీదలకు అన్నదానం చేశారు.

నిడదవోలు

నిడదవోలు పెంటరు ప్రాథమికోపాధ్యాయుల సమావేశం వి. విజయరామరాజుగారి అధ్యక్షతను జరిగింది. సభలో ఒకతాలూకా మహాసభనుజరపటానికి తీర్మానించి ఒక్కొక్కఉపాధ్యాయునివద్ద రూ. 1/- విరాళం వసూలు చేయటానికి నిర్ణయించారు. టి. సుబ్బయ్యగారు అధ్యక్షులుగా, వి. శ్రీరాములుగారు కార్యదర్శిగా ఆహ్వానసంఘము నెన్నుకొన్నారు.

నిడదవోలు

స్థానిక అభ్యుదయసమితి సభ్యులు ఈ మధ్య సమావేశమై, మడిపల్లవారి ధర్మసత్రం భవనంపై 'ధర్మసత్రం' అని బోర్డు వుంచాలని సత్రం అధికారులను కోరుతూ తీర్మానించారు.

పెనుగొండ

ఈ వూళ్లో ఈ మధ్య యువక గ్రంథాలయం ప్రారంభింపబడింది. ఆసందర్భములో సభకు పనసాలు సురవయ్యగారు అధ్యక్షత వహించారు.

రాజమండ్రి

ఆంధ్రగాన పరిషత్ ప్రథమ వార్షికోత్సవం దసరా గానసభలు ముగిసినవి. వీటి నిర్వహణలో దేవత రామమోహనరావుగారి కృషి పలువురి ప్రశంస లందింది.

బందరు

ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ ఎంప్లాయీస్ యూనియనకు ఈసంవత్సరం అధ్యక్షుడుగ పి. రాజశేఖరరావు, ఉపాధ్యాక్షుడుగ సి. హెచ్. విద్యాభూషణరావు, కార్యదర్శులుగ పి. ఆదిశేషగిరిరావు, ఎ. ఎస్. పున్నయ్య, కోశాధికారిగ ఎల్. కృష్ణమూర్తిగార్లు ఎన్నికైనారు.

జఠువరం

ఈ గ్రామములో లోగడ స్థాపించబడిన మహాత్ముని విగ్రహము విరిగిపోవుటచే గ్రామస్థులు మరల నూతన విగ్రహమును తయారుచేయించి గాంధీ జయంత్యుత్సవమునాడు, తూ. కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులగు శ్రీ కె. పూర్ణమల్లికార్జునరావుగారిచే పునఃస్థాపితము చేయించారు. శ్రీ గుళ్ల పల్లి రామబ్రహ్మముగారిచే జండా ప్రతిష్ఠ చేయించారు.

పసుమల్లు బోర్డు హైస్కూలు పాఠ్యాయులగు శ్రీ మలపాక రామస్వామిగారి అధ్యక్షతన జరిగిన సభలో పలువురు మహాత్మాగాంధిగారి జీవిత సంగ్రహముల నుపన్యసించారు. రాత్రి 9 గంటలకు వుయ్యూరు హరిదాసుగారిచే గాంధీజీ దండి పాత్యాగ్రహము హరికథా కాలక్షేపము జరిగినది.

తణుకు

స్థానిక దివ్యజ్ఞాన సమాజవార్షికోత్సవం అవసరాల రామారావుగారి అధ్యక్షతను జరిగింది. పూలుగుర్తి చిరంజీవినీ కుమారి యిడవల్లి భానుమతి శేషరావు కొమరాజు, నూరికుచ్చి శ్రీరాములు, పోతా ప్రగడ శ్రీరామారావు, పారంగు లక్ష్మీనరసింహారావు తోమంచిలింగయ్యగార్లు పాల్గొన్నారు. ఈ సంవత్సరం భానుమతిగారు అధ్యక్షురాలుగా, కొండూరి వెంకటేశ్వర్లుగారు కార్యదర్శిగా ఎన్నికైనారు.

స్థానిక వైశ్యులు పులవర్తి తాతయ్యగారి అధ్యక్షతను సమావేశమై ఆర్యవైశ్య సంఘము ఏర్పాటు చేసికొన్నారు. దానికి అధ్యక్షుడుగా నూలి వెంకటరత్నం, ఉపాధ్యక్షుడుగా గమని సత్యనారాయణమూర్తి, కోశాధిపతిగ గమని వెంకటసుబ్బారావు, కార్యదర్శులుగ మూడేటి పుటుంబరావు, కోల్లబుగార్లను ఎన్నుకొన్నారు.

యలమంచిలి

ఉపమాక వాస్తవ్యుడు పంకర్షణపల్లి వెంకట తిరుమలమనవాళి స్వామి 78 వ ఏట ఈ 4 న మరణించారు. వారు ఆ గ్రామంలోని వెంకటేశ్వర పుస్తకభాండాగారమునకు కార్యనిర్వాహకులుగా వుండేవారు.

పండితవర్తి

ఈ గ్రాము కాంగ్రెసుకు అధ్యక్షుడుగా జి రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సి. బి. మల్లయ్య, సహాయ కార్యదర్శిగా పయ్యావుల జి, కోశాధికారిగా జి. గోవిందరెడ్డిగార్లు ఎన్నికైనారు.

శ్రీకాకుళం

ఈ పురపాలక సంఘానికి మునిసిపల్ డెమొక్రాటిక్ పార్టీ పక్షాన ఎన్నికైన 10 మంది అభ్యర్థులను ఆపార్టీఅధ్యక్షుడు మల్లెల సీతారామయ్యగారి అధ్యక్షత ఊరేగించారు. అక్కడక్కడ జరిగిన సన్మానాలను పురస్కరించుకొని ఈ పార్టీ పట్టణ శాఖలో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని వారు ప్రకటించారు.

గుళ్లదూర్తి

బెజవాడ కాలేజియట్ విద్యార్థి యగు శ్రీ కె. వీరవరాయణ్ గారు యీ 8 వ తేదీన గీతాబాణి కార్యాలయమందు తను పఠిస్తున్న గాంధీజీ సిమెంట్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. హిందీలో ప్రసంగిస్తూ మార్కిస్టు జాన్ని ప్రవేశపెట్టాలంటే గాంధీజీన్ని చక్కగా అవగాహన చేసికోవలసిన అవశ్యకత ఎంతో గలదనిచెప్పారు.

గోసవీడు

గాంధి జయంతినాడు ఈ గ్రామస్థులు ఆచార్య భావ్సాలీ ఆశ్రమంనుండి మధిరవై పునకు రోడ్డువేయడం ప్రారంభించారు. ఈరోడ్డువేయించవలసిందని హైదరాబాదు ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నిసార్లుకోరినా ప్రయోజనంలేక పోయినందున తామే, కూలీలను పెట్టకుండా, పూనుకొన్నారు.

అమలాపురం

పబ్బాకేట్ జడ్జి మహమ్మద్ ఖాసీకు బదిలీ అయిన సందర్భంలో జూనియర్ కౌన్సిలర్ క్లబ్‌వారు తేనీటివిందు చేశారు. సైర్వన్ కె. సూర్యనారాయణ, డాక్టరు ఎ. పేరిశెట్టిగార్లు ఖాసీ గుణగణాలను ప్రశంసించారు. కబ్బు కార్యదర్శి వెంకట్రాజుగారు వందనాలర్పించారు. కొత్త సబ్‌జడ్జి యు. నారాయణరావుగారు పదవి స్వీకరించారు.

స్థానిక శ్రీ కోనసీమ భాషోజీ రామర్సు కళాశాల సాహితీ సమితివారు ప్రిన్సిపాలు పెద్దాడ రామచంద్రరావుగారి అధ్యక్షతను సమావేశమై అడవి బాపిరాజుగారి మరణానికి సంతాపం వెల్లడిస్తూ తీర్మానం చేశారు.

సత్తెనపల్లి

ప్రజా సోషలిస్టుపార్టీ కార్యకర్తలు డాక్టరు శురగా సుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశమైనారు. కటకం వీరభద్రయ్య, చెల్లూరి జలంధరరావుగార్లు కార్యదర్శులుగను, మూడిదివెంకటేశ్వర్లు, ఘంటా పున్నయ్య, వడిపల్లి పాండురావు, చివమనకుండ సుబ్బారావు, పలుగూరి వెంకటేశ్వర్లు, డాక్టరు శురగా సుబ్బారావుగార్లుసభ్యులగను కమిటీ ఏర్పాటు చేశారు.

రాయదుర్గం

ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయుల పెంటరువారు శ్రీలక్ష్మీపతిగారి అధ్యక్షత శ్రీకలుగోడు ఆశ్వత్తిరావుగారిని సన్మానించారు. ఆశ్వత్తిరావుగారు "దండక రామాయణ కీర్తులు" వారి కవితా విశిష్టతను ప్రశంసిస్తూ శ్రీ ఆర్. పద్మనాభంగారు ఇతరులు మాట్లాడారు.

పెడన

స్థానిక హైస్కూలు ఉపాధ్యాయుల హెడ్మాస్టరు ఎం. వీరభద్రరావు నాయుడుగారి అధ్యక్షతను సమావేశమై విద్యాశాఖ డైరెక్టరు పనిచేసి విరమించిన పి. వీరభద్రయ్యగారి మరణానికి సంతాపం వెల్లడిస్తూ తీర్మానించారు.

సత్తారామేశ్వరం

స్థానిక పంచాయతీ బోర్డువారు డిప్యూటీ పంచాయతీ ఆఫీసరు పత్తి రామిరెడ్డిగారి గౌరవార్థం తేనీటి విందు చేశారు. అర్తమూరి సుబ్బరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సభలో పం. బో. అధ్యక్షుడు ద్వారంపూడి రత్నారెడ్డిగారు స్వాగతపత్రం సమర్పించారు. రామిరెడ్డిగారు సీతారామాంజనేయ లైబ్రరీలో గాంధిజీపటం ఆవిష్కరించారు.

జగ్గయ్యపేట

ఈ పట్టణ పంచాయతి సమితి మహాజన సభ ఆమరజాది మహాదేవశాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. ఈ పంచాయితీ అధ్యక్షుడుగా మహాదేవశాస్త్రి, ఉపాధ్యక్షులుగ పారేపల్లి లక్ష్మీనారాయణ, కంభంపాటి నాగభూషణం, కార్యదర్శిగ మూర్తి లక్ష్మీనారాయణశాస్త్రి, సహాయ కార్యదర్శిగ యద్దనపూడి యాజ్ఞవల్క్య శర్మగార్లు ఎన్నికైనారు.

వెంకటాయపాలెం

ఈ గ్రామంలో (రామచంద్రపురం తాలూకా) గాంధీ జయంతినాడు కమ్యూనిటి ప్రాజెక్టు కార్యక్రమము ప్రారంభోత్సవం వైభవంగా జరుపబడినది. నాటిసాయంకాలం. వి. వెంకటేశ్వర్రావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. తాలూకా వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్ వి. సూర్యనారాయణరాజు, యస్. రామచంద్రరావు, డాక్టరు పెటర్నరీ డాక్టరు జి. సీతారామమూర్తి చాగంటి భీమశంకరశాస్త్రిగారలు, కమ్యూనిటీ ప్రాజెక్టుకు సంపాదించిన వివిధ విషయాలనుగురించిఉపన్యసించారు. ఆర్. వి. సూర్యనారాయణ రాజుగారు, శాస్త్రీయమైన పద్ధతులలో కంపోస్టు తయారుచేయుట చూపించారు.

చెర్వుకొమ్ముపాలెం

ఈ గ్రామంలో భారతీదేవి రంగనాగారు పంపిన ఆరుబస్తాల ధాన్యమును పెద్దవారికి తివ్వడు, చిన్నవారికి సోలెడు చొప్పున 880 మంది పేదలకు నియోజకవర్గ కృషికార్ లోక్‌పార్టీ కార్యదర్శి గుట్టపల్లి వెంకట సుబ్బారావుగారి పర్యవేక్షణక్రింద పంచిపెట్టబడెను.

కైకలూరు

ఈ తాలూకా గ్రామోద్యోగుల మహాసభ పండూరి సత్యనారాయణ శర్మగారి అధ్యక్షతను జరిగింది. గుడివాడ ఆర్. డి. ఓ. ఎల్. మాలకొండయ్యగారు ప్రారంభోపన్యాసం గావించారు. రాష్ట్రసంఘ కార్యదర్శి చిన్నకోట సత్యనారాయణగారు ప్రసంగించారు. కైకలూరులో గ్రామోద్యోగుల పరతిగృహ నిర్మాణార్థం ఈ దిగువ వారితో సంఘము ఏర్పాటు చేసుకొన్నారు. గుడిపాటి వెంకటేశ్వరశర్మ, బంధా వెంకటేశ్వరరావు, కొమినేని విజయసింహం, గోళ్ళ చినవెంకయ్య, అడివి చినపేర్రాజు, ముదునూరు సుబ్బరాజు, కె. వి ఎస్. రావు రావు. పాకాల అంజయ్య, యు. వి. కె. ఎల్. నరసింహారావు.

బంగారు

మిల్లు కార్మికుల సమ్మె

కలకత్తా, అక్టోబరు 13: బంగారు మిల్లు కార్మికులు సమ్మెకు దిగారు. వారి కోరికలు తీర్చడానికి యాజమాన్యం సిద్ధంగా వుంది. కాని కార్మికులు సమ్మెను విరమించడానికి నిరాకరించారు. కార్మికులు సమ్మెకు దిగడం ఇదే మొదటిసారి

క్రీడా రంగం

గోవర్ సాకప్ ఫుట్‌బాల్

బొంబాయి, అక్టోబరు 13: ఈ వేళ అక్కడ గోవర్ సాకప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో ఫైనల్సులో బాంబే ఎమ్ హార్బర్ జట్టు ఇండియా కల్చరల్ లీగ్‌ను ఓడించి (3-1) ఫైనల్సులో ప్రవేశించింది.

ఈ పోటీలలో పాల్గొనేందుకు పూనా లాహోర్ నుంచి లాహోర్ యోడర్స్ జట్టు వస్తుంది.

మద్రాసు లీగ్ ఫుట్‌బాల్

మద్రాసు, అక్టోబరు 13: ఈ వేళ మద్రాసు ఫస్ట్ డివిజన్ లీగ్ ఫుట్‌బాల్ పోటీలలో మిలిటరీ జట్టుతో, వి. ఎండ్ సి-మిల్స్ జట్టుతో డ్రా అయింది (2-2). చివరి నిమిషాల్లో మిలిటరీ జట్టుకు అదనంగా గోలు అయేట్లు నిర్ణయించింది కాని, ఆ దేమీ జరగలేదు.

నేషనల్ ఫుట్‌బాల్ పోటీలు

బొంబాయి, అక్టోబరు 13: అక్టోబరు 8 వ వారంలో బెంగుళూరులో జరగబోతున్న సంతోష్ ట్రోఫీ నేషనల్ ఫుట్‌బాల్ పోటీలను బాలుగోలానికి వాయిదా వేయాలని పశ్చిమ ఇండియా ఫుట్‌బాల్ సంఘం కోరింది. ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న రోవర్ కప్ ఫుట్‌బాల్ పోటీలలో కొన్ని ఆటలు 'డ్రా' అయినందున ఆ కార్యక్రమంలో మార్పులు తప్పవు. అందువల్ల అందులో పాల్గొనే జట్లకు నేషనల్ పోటీలలో పాల్గొనడానికి అవకాశం ఇచ్చేనిమిత్తం పోటీలను బాలుగో వారంలో ప్రారంభించాలని కోరడమయినది.

నేషనల్ పోటీలలో పాల్గొనే సర్వీసెస్ జట్టు, పశ్చిమ బెంగాల్ జట్టు మాత్రం కోరబడినవి. పశ్చిమ బెంగాల్ జట్టుకు ఇండియన్ ఫుట్‌బాల్ జట్టు కాప్టెన్‌గా పనిచేసిన పి. తువాన్నా నాయకత్వం వహిస్తాడు.

మద్రాసు ఇంటర్ కాలేజ్ పోటీలు

మద్రాసు అక్టోబర్ 13: లీగ్ పద్ధతిలో జరుగుతున్న మద్రాసు ఇంటర్ కాలేజ్ ఆటలపోటీలలో నేటి ఫలితాలు తారుమారుగా ఉన్నవి.

పెచ్చయ్ మద్రాసు మెడికల్ కాలేజ్ రెండు ఆటలను గెలిచి, ఒక ఆటలో గెలిచిన ఆర్ట్స్ కాలేజని ఓడించింది - ఆర్. వి. రాజశేఖర్ (మెడికల్) ఎం. సత్యనారాయణ (ఆర్ట్స్) మధ్య (10-2), వి. ఆర్. కేశవాచారి (ఆర్ట్స్) కె. గోపీనాథ్ (మెడికల్) మధ్య (10-6), ఎం. ఆర్. వి. రావ్, రామకృష్ణన్‌ల (మెడికల్) వి. ఆర్. కేశవాచారి — ఎం. సత్యనారాయణ (ఆర్ట్స్) మధ్య (10-6) ఓడించారు.

ఫుట్‌బాల్: ప్రెస్లీ మెడికల్ కాలేజ్ వెంకట్రాయుడు టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌ను ఓడించింది (5-0)

లీగ్ క్రికెట్

లీగ్ క్రికెట్ పోటీ ఫలితాలు మద్రాసు యునైటెడ్ మద్రాసు క్రికెట్ ఎసోసియేషన్ ఆధ్వర్యాన జరుగుతున్న లీగ్ క్రికెట్ పోటీలలో నేటి ఫలితాలు ఈ విధంగా ఉన్నవి.

పెంటర్లీ మద్రాసు అల్వార్ యునైటెడ్ క్లబ్‌నూ (181-129), రాయపేట వై. ఎం. సీ. ఎ. జట్టు పడన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ జట్టునూ (280-188), ఎస్. బి. ఎ. ఎ. జట్టు పాండర్లు బ్రాడ్వే కంపెనీజట్టునూ (176-79) ట్రిప్లికేన్ క్రికెట్ క్లబ్ భారతీ క్రికెట్ క్లబ్‌నూ (218-94) ఓడించినవి.

30 కిలో మీటర్ల నడకలో కొత్త రికార్డు

ప్రాగ్, అక్టోబరు 13: 50 కిలోమీటర్ల నడకపందెంలో హెల్సింకీ ఒలింపిక్ పోటీలలో రెండవవాడుగా వచ్చిన జెక్ జాతీయుడు జె. డొలెజాల్ 30 కిలో మీటర్ల (మనూరు 18 మైళ్ల 5 ఫర్లాంగుల 9 గజాలు) నడకలో కొత్త ప్రపంచ రికార్డును స్థాపించాడు. ఈయన కాస్త ఇతడు 2 గంటల 21 నిమిషాల 38.6 సెకండ్లలో పూర్తి చేశాడు. ఇవ్వటి రికార్డు (2 గం. 28 ని. 57-4 సె) ను 1948 లో స్వీడన్ ప్రతినిధి హెచ్. ఆల్బస్ స్థాపించాడు.

సైకిల్ చాంపియన్ మరణం

54 సం॥ల కిందట సైకిల్ తొక్కటంలో 4 ప్రపంచ రికార్డులు స్థాపించిన హెన్రీ విలియంపేన్ తన 76 వ ఏట ఈనెల 13 వ లండన్‌లో మరణించాడు. ఇంతకాలం గడిచినప్పటికీ ఇతడి రికార్డులలో రెండింటిని ఇంతవరకు ఎవ్వరూ మించలేక పోయారు.

బెంగుళూరు, అక్టోబరు 13: మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం వారు నిన్న రాత్రి ఇక్కడ సమావేశమై, సంస్థానంలోని జాతీయ ప్రాంతాలకుందు మహాయుద్ధ కార్యాలు పాటించుచున్నారని హెచ్. పి. దాసప్పగారి అధ్యక్షతను ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఆచార్య వినోబా భావేగారి 'భూదాన యజ్ఞాన్ని' గురించి ఎ. ఐ. సి. సి. నుంచి వచ్చిన పర్యవేక్షకులనుకూడా కార్యవర్గం వారు పరిశీలించారు. ఈ సమయానికి జరగదగిన అసలు కార్యాలు ఏర్పాటు చేయుటకు ఒక సభను సమావేశపరిచే పూర్వం సంస్థానంలో ఒకటి రెండు నెలలపాటు ప్రచారం పాగించుటకు కార్యవర్గం వారు నిశ్చయించారు.

బర్మా షెల్ ఆయిల్ కంపెనీ కార్మిక తగాదా

పారిశ్రామిక ట్రిబ్యునల్ తీర్పు

మదరాసు, అక్టోబరు 11: బర్మా షెల్ ఆయిల్ కంపెనీ, స్టాండర్డ్ వ్యాక్యూమ్ ఆయిల్ కంపెనీ, కాల్టెక్స్ (ఇండియా) లిమిటెడ్, మదరాసు, ఈ మూడు కంపెనీల యజమానులకు, కార్మికులకు జాలుగు విషయాల గురించి తగాదా వచ్చింది. మదరాసు పారిశ్రామిక ట్రిబ్యునల్ ఈ తగాదా గురించి తీర్పు చేసింది. ఆ తీర్పును కిందకు పూర్తంగా పేర్కొంటున్నాము.

కేటిన ప్రమాణాలు: రోజువారీ పనివారలకు నెలవారీ పనివారలకు చేతి జాలను, కరువుభత్యాన్ని, జీతపు హెచ్చింపు ప్రమాణాలను ట్రిబ్యునల్ నిశ్చయించింది. (తీర్పు 13, 16 వ పేరాలను చూడుడు.)

1950 కు బోనసు:- 1950 సంవత్సరానికి 8 నెలల పగటుపూట మూలవేతనాలకు సమానమైన బోనసుకు కార్మికులు అర్హులు బోనసులో మూడవ వంతు అయా కార్మికుల ప్రావిడెంటు నిధికి జమకట్టబడుతుంది. 1950 కు గాను ఇదివరలోనే ఇచ్చిన బోనసును మినహాయించి, మిగతా మొత్తాన్ని తీర్పుప్రకటింపబడిన మూడు నెలల లోపు వారు కోరినమీదట 1950 కు రావలసిన బోనసు చెల్లింపబడుతుంది. 1950 లో కొంత కాలంమటుకే పనిచేసిన వారికి ఆ ప్రకారమే బోనసు యివ్వబడుతుంది. అయితే ఎవరికైనా బోనసు ఈ కింది పద్ధతి ప్రకారమే ఇవ్వబడుతుంది.

కంపెనీకి ఆర్థిక నష్టం కలిగించే దద్రవ్యపదార్థనుకూగాను కార్మికుడు పని లోంచి తొలగింపబడి యుండకూడదు.

పింఛను రెసిడెంట్ స్కీములు: బొంబాయి పారిశ్రామిక ట్రిబ్యునల్ బర్మా షెల్ కార్మికులకు మంజూరు చేసిన స్కీము ననుసరించి గాని బర్మా షెల్ మదరాసులో ప్రవేశపెట్టిన స్కీము ననుసరించిగాని, కార్మికుల ఇష్టప్రకారం ఒక గ్రాట్యూటీ స్కీము ప్రవేశపెట్టబడుతుంది. పింఛనుస్కీములకు అర్హులు కానట్టి వారందరికీ అదనపు పారితోషికంగా ఈ స్కీము ఉపకరిస్తుంది. పింఛను స్కీము కట్టులైయుండి, కాని పింఛనుకు పూర్వమే చనిపోయినందున లేక దుర్భిక్షతకు లోనైనందున లేక దుర్భిక్షతకు లోనగుటకు పూర్వమే అన్యథా పని మానేసినందున పింఛను పొందజాలనివారికి అందుకు బదులుగా ఈ స్కీము ఉపకరిస్తుంది. స్టాండర్డు వ్యాక్యూమ్ ఆయిల్ కంపెనీ, కాల్టెక్స్ (ఇండియా) లిమిటెడ్, ఈ కంపెనీలు ఈతీర్పు దృష్ట్యా తమ కనుసన్నలని తోచిన రీతిగా తమ తమ ప్రావిడెంటు, పింఛనుస్కీములలో కూర్పులు చేసుకోవచ్చును.

అధిక కరువుభత్యం లేక ఇంటి అద్దె

అలవెన్సు:- ఈ మూడు కంపెనీల సందర్భంలో ఎట్టి గృహవసతిస్కీము లేనందున, అధిక కరువుభత్యం లేక ఇంటి అద్దె అలవెన్సు కావాలన్న కోరిక తోసిపుచ్చబడింది.

బ్రూక్ బాండ్ కంపెనీ కార్మిక తగాదాలు

బర్తరఫ్ చెయ్యబడ్డ మెయింటీన్ అనే పనివాణికి తిరిగి పనిలోనికి చేర్చుటకు సంబంధించి కోయంబత్తూరులోని బ్రూక్ బాండ్ ఇండియా లిమిటెడ్ యజమానులకు, పనివారలకు వచ్చిన తగాదాగురించి కోయంబత్తూరు పారిశ్రామిక ట్రిబ్యూనలు తీర్పు చెప్పింది. మెయింటీన్‌కు బర్తరఫ్ చెయ్యడం న్యాయసమ్మతం కాదనీ, ఈ తీర్పు గెజెటులో ప్రకటించబడ్డ నెలరోజులలోపు అతను పనికి తిరిగి అప్పగింపబడుటలో ఉద్యోగ కాలానికి అప్పటికంటూనూ, మునుపటిజీతం, కరువుభత్యం ఎగైరాలతోను అతనిని పనిలోకి తీసుకోవలసిందిగా ట్రిబ్యునలు తీర్పు చెప్పింది.

మహారాణీ టాకీస్ కార్మికుల తగాదా

మహారాణీ టాకీసు (మద్రాసు) యజమానులకు, పనివారలకు కొన్ని విషయాల్లో వచ్చిన తగాదాగురించి మద్రాసు పారిశ్రామిక ట్రిబ్యునలు తీర్పు చెప్పింది:

శ్రీ రామస్వామిశాస్త్రులు, ఇంకా నగరంలోని ఇతర టాకీస్ యజమానులు పనివారలకు ఇస్తున్న జీతప్రమాణాలూ, ఇంక్రిమెంట్లు అమలులో ఉంటవి. కరువుభత్యం విషయంలో, నగరంలోని కార్మిక పరిశ్రమలకన్న వ్యయం చేసే ఖర్చు 160 కు హెచ్చిన పక్షంలో అంగా పెరిగిన ప్రతీ ఒక పాయింటుకు 8 అణాలచొప్పున పనివారలకు కరువుభత్యం చెల్లించాలి. 1950, 1951 సంవత్సరాలకు బోనసు, ప్రావిడెంటు ఫండు స్కీము, గ్రాట్యుటీ స్కీములకు సంబంధించిన పనివారలకోర్కెలు త్రోసిపుచ్చబడినవి.

వారానికి 16 ఆటలకు మించిన ప్రతి అదనపు ఆటకు రోజు వేతనంలో 7/8 వ వంతు మ్యాటినీ భత్యంగా చెల్లించబడుతుంది. అమ్మకం, తొక్కిడి కాలకియ్యడంవగైరా విధానాల ద్వారా టాకీసును ఇష్టపూర్వకంగా బదిలీచేస్తే పనివారల పర్యేక్షు నిబంధనలలో గాని, సౌకర్యాలలోగాని ఏవిధమైన మార్పు ఉండదు. అయితే టాకీసు మేనేజరు, హక్కుదారు ఇష్టానికి వ్యతిరేకంగా గాని, సమ్మతిలేకుండా గాని తొక్కులబార్పిడి జరిగే సమయంలో మాత్రం పై విషయం తెలపనేరదు. పనివారలకుమటుకు బాలకు ఉచితంగా పాసులను ఇచ్చే పద్ధతి యథాప్రకారం అమలులో ఉంటుంది. ఈతీర్పు పోర్టు సెయింటు జార్జి గెజెటులో ప్రకటించబడ్డ నెల రోజులలో తీరు అమలులోకి వస్తుంది.

జమ్మూలో ముస్లిం ప్రాబల్య ప్రాంతాలస్పష్టనిప్రయత్నం

కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా విధానాలపై ప్రజాపరిషత్ అధ్యక్షుడు ప్రేమనాథ్ డోగ్రావిమర్శ

మదరాసు, అక్టోబరు 14: జమ్మూ రాష్ట్ర ప్రజలు కాశ్మీరు ఇండియాలో పూర్తిగా చేరిపోవాలని కోరుతున్నందున జమ్మూ రాష్ట్రమును విచ్ఛిన్నం చేయుటకు షేక్ అబ్దుల్లా మహమ్మదీయ ప్రాబల్య ప్రాంతములను పృథక్కరించాడని కాశ్మీరు ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ప్రేమనాథ్ డోగ్రా నిన్న బాయంత్రం అన్నారు. పరిషత్‌లో వేలకొలది ముస్లిములు సభ్యులుగా వున్నారనీ వారందరూ కూడా కాశ్మీరు ఇండియాలో సంపూర్ణంగా చేరిపోవాలని కోరుతున్నారని కూడా డోగ్రా ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ చెప్పారు.

ప్రజాపరిషత్ అధ్యక్షులు గౌరవార్థం నిన్న బాయంత్రం ఉడ్స్ వద్ద ఆతిథ్యసంఘం తరఫున శ్రీ హెచ్. డి. రాజా యం. పి. అల్పాహారమిందు చేశారు రిపబ్లికన్ మంత్రి శ్రీ మూతిక్యశేలు బాయికర్ టి. ఆర్. వెంకట్రామశాస్త్రి, యం. ఎ. ముత్తయ్యచెట్టియార్, ఆర్. సుబ్బయ్యనాయుడు, భాజా సుబ్బారావు ప్రభృతులు పార్టీకి విచ్చారు. శ్రీ హెచ్. డి. రాజా ఆతిథులకు స్వాగతమిచ్చారు.

శ్రీ ప్రేమనాథ్ డోగ్రా సన్మానసభకు కృతజ్ఞత తెలిపి ఇల్లా చెప్పారు:—

"ఇటీవల జరిగిన ఇండో-కాశ్మీర్ ఒడంబడిక ననుసరించి షేక్ అబ్దుల్లాకు ప్రత్యేకంగా జండా, రాజ్యాంగము రాజ్యాధిపతి, న్యాయవిధానమును పుంచుకొనుటకు అనుమతి ఇవ్వబడింది. షేక్ పాకిస్తాన్ ఇండియాతో సంపూర్ణంగా చేరుటకు అంగీకరించలేదు. ప్రస్తుతి ఆర్థికస్థితిని బట్టి ఇండియాలో సంపూర్ణంగా చేరనిదే కాశ్మీరు అభివృద్ధి అవదని జమ్మూ కాశ్మీరు ప్రజలు విశ్వసిస్తున్నారు. అదీగాక అక్కడ ప్రజలకు పౌరస్వత్వము లేదేవు. ప్రభుత్వమును విమర్శించినవారిని విచారణలేకుండా నిర్బంధంలో వుంచుతున్నారు. పాకిస్తాన్ ఆధీన ప్రాంతంనుండివచ్చిన శరణార్థులకు స్థిరనివాసము ఇంతవరకు ఏర్పరచలేదు. షేక్ సాహెబ్ పరిషత్ మత సంస్థఅని అంటున్నారు. పరిషత్‌లో వేలకొలది ముస్లిములు సభ్యులుగా వున్నారు. షేక్ అబ్దుల్లా రాష్ట్రంలోని హిందూ మెజారిటీ ప్రాంతాలను ముస్లిం మెజారిటీ ప్రాంతాలుగా మారుస్తున్నాడు. జమ్మూ ప్రాంతంలో ఒక జిల్లాలో 1,60,000 హిందువులు 1,40,000 ముస్లిములు వున్నారు. దానిని విభజించి కొత్తగా "డోడా" అనే ముస్లిము జిల్లా సృష్టించబడింది. అక్కడ పరిస్థితులు మైనారిటీలు వుండటానికి వీలులేనంత దుర్భరంగావున్నాయి. కనుక నే ప్రజా పరిషత్ కాశ్మీరు ఇండియాలో పూర్తిగా చేరిపోవాలని కోరుతున్నది. అందుకోసం ఎన్ని త్యాగములనయినా చేయుటకు పరిషత్ సిద్ధంగావుంది. ఎన్నికార్యక్రమందు ముందు జమ్మూ కాశ్మీరు పరిస్థితులను భారతవర్ష ప్రజలకు తెలియజేయుట అవసరమని నేను పర్యటన ప్రారంభించాను. కాశ్మీరు విషయం యావద్భారత సమస్య. కొట్లాటలాడి మూడుబ్బు కాశ్మీరు రక్షణకు వ్యయం చేస్తున్నారు. కాశ్మీరు రక్షణకు యావత్ భారతదేశం రక్షణ ధారపోస్తున్నారు. పరిషత్‌కు సంబంధించినంతవరకు కాశ్మీరు ఇండియాలో సంపూర్ణంగా చేరివేస్తే భావిస్తున్నామని అన్నారు.

ప్రశ్నలకు సమాధానం ఇస్తూ బామి పేపర్ పత్రాలను ఒక్కసారి కొనగలమాద త్రోసివేసి ఉద్యోగుల ద్వారా పత్రికి తీసుకొని వచ్చినందున ఎన్నికలను పరిషత్ బహిష్కరించవలసివచ్చిందని శ్రీ డోగ్రా అన్నారు. ప్రజాభిప్రాయం తీసుకుంటే ఫలితం ఎల్లా వుంటుందని చెప్పగా ప్రజాభిప్రాయం తీసుకొనవలసిన అవసరమే లేదని డోగ్రా అన్నారు. మరొక ప్రశ్నకు సమాధానముగ పశ్చిమ జ్య సమితినుండి కాశ్మీరు వివాదాన్ని ఉపసంహరించాలని ప్రజాపరిషత్ అధ్యక్షుడు చెప్పారు.

అంతకుపూర్వము పరిషత్ అధ్యక్షుడు లాకలోకాలలో ప్రసంగించారు. కాశ్మీరు సంపూర్ణంగా భారతదేశంలో అంతర్భాగం కావాలనే పరిషత్ లక్ష్యమని శ్రీ ప్రేమనాథ్ డోగ్రా అన్నారు. మహారాజాను రాజప్రముఖ్‌గా వుంచాలని పరిషత్ కోరుతున్నదనికూడా వారన్నారు. సభకు శ్రీ వి. వి. విశ్వనాథన్ అధ్యక్షత వహించారు.

న్యూయార్కు, అక్టోబరు 18 పాలస్తీనా సమస్యను సమితి ఎజెండాలో చేర్చవలసిందని ఆరు అరబ్బీ రాజ్యాల ప్రతినిధులు ఇజ్రాయల్ ప్రతినిధి కూడా కోరారు.

ఆరుగు అరబ్బీరాజ్యాలు ఇవి: ఈజిప్టు, సిరియా, లెబనాన్, ఇరాక్, యెమన్, సౌదీ అరేబియా.

డీసెల్ రైలుకార్లు

తిరునల్వేలి, అక్టోబర్ 13: తిరునల్వేలి-త్రివేండ్రం, తిరునల్వేలి-ఆంబాసముద్రం మార్గాలలో డీసెల్ రైల్ కార్లను వేయటానికి నిశ్చయించబడ్డదని తెలుస్తున్నది. ఒక్కొక్కదాంట్లో 150 మంది ప్రయాణీకులు ఎక్కగలరు.

రెడ్‌హిల్సు చెరువు నీటిమట్టం

మదరాసు, అక్టోబరు 18: రెడ్‌హిల్సు చెరువు నీటిమట్టం నిన్న 84.71 యీ దినం 84.78 అడుగులు ఉన్నది. ఈ ప్రదేశంలో నిన్న 35 సెంట్లు 1.17 అంగుళాలవర్షం పడ్డది. పోలవరంలో నిన్న 73 సెంట్లు యీ దినం 3.4 అంగుళాలు తాంబరపాక్కంలో నిన్న 37 సెంట్లు యీ రోజున 3.4 అంగుళాలు పూండీలో నిన్న 77 సెంట్లు యీ రోజు 3.7 అంగుళాల వర్షం పడింది.

గిరిగాది కార్యక్రమం

మదరాసు, అక్టో 18: కోయంబత్తూరు మిల్లుయజమానులకు కార్మికులకు మధ్య ఏర్పడిన తగాదా అంశాలను కూర్చి పరిశీలించి కాళీదాసు మరియు నిమిత్తం ఇండియా ప్రభుత్వ కార్మికమంత్రి శ్రీ వి. వి. గారు ఈ నెల 27 వ తేదీన మదరాసు వస్తున్నారు. మీరు 27, 28 29 తేదీలలో కోయంబత్తూరు మిల్లు యజమానులు కార్మికుల ప్రతినిధులతో నగరంలో సంప్రదింపులు జరుపుతారు.

మార్కాపురం రైల్వేస్టేషన్‌లో వెయిటింగురూముల అవసరం

అధికారులకు విజ్ఞప్తి

మార్కాపురం, అక్టోబరు 11: ఈ పట్టణ రైల్వే ప్రయాణీకులు క్రితం మంగళవారం నాడు ఇండో మిషన్ స్టేటు బస్సుల్లో ప్రాప్రయిటరు శ్రీ వి. యం. టాంకుగారి అధ్యక్షతను సమావేశమై 33 మైళ్ళ దూరమున నున్న రైల్వేస్టేషనులో మూడవ తరగతి ప్రయాణీకులు తగిన వసతి లేక జాగా అవస్థలు పడుచున్నారనిప్రస్తుతమున్న 3 వ తరగతి ప్రయాణీకుల పెద్దు పెంచవలసినదని అధికారులకు కోరుతూ తీర్మానించారు. ఈ పట్టణం పలకలపల్లి మొదలగు ముఖ్య కేంద్రములన్నూ తాలూకా ముఖ్య పట్టణమున్నూ అయినప్పటికీ 2 వ తరగతి ప్రయాణీకులకు వైటింగు రూము లేదని, కనీసం పెంట్ హౌసు నిర్మించుటకు తగు తర్యతీసుకోవలెనని స్టేషనులో ఎగుమతి దిగుమతులకు సరకుల నిల్వ యుంచుటకు వలయు గూడ్సుషెడ్డు నిర్మించవ వలసిందనియు ఈప్రాంతములకు ముఖ్యవ్యాపార కేంద్రములగు గుంటూరు, విజయవాడలకు కొన్ని రైళ్లు అదనముగ వేయించవలసినదనియు రైల్వే వారిని కోరుదూ తీర్మానించారు. స్వ. వి.

సర్వీపట్నం తాలూకా గీత పనివార్ల సంఘం

సర్వీపట్నం, అక్టోబరు 10: ఈ తాలూకా (విశాఖజిల్లా) గీత పనివారు సభ, 9 వ తేదీ ఉదయం, యిక్కడ లోకల్ ఫండు వద్ద లో, రాష్ట్రగీత పనివారు సంఘాధ్యక్షులగు శ్రీ. అప్పారావుగారి అధ్యక్షతన జరిగింది. రాష్ట్రసంఘ ప్రధాన కార్యదర్శి, ఉరిటి రామయ్యగారు సభను ప్రారంభిస్తూ అభివృద్ధి నిరోధకులను కమ్యూనిస్టులు, గీతపనివారు సంఘంలో చీలికలు తెచ్చుటకు ఐక్యసంఘటన" అనే కృత్రిమపు పేరుతో యిటీవల ఒక సంఘాన్ని లేవదీశారని, అరచేతిలో వైకుంఠం చూపేవారి మాటలను నమ్మి మోసపోవద్దని హెచ్చరిక చేశారు.

అధ్యక్షులు అప్పారావుగారు, తాజా తోలు తాము ఇరిపిన కాయకాలాలు, ఆయన యిచ్చిన వాగ్దానాలు తెలిపి, అక్టోబరు ఆఖరులోగా, యీరితాడి చెట్ల నుండి నీరా గీసుకొనుటకు ప్రభుత్వ ఉత్తర్వులు కావచ్చునని చెప్పారు, సర్వీపట్నం తాలూకా సంఘానికి యీదిగువవారు కార్యవర్గంగా ఎన్నికైనారు.

అధ్యక్షులు: వెల్లి కన్నయ్య, ఉపాధ్యక్షులు: కర్రి సూరయ్య, ప్రధాన కార్యదర్శి: జాలిల పోతురాజు, సహాయ కార్యదర్శి: పసం పెంటయ్య, కోశాధికారి: బొందల రామమూర్తి మాగవారిపాలెం, పెదబొడ్డపల్లి, వేములపూడి గ్రామసంఘాలు గూడా యీ సభా వేళలో తమ యేర్పాటు చేయబడినవి. (ఒ. వి.)

చేనేత పారిశ్రామికుల యిబ్బంది

కాయకష్టముమీద ఆధారపడి జీవించు శూలిజనము చేనేతపారిశ్రామికులకు తగినంత కూలి చెల్లయలేక, సుద్ధ వ్యాపారం నుండదగించినందుకు వారికి పనిలేక చాలా యిబ్బందిపడుచున్నారు. తెనుకుపల్లి, తీర్థంబాళలకు వర్క్ కాకినీవో పెట్టినారు. విజ్ఞాన పరిగా పట్టయిలేక నియ్యం ప్రజలకు కొనుటలేదు.

ఆంధ్రకోస్తా జిల్లాలలో ముఖ్యమంత్రి పర్యటన

స్వామి సీతారాం ప్రకటన

భవరాం, అక్టోబరు 13. ముఖ్యమంత్రి పి. రాజగోపాలాచారి గారు ఆంధ్రకోస్తా జిల్లాల పర్యటనకు వచ్చిన ప్పుడు ఆయనయెడల సగౌరవముగా ప్రవర్తించుటకు మంచిదని, సైమన్ కమిషన్ యెడల ప్రవర్తించరాదన్న భావము పత్యేక ప్రకటనలో ప్రకటించినారని స్వామి సీతారాం ప్రకటించారు. ఇష్టము లేనివారు ఆయన సభలకు పోవక్కర లేదు. పోదలచినవారు ఆంధ్రాభిమానులు స్పష్టముగా ప్రకటించగల ఆదేశమును ఆంధ్ర భాగములో ఆయన కొసంగవలెను.

స్వామీజీ ఉద్యమం

ప్రవాసాంధ్రుల ఆర్థిక సహాయానికి అభ్యర్థన

కరుక్ బగాన్ (హుగ్లీ జిల్లా పశ్చిమ బెంగాల్), అక్టోబరు 10: "ఆంధ్ర రాష్ట్ర సాధనకు, స్వామి సీతారాం కృషి చేస్తున్నారు. ఇంత దూరంలో ఉన్న మనం సహాయం చేయలేమని, వారి సత్యాగ్రహంలో పాల్గొనక లేక పోయామని విచారింప నక్కరలేదు. స్వామీజీ ఉద్యమం జయప్రదం గావాలంటే ఆర్థిక సహాయం గూడా అవసరం. మనం కనీసం తలా ఒక్క రూపాయి చొప్పునయినా కొంతి డబ్బు పోగుచేసి పంపుదాం" అని అవధరాల పాపయ్యపంతులుగారు, యిటీవల దుర్గాపూజలలో, బెంగాల్ లక్ష్మీకొటాక్ మిల్సు తెలుగులైనులలో గ్రామజీవతి మహోత్సవము నాటక ప్రదర్శనల సందర్భంలో చెప్పారు.

ఇక్కడి ఆంధ్రభారతిమనోరంజనీ సమాజము వారిచే ఇంపన చంద్రశేఖరరావుగారిచే రచింపబడిన వేంకటేశ్వర మహాత్మ్యము అను నాటకం ప్రదర్శింప బడింది. ప్రతి సంవత్సరము, దసరా రోజుల్లో యీ విధంగా నాటకాలు వేయడం కద్దు. ఈనాటకానికి, చుట్టుప్రక్కల ప్రవాసాంధ్ర ప్రాంతాలయిన, టిటాఘర్, పోజీపూర్, కరుర్ పాటి, గరూతియా, గారెక్ పీథిచి, తెలికోఫాడా బొంది పీపాడా మొదలైన గ్రామములనుండి 2 వేలమంది వచ్చారు. కాటన్‌మిల్సులో పనిచేసే యూనోలోపియన్లు బెంగాలీ జనవచ్చి, తెలుగుభాషలోని పద్యములు విని చాలా ఆనందించారు.

భృగుకుమార్గిగా నటించిన కాళిదాసుగారిని వారదుడుగా నటించిన యుర్ర అప్పన్నగారిని అభినందించారు.

పాపయ్యపంతులుగారు, చిటా యీ విధంగా ఉత్సవం జరుపుతున్న సమాజంవారిని అభినందించారు.

పత్తర అంధ్ర రాష్ట్ర పౌరసరఫరాకు స్వామి సీతారాం పాటిస్తున్న ఉద్యమానికి ప్రవాసాంధ్రులమైన మనం చేయూత యివ్వాలి" అని పాల్గొన్నారు. సంఘసభ్యులు, ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంకోసం యివ్వవలసిన విరాళాలు, తంతిక్రిత్రవాదం 14 పాలి బాడీ టిటాఘర్ చిరునామాకు పంపవలెనని చెప్పారు. (ఒ.వి.)

తిరుపతి దేవస్థానంపై తమిళుల అధ్వర్యం: ఆంధ్రులకు హెచ్చరిక

తిరుపతి, అక్టోబరు 10: మద్రాసు ఎం. ఎల్. ఎ. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు మొన్న యిక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ తిరుపతి తిరుమల దేవస్థానం ధర్మకర్తల బోర్డు తమిళుల చేతుల్లో పడిపోవడం శోచనీయమని దేవస్థానం పరిపాలన ఆంధ్రుల చేతుల్లోకి వచ్చేంతవరకూ ప్రజలు విశ్రమింపరాదని హెచ్చరించారు.

స్థానికయువజన పెడరేషన్ తరఫున ఆయనకు పౌరసత్కారం సమర్పించారు. ఈ సందర్భంలో, వెంకటేశ్వర్లుగారు, మదరాసు ప్రభుత్వం, తిరుపతి పెన్నసైజ్ మిల్లును, కాగితం మిల్లును నేలం చేయడం మంచిదికాదని విమర్శించారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకొనేట్లు చేయుటకు తమపార్టీ తరఫున కాయకష్టులా కృషి చేస్తానని హామీ యిచ్చారు. ఈ విషయంలో ప్రజలుగూడా ఆందోళన చేయాలని కోరారు. తిరుపతి తిరుమల దేవస్థానం ధర్మకర్తలబోర్డు తమిళుల చేతుల్లో పడిపోవడం శోచనీయమని దేవస్థానం పరిపాలన ఆంధ్రుల చేతుల్లోకి వచ్చేంతవరకూ ప్రజలు విశ్రమింపరాదని హెచ్చరించారు.

గోపాలాచార్యుల స్మారక విద్యార్థి నిధి

టంగుటూరు, అక్టోబరు 10: వైద్యరత్న పండిత దీని గోపాలాచార్యుల స్మారక విద్యార్థి నిధి వారు ఈ సంవత్సరం ఈ దిగువ ముత్తైలను ఆయా వైద్యశాస్త్ర పేదవిద్యార్థులకు విద్యార్థి వేతనాలుగా మంజూరు చేశారు: దీని అమృతవల్లి రూ. 150/-, ఆర్. వి. కోదండరామాచార్యులు రూ. 100/-, వి. జి. కృష్ణమాచార్యులు రూ. 150/-, పి. వెంకటాచార్యులు రూ. 75/-, పి. సూర్యనారాయణాచార్యులరూ. 75/- వైద్యశాస్త్ర మహోపాధ్యాయులు ఈ విధి విధానాలు విరాళా లిచ్చి తోడ్పడాలని, వారిని కోశాధికారిగా దుక్కిపర్తుల నరసింహాచార్యులు గారికి (విజయవాడ) పంపవలెనని కార్యదర్శి వారు తెలుగం శేషనారాయణాచార్యులు గారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సిరిపురుకొత్తానాల అమ్మకానికి నిరసన

నవంబరు 9వ తేదీనాడు 'అసమ్మతిదిన' ప్రదర్శనలు

హైదరాబాదు, అక్టో. 13. భారత జాతీయ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెసు హైదరాబాదులోని తాలూకా కార్యవర్గంవారు నేడు ఇక్కడ సమావేశమై, తాసీలాబాదులో గల నిజాంలాంటి భవనములు ప్రభుత్వం స్వాధీనంలో ఎంతోమందిఉండగా, వాటిని కాదని సిరిపురుకొత్తానాల పెట్టి వాన్ని ఎవరో బయటివారు స్థానాల పెట్టుబడిదారులకు అమ్మివేయడంపట్ల తీవ్రమైన నిరసన తెలిపారు. రానున్న నవంబరు 9. వ తేదీనాడు నిరసన దినం జరపడానికిగూడ సభవారు నిర్ణయించారు.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, అక్టోబరు 12: కృష్ణానదిలో విజయవాడ అవకట్టవద్ద 5.9 అడుగులనీరు ఉన్నది అంటే తెలుపుల మట్టానికి 0.1 అడుగుమాత్రము తక్కువగా నున్నది. (స్వ. వి.)

సవరణ

నిన్నటిపత్రికయందలి డ్రైవరు దుర్మరణవార్తలో చివరి పేరాయందు 'ఆకస్మిక ప్రమాదంగా నిర్ధారణ చేశారు' అనుటకుబదులు 'ఆకస్మిక ప్రమాదంకాదని నిర్ధారణచేశారు. అని పొరపాటుగా పడినది. పాఠకులు దానిని సవరించుకొన ప్రార్థితులు.

రేడియో

గురువారం, అక్టోబరు 16

విజయవాడ

ఉ॥ 7 తెలుగువార్త॥, 7-15 మద్రాసు (బి) పలె, 7-30 మద్రాసు పలె, 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1 మద్రాసు (ఎ) పలె, 1-40 హిందీలో వా॥, 1-50 తెలుగువా॥, 2 మద్రాసు (బి) పలె, 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు,

సా॥5-30 యామిని సరోజినీదేవి (గాత్రం), 5-50 జోస్యుల విశ్వనాథం: వీణ, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-15 సంగీత శకుణ, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగువా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 గానసుధ (రి), 8 యామిని సరోజినీదేవి (గాత్రం), 8-30 జోస్యుల

నాణ్యమైన సరుకు ఉత్పత్తి ఆవశ్యకత

ఆర్థికశాఖమంత్రి దేశ్‌ముఖ్ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 18: సరి అయిన మార్గంలో కృషి చేసినయెడల పారిశ్రామిక వుత్పత్తి అదనపు పెట్టుబడులే కుండా 100 కి 10 నుంచి 15 వంతులు పెరుగుతుందని ఆర్థికశాఖమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ గారు నేడు యిక్కడ ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి పొంతికసహాయ పథకంక్రింద ప్రారంభించిన గణాంక శాస్త్రం కంట్రోలు శిక్షణశిబిరపు (స్టాటిస్టికల్ క్వాలిటీ కంట్రోలు) ప్రారంభిస్తూ మంత్రి ఇలాఅన్నారు: "పరిమాణంతోబాటు పరుకులనాణ్యాన్ని గూడా వృద్ధిచేయడం ఈ కోర్సు ఉద్దేశ్యము. ఈ విధంగా పరుకులనాణ్యాన్ని వృద్ధి చేయ్యాలని నేను బజ్జెటు ఉపన్యాసంలో సూచించివుంటిని. ప్రతి పరిశ్రమలోను తయారయ్యే సరుకులన్నీ నాణెమయినవిగా వుండేటట్లు చూడడం ఒక్క టెక్నిషియన్ల కర్తవ్యం మాత్రమేగాక పారిశ్రామికుల కర్తవ్యం గూడాను. టెక్నిక్కులతో బ్ఫాటుతో అన్ని పరిశ్రమలలోను నాణెమునకు ప్రమాణాలు యేర్పరచాలి. భారీపరిశ్రమలలో మాత్రమేగాక కుటీరపరిశ్రమలలో తయారయ్యే సరుకులకుగూడా ఈ ప్రమాణాలను వర్తింపజేయాలి."

టెండరు నోటీసు

40 నంబరు రంగు చీరలు సప్లయి చేయుటకు 21-10-1952 తేది సాయంత్రము 4 గంటలవరకు దిగువ సంతకము చేసినవారిచే సీలుచేసిన టెండర్లు కాళులు చేపికొనబడును. టెండరు డిపాజిట్టు రు. 400-లు మునిసిపల్ ఖజానాలో రు. 8/-లు చెల్లించి ఇతర వివరములు టెండరు ఫారములో దిగువ సంతకముదారువద్ద తెలుసుకోవచ్చును.

(సం) వి. సూర్యనారాయణ రావు,
29-9-52. కమిషనరు,
మునిసిపల్ ఆఫీసు, విజయవాడ.

నోటీసు

మద్రాసు, హిందూ రిలిజియస్ అండ్ ఛారిటబుల్ ఎండోమెంట్సు కమిషనరుగారి యొదుటనుండి:-

గుంటూరుజిల్లా, ఒంగోలుగ్రామం, శ్రీ కోదండరామస్వామివారి దేవస్థానము ట్రస్టీలు జారగోలు గ్రామంలో ఫామ్ నెం. 2899, మార్గు నం. 9, డోర్ నం. 46/31 గల స్థలమును విక్రయించుటకు తీర్మానము చుట్టుప్రక్కల గోరుచు, దాఖలు చేసిన దరఖాస్తు దిగువ సంతకము చేసినవారి (మద్రాసు) ఆఫీసులో 17-11-52 తేదిన విచారింపబడును. పదరు తేదీలో గాగాని ఆ తేదిన గాని రాబడిన ఆక్షేపణలు లేక సలహాలు ఆలోచించబడును.

టి. యం. చిన్నయ్య పిళ్లై.
కమిషనరు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

పెరంబూరు, హుబ్లి, మైసూరులలో నున్న రైల్వే స్టోర్సు డిపోలలో తుక్కు క్రింద కొట్టివేయబడి, పనికిరాని, 40/45 గాలనుల ఖాళీ ఉక్కు పీపాలు, 5 గాలనుల ఖాళీ డ్రమ్ములు, ఖాళీ కిరోసిన్ టిన్నులు, ఖాళీ సిమెంటు గోనె సంచులు వగైరాలు కొని, తీసికొని పోవుటకు సీలు చేసిన టెండర్లు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, పెరంబూరు, మద్రాసు-38 వారి ఆఫీసువద్ద 1952 అక్టోబరు 30-వ తేది మధ్యాహ్నము 3 గంటలవరకు దాఖలు చేసికొనబడి, 1952 అక్టోబరు 31-వ తేది ఉదయము 11 గంటలకు తెరవబడును.

టెండర్లు నిర్ణీత ఫారములో నుండవలెను. పదరు ఫారము ఒక్కటికి రు.5/-లు (ఈ సొమ్ము వాపసు యివ్వబడదు) మనియార్డరు ద్వారాగాని, నేరుగా గాని, చెల్లించు వారి పూర్తి పేరు, అడ్రసు తెలుపుచూ, సొమ్ముగా చెల్లించి, కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, పెరంబూరు, మద్రాసు-38 వారి వద్ద ఫారములు పొందవచ్చును. పేరు విధముగా పంపిన రెమిటెన్సులు అంగీకరించబడవు. టెండరు ఫారములు వి. పి. పి. గా పంపబడవు. అవి యితరులకు మార్చగూడదు.

1952 అక్టోబరు 29-వ తేది మధ్యాహ్నము 3 గంటల తర్వాత టెండరు ఫారములు యివ్వబడవు.

1 రోజంతు నరిపోవు ఔషధము రు 2/- లు
స్టాకిస్టులు: శ్రీధర మెడికల్ హాల్, విజయవాడ.
గిడివాడ హనుమంతరావు, తెనాలి.

ఒంగోలు మున్సిపల్ కౌన్సిల్ స్వతంత్ర అభ్యర్థులు

పౌరుల అభినందన

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు అక్టోబరు 11: నిన్న సాయంత్రం, ఒంగోలు మున్సిపల్ ఎన్నికలలో స్వతంత్రపార్టీ తరపున గెలిచిన సభ్యుల- సభినందించుటకు, కొండమీద దేవాలయముపద్ద శ్రీ ధారాగోపాల శాస్త్రిగారి (పురపాలక సంఘాధ్యక్షులు) అధ్యక్షతన జనిరంగసభ జరిగినది. 3 వేల మంది సభకు హాజరైనారు.

డా॥ చిలకపాటి అనంత కృష్ణమాచార్యులుగారి ప్రార్థన అంతరము, శ్రీ ధారా గోపాలశాస్త్రిగారు ఉపన్యసిస్తూ తమమిత్రులు, కొందరు చాలకాలము తుండి చైర్మన్ పదవికి ప్రయత్నిస్తూన్నారని, అట్టి వారు నేడు కమ్యూనిస్టులతో చేతులు కలుపుట విచారకరమని అన్నారు. ప్రపంచములో కమ్యూనిస్టులు జి. సి. యమ్, యల్. సి. యం పద్ధతుల నవలంబించుచూ, ఇండియాలో గూడా ఆ పద్ధతి నే ప్రవేశపెట్టివారనియు, వారి కుతంత్రములు యిప్పుడు జరిగిన ఎన్నికలలో ప్రజలు అర్థము చేసికొన గలిగినారని అన్నారు. కమ్యూనిస్టులు సంవత్సరము నుండి తమమీద పాగించుచున్న దుష్ప్రచారమునకు జవాబిస్తూ ఒంగోలులోని పొగాకు కంపెనికి మార్కెటు స్థల ప్రకారం సుమారు 175 ఎకరములు చవిటి నేలను, ప్రభుత్వమువారు కొన్ని షరతులపై యిచ్చారనియు, ఈ భూమి వితన యొక్క స్వంత పుపయోగార్థము యిచ్చినది గాదనియు, కమ్యూనిస్టులు ఆకలి మంటయను పేరుతో ఆ భూమిని ఆక్రమింప బలసినదిగా రెచ్చగొట్టు చున్నారనియు, తమ యాపదాక్తి కాంగ్రెసు ఉద్యమములో పోగొట్టుకొని, ఒక ఎకరా గూడా పొగాకు లేని పరిస్థితిలో కమ్యూనిస్టులు అపత్యమైన అవసరమైన దుష్ప్రచారము సాగించుట విచారకరమని శాస్త్రిగారు చెప్పారు.

కాంగ్రెసు సిద్ధాంతములు యెడతెగనెప్పుడు సమ్మతము గలవారనియు యిప్పుడు గెలిచిన 15 మంది స్వతంత్ర సభ్యులు గూడ కాంగ్రెసు యెడ సమ్మతము గలవారనియు, తాము మూడు సార్లు 18 సం॥ నుండి చైర్మనుగా నిర్వహించిన కాలములో పెరపర్చిన కృషి యొక్క మంచి చెడ్డలు ప్రజలకు తెలిసియే యున్నదనియు, తాము కొద్ది రోజులలో నే తమ పదవి విరమించుకోబోవుచున్నామనియు, చెబుతూ, నూతన సభ్యులు, పార్టీ వుద్దేశ్యములతో గాక, పట్టణాభివృద్ధికి పని చేయవలెననివిజ్ఞప్తి చేశారు. (శాస్త్రిగారు యీ ఎన్నికలలో పోటి చేయలేదు.)

తర్వాత, ఎన్నికలలో గెలుపొందిన స్వతంత్ర సభ్యులు శ్రీ కె. వీరాస్వామి నాయుడుగారు, మందర్ల వెంకటేశ్వర్లుగారు, శ్రీ కళాకారు నారాయణమూర్తిగారు, డా॥ చెరుపు రామకృష్ణగార్లు, మాట్లాడారు.

ప్రస్తుతం పురపాలక వర్గములో నిబలాబలములు స్వతంత్రులుగా 18 మంది ప్రజా సంఘంరిర్పు 4 గురు ఎన్నుకొనబడిరి. కొత్తం సభ జరుగకముందు పట్టణవీధులలో స్వతంత్ర సభ్యులతో వూరేగింపు జరిగినది.

శివ వార్డులో విజయము పొందిన వారు శ్రీ కొండేటి వీరరాఘవులుగారు (ప్రజాసంఘం) లోగడ ప్రచురింపబడిన వార్తలో యస్. ఎల్లమందగారి పేరు ఉన్నది అది పరిగాదని పొరపాటు తెలుసుకోగలరు సం.

హైదరాబాద్‌లో జైలు సంస్కరణల అవశ్యకత

హోంమంత్రి బిందూ ఉద్బోధ

హైదరాబాదు, అక్టోబరు 18: "జైళ్ళు గృహాలుగా పరిగణింపబడుతూ వచ్చిన సంస్థానంలోని చెరసాలలు అవతిశాలంలో నే సంస్కరణ గృహాలుగా మారిపోనున్నా"యని హైద్రాబాదు హోం మంత్రి శ్రీ గంజరావు బిందూగారు నేటి ఉదయం ఇక్కడ జరిగిన ప్రదర్శన శెయిలు ఉద్యోగుల మహాసభలో మాట్లాడుతూ ఉన్నారు.

ఈమహాసభ చెరసాలల ఇన్స్పెక్టర్ జనరలు కార్యాలయ భవనంలో జరిగింది. పైన పెర్కొన్న లక్ష్యసాధనకు అవశ్యం జరుగదగిన శెయిలు సంస్కరణల స్వరూప స్వభావాలను గురించి సభవారు చర్చించారు. ఖైదీల స్థితిగతులను బాగుపరచడం, వారికి శరీర వ్యాయామ శిక్షణగరపడం, ఆధునిక అవసరాలకు అనుగుణంగా శెయిలు ఉద్యోగులను తీర్చిదిద్దుచేయడం ఇత్యాలుకూడ ఈసభలో చర్చింపబడ్డాయి. రేపటితో యీసభ పూర్తి అవుతుంది.

ప్రస్తుతం సంస్థానం మొత్తం మీద అన్ని చెరసాలలలోనూ కలిసి 6 వేల మంది ఖైదీలు ఉన్నారు. ఇందులో క్రమశిక్ష విచారణజరిగి శిక్షవిధింపబడినవారు 2500 మంది, 120 మంది డిటెన్యూలు. మిగిలిన వారు యింకా విచారణలో ఉన్న బాపతు.

బిందూగారు తమ ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు. "కంటికి కన్ను, పంటికి పన్ను అనే రీతిని దెబ్బకు దెబ్బతీసే తత్వం మారిపోయింది. క్రమశిక్షణదృష్టితో చూస్తేనూ ఏదో కొంత దండన తప్పక అవసరమే. కాని శెయిలు అధికారులు తాము గొప్పవారమనీ, తమ చేతులకింద పడివున్న ఖైదీలు తక్కువ అంతస్తువారనీ భావించే పెద్దరిక బుద్ధి విడిచిపెట్టాలి. తమ చేతికింద వున్న ఖైదీల పాలిటికి తాము మిత్రులుగానూ శ్రేయోభిలాషులుగానూ భావించే తత్వం అలవరచుకోవాలి. ఖైదీల సమస్యను సంఘదృష్టితో గమనించాలి"

శెయిళ్లశాఖ అనుభవశాలియైన భవనానీగారి చేతులలో ఉన్నందుకు ఆయన పంతోషం వెలిబుచ్చారు.

శెయిళ్ల ఇన్‌స్పెక్టర్ జనరల్ భవనానీగారు మాట్లాడుతూ ఇట్లన్నారు: "ఖైదీల పరామరికలో అనూచానంగా పాటిస్తూ వస్తున్న పద్ధతి యిప్పుడు పాతపడిపోయింది. వారి పరామరికలో ఇప్పటి లక్ష్యములు వారిని క్రమబద్ధతేకూ, పనిపాటులకూ బాగా అలవాటుపరచి నైతికంగానూ, మానసికంగానూ వారినిసరిదిద్ది సంస్కరించడమే. దీనికి ఉపక్రమణిక సంస్థానం శెయిళ్లలో ఇది ఇండియన్ యూనియన్‌లో కలిసిపోయిన నాటి నుండి ప్రారంభమయింది."

అని అంటూ ఖైదీల బాగోగుల విషయమై హోంమంత్రి చూపుతున్న పట్టుదలను ప్రస్తుతించారు. శెయిళ్లలో ప్రభాత భేరీలు ఏర్పాటు చేశారు. ఖైదీల పంచాయతీ సంఘాలు స్థాపించారు. చిన్నపిల్లల కొట్లలోని పిల్లవాండ్రకు చిల్లరఖర్చులకై చిల్లర డబ్బులిచ్చే పద్ధతి పెట్టారు. తమను చూడవచ్చిన బంధు మిత్రాదులనుండి తను సాంతానికి గాను పండ్లు పుచ్చుకోవడానికి ఖైదీలకు అనుమతి యిచ్చారు. ఆయన అధికారానికి వచ్చిన యీ కాస్త కాలంలోనూ అమలు పెట్టబడిన సంస్కరణలలో ఇనికొన్ని (స్వ. వి.)

పెకింగ్ శాంతిసభ చర్చల సమీక్ష

'శాంతి' విజ్ఞప్తికి సభకుల ఆమోదం

హాంకాంగ్, అక్టోబరు 18: పెకింగు శాంతిసభ నేటితో ముగింపుకు వచ్చింది. ఈ ముగింపు సూచకంగా పెకింగులో ఉత్సవాదికాలు కూడా జరిగాయి.

సభకు వచ్చిన వారంతా "శాంతి వర్ధిల్లాలి" అని నినాదాలు చేశారు. కమ్యూనిస్టు పదాలుపాడారు. అయితే ఈ సభలో మాట్లాడిన వారి ఉపన్యాసాలు రేడియోలమీద 'జామింగు' కారణంగా బాగా వినిపించలేదు. దూర ప్రాచ్యంలో శాంతి రక్షణ ఉద్యోగానికి ఈ సభ పట్టి అంకురార్పణవంటిది మాత్రమేనని ఉపన్యాసకులు చెప్పినట్లు రేడియో ప్రకటనలు జరిగాయి.

కొరియాలో యుద్ధవిరమణ, ఇండోచైనాలో యుద్ధసమాప్తి, మలయాలో శాంతి, అన్నిచోట్ల సంచి విదేశీ సైన్యాల ఉపసంహరణ మొదలైన వాంఛితాలతో గూడిన తీర్మానాలను ఈ సభ వారు చర్చించారు. సభకు వచ్చిన ప్రతినిధులంతా తమ తమ రిపోర్టులను చదివారు. తరువాత శాంతి విజ్ఞప్తిని ఆమోదించారు.

అమెరికామీద ఆరోపణలు, జపానులో సైనికతత్వం పెరుగుతున్నదన్న నింద, ప్రభృతి విషయాలన్నీ ఈ సభలో చర్చితి పర్యవసానాలయినాయి.

విదేశ ప్రయాణాలపై అమెరికా ప్రభుత్వం విధిస్తున్న నిర్బంధాలు

ఆల్బర్ట్ ఐన్‌స్టయిన్ ప్రభృతుల విమర్శ

న్యూయార్క్, అక్టోబరు 18: ఆల్బర్ట్ ఐన్‌స్టయిన్ వంటివారి నోబెల్ బహుమతి పొందిన శాస్త్రజ్ఞులు సలుగురూ, మరి ఇతర ప్రముఖ పరమాణు శాస్త్రజ్ఞులు ముప్పయిమంది ఈ నాడే అమెరికా ప్రభుత్వపు విదేశ ప్రయాణ నిర్బంధాలను అతితీవ్రంగా నిరసించారు "ఎటామిక్ సైంటిస్ట్స్ ఇంటిలిజెన్స్" అనే పత్రిక అక్టోబర్ సంచికలో వారి విమర్శలు చేశారు. ఈ సంచిక ఈనాడే వెలువడ్డది.

ఈ సంచికను అమెరికా ప్రభుత్వపు 'విసా' నియమాలను విమర్శించుటకే ప్రత్యేక సంచికగా వెల్లడించారు. షికాగో యూనివర్సిటీ పాఠించక శాస్త్రాల ప్రొఫెసర్ డా॥ పిల్సన్ ఈ సంచికకు సంపాదకత్వం వహించారు.

'విసా' భాగవతం అని దీనిని నిరసిస్తూ ధీనివల్ల అమెరికాలో శాస్త్రజ్ఞుల సమావేశం లో పాల్గొనటానికి గానీ, ఉపాధ్యాయులుగా పని చేయటానికి గానీ వీలు లేకుండా పోయిన 26 మంది ప్రఖ్యాత విదేశ శాస్త్రజ్ఞులను ఈ సంచిక ఉదహరించింది.

నిరశన వ్రత విరమణ

న్యూఢిల్లీ, అక్టోబరు 18: ఒకవారం క్రిందట రాజఘాటువద్ద ఆ మరణ నిరశనవ్రతం ప్రారంభించిన వేలూ రోడ్డు కాంతిశీకు లయిదు గురు నేడు శెయిలులో పిక్కవాయకుడయిన బాబాకరన్‌సింగ్ గారి ప్రోత్సాహంపై నిరశనవ్రతం మానారు. ఆత్మహత్యచేసుకొన ప్రయత్నించారనే కారణమున నిన్న వీరిని అరెస్టుచేశారు. వేలూరోడ్డునుండి 175 కుటుంబాలను వెడలగొట్టినందుకుఆమ్మతి తెలుపుతూ వీరు నిరశనవ్రతం ప్రారంభించారు. నిన్న రాజఘాట్ వద్ద నిరశన వ్రతం ప్రారంభించిన యింకొకరు గురు గూడా బాబాకరన్‌సింగ్ ప్రోత్సాహంపై నిరశనవ్రతం మానారు. వేలూరోడ్డు శరణార్థులు విషయమై ప్రధానికి విన్నవిస్తానని బాబాకరన్‌సింగ్ వారికి వాగ్దానం చేశారు.

ప్రకాశంగారి అస్వస్థత

విజయవాడ, అక్టోబరు 18: టంగుటూరు ప్రకాశం పంతులుగారు యీ ఉదయం మద్రాసునుండి యిక్కడికి వచ్చారు.

రాత్రి మొదటి తరగతి పెట్టెలో ప్రయాణం చేస్తుండగా వర్షంకురిసి, నీరు లోపలికి కారి తడిసిపోయినందున బలవ జలుబు భారం చేసినందని అన్నారు. వచ్చిన దగ్గరనుండి చాల బలహీనంగా నుండి సాయంత్రంవరకు పడుకునే ఉన్నారు.

రెండుమూడు రోజులు యిక్కడే ఉంటారని తెలుస్తున్నది- (స్వ. వి.)

సమితివార్షిక సమావేశంలో చర్చకు వచ్చే సమస్యలు

వివిధప్రతినిధివర్గాల చేరిక

యునైటెడ్ నేషన్స్, అక్టోబరు 13: సమితి సర్వసభ్య సమావేశం రేపు ప్రారంభం అవుతుంది. అందులో ఇండియా పాకిస్తానులు అరబ్-ఆసియా రాజ్యాల వర్గానికి నాయకత్వం వహించి వలస రాజ్యాధికారుల మీద వారి విధానాలమీద పని ప్రారంభించగలవని పరిశీలకులు అనుకుంటున్నారు.

సమితి ఈ సమావేశంలో చర్చకు వచ్చే కొరియా సమస్య, మొరాక్కో, ట్యునీషియా సమస్యలు, దక్షిణాఫ్రికా జాత్యాహంకార విధానం ఈ అన్నింటినీ గూర్చి జరిగే చర్చల్లోను ఈ వర్గానికి చెందిన 15 రాజ్యాలు పాల్గొంటాయి. మొరాక్కో! ట్యునీషియా సమస్యలను అంతరంగిక సమస్యలని చర్చకు రాకుండా చేద్దామని ఫ్రాన్సు ప్రయత్నం చేస్తున్నదిగాని, అమెరికా మాత్రం ఈ సారి ఈసమస్యను చర్చకు తెచ్చే ఉద్యమాన్ని బలపరచడానికే నిశ్చయించుకొన్నది. అందువల్ల ఈ సమస్యలను గూర్చి చర్చ తప్పదు. అట్లాగే దక్షిణ ఆఫ్రికా సమస్య గూడాను.

వారే ఇండియా ప్రతినిధివర్గానికి నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మీపండిట్, పాకిస్తాన్ ప్రతినిధివర్గనాయకుడుగా సర్ జఫ్రుల్లా వచ్చినందువల్ల ఈ చర్చల్లో సుష్ఠుఅయిన రాజకీయ వైఖరద్వయం, ఉచితమైన వాగ్వైభవంవల్లే విరియగలవని పరిశీలకులు భావిస్తున్నారు.

కొరియాసమస్య విషయంలో సమితి నూత్న యుద్ధ విరమణ ప్రతిపాదనలు ప్రాతిపదికగా సమితిలో చర్చలు జరిగగలవని, ఆ సూచనలు ప్రాతిపదికగా పశ్చిమరాజ్యాలు యుద్ధ విరమణను సాధించాలని తాపత్రయపడుతున్నాయని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. అయితే, వీరి ఈ ప్రతిపాదనలకు రష్యా ప్రతిపాదనలు చేసి తీరుతుండవని, అందులో ఒక్క కొరియా యుద్ధ ఖైదీల వ్యవహారమే గాక అఖిల దూరప్రాచ్య సమస్యలను గూర్చిన ప్రస్తుక్తి వుంటుందని, ఈ విధంగా పశ్చిమరాజ్యాల ప్రయత్నాలను రష్యా ప్రతిహతం చేయవచ్చునని మరికొందరు పేర్కొంటున్నారు. కొరియా నుంచి అన్ని విదేశీ బలాలను ఉపసంహరించడం చైనా కమ్యూనిస్టు ప్రభుత్వానికి సమితిలో ప్రవేశం ఇవ్వడం ఇవి రష్యా ప్రతిపాదనలలో ముఖ్యాంశాలుగా వుండవచ్చునని గూడా వీరు అంటున్నారు.

సమితి ఈ సమావేశంలో చర్చకు వచ్చే మరో ముఖ్యవిషయం అఫ్రికా-కాంతిసంధి వ్యవహారం ఈ అన్ని సమస్యలు చర్చనీయాలు అయ్యే పరిక్రిస్మస్ పండుగలు వస్తాయంటున్నారు గాని, చాలామంది ఈ పక్షక్రైస్తవ సంవత్సరాది అనంతరం దాకా గూడా పొడుగు సాగవచ్చునని భావిస్తున్నారు. అప్పుడే చాలామంది ప్రతినిధులు న్యూయార్కు చేరుకున్నారు. ఈడెన్, షూమన్‌లు అమెరికా అధ్యక్షుని ఎన్నికలు ముగిసిన తర్వాతగాని ఇచ్చటకు రారు. ఈ సారి సమితికి కెనడా విదేశాంగ మంత్రి లెస్టర్ పియర్సన్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడవచ్చునని తెలుస్తున్నది.

మదగాసు, అక్టోబరు 18: బెంగుళూరునుండి అరికి కెరవెడుతున్న గుడ్సు రైలు హిరేహల్లిటుంకూరు మధ్య పట్టాలు తప్పినందున పరాసరి ప్రయాణములకు ఏర్పడిన ఆటంకం ఇవ్వాళ తొలగించబడింది.

ఇండియాకు జపానులో పారిశ్రామిక ప్రతినిధివర్గం

బొంబాయి, అక్టోబరు 18: జపానులో పారిశ్రామిక ప్రతినిధివర్గం ఒకటి త్వరలో ఇండియాకు రానున్నట్లు తెలుస్తున్నది.

పింగాణీ గాజు పాత్రలు మరి తయారుచేసే యంత్రాలూ, సైకిళ్లు, మరిమగాలు మాలువడికే యంత్రాలూ, గడియారాలూ, దర్జీమిషన్లు ఇండియాకు ఎగుమతి చేయడానికి ఏ మాత్రం అవకాశం వుందీ, ఇండియాలో పిటికి ఎంతగిరాకీ వుందీ అనేది ఈ ప్రతినిధివర్గం పరిశీలించగలదని తెలుస్తున్నది. ఈ ప్రతినిధివర్గం, పాకిస్తాన్‌సిలన్, థాయ్‌లాండ్, మలయా, హాంగ్ కాంగ్‌లకు కూడా వెళ్తుంది. వర్షకాలం అక్టోబరు నాటికి తిరుగు ప్రారంభిస్తారు. అమెరికా బ్రిటన్‌లకుజపాన్ నుంచి ఇట్టి ప్రతినిధి వర్గాలు రెండు ఇదివరకే వెళ్లాయి.

జపానుకు, ఇనుము ఉక్కు లోహపుతుక్కు చాలా కావాలనీ, ఇండియా ఎగుమతిచేస్తే అక్కడ కొనేవారు చాలామంది వున్నారనీ న్యూఢిల్లీలోని జపాను ప్రతినిధులు తెలుపుతున్నారు.

యుగోస్లావియాకు పశ్చిమరాజ్యాల సహాయం

బెల్‌గ్రేడ్, అక్టోబరు 18: 1952-53 లో యుగోస్లావియాకు ఏ మరకులు మీద ఆర్థికసహాయం చేయాలో అమెరికా, బ్రిటన్ ఫ్రాన్స్, యుగోస్లావియాలకు ఒప్పందం కుదిరినట్లు నేడు ప్రకటించబడ్డది. పశ్చిమ రాజ్యాలు 7 కోట్ల డాలర్ల సహాయం చేస్తున్నట్లు తెలుస్తున్నది.

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో. (రజిస్టర్డ్)
సర్వమేహచర్మరోగ నిపుణులు
కుష్ఠు, బొల్లి కిగ్యారంటీతో చికిత్స
కేటలాగు ఉచితముగా
రెడ్డి అండ్ కో., గూడూరు
(వయాతణుకు మీదుగా జిల్లా)

మద్రాసురాష్ట్ర ఇన్ఫర్మేషన్ సర్వీసు ఆపోషియేషన్ చతుర్థ వార్షికసభ ఈ నెల 11వ తేదీన రాజాజీ హాల్లో జరుగుతుంది. శ్రీ సి. ఆర్. రామస్వామి ఎం. ఎల్. ఎ. అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి సభను ప్రారంభిస్తారు.

రాజమండ్రి 7-వ వార్డు ఎన్నిక ఆపదల

ఎన్నికోద్యోగికి జిల్లాకోర్టు మునసబు ఉత్తరువు

రాజమండ్రి, అక్టోబరు 18: ఈ పురపాలక సంఘం 7-వ వార్డు ఎన్నిక కార్యక్రమాన్ని కొనసాగించరాదని ఎన్నికోద్యోగిని నిరోధిస్తూ జిల్లాకోర్టు మునసబు ఉత్తరువు చేశారు. ఎన్. శేషగిరిరావుగారు పెట్టుకొన్న పిటిషన్‌పై ఈ వుత్తరువు చేయడం జరిగింది. సవరింపబడిన ఓటర్ల జాబితాలో తమ పేరు చేర్చబడలేదనీ, అందుచే తమకు ఓటు చేసే అవకాశం లేకుండా పోయిందనీ, కనుక ఈ ఎన్నిక ఆపుచేయించ వలసిందనీ శేషగిరిరావుగారు పిటిషన్లో కోరారు. (పి. టి. ఐ)

2, 5, 10, 17, 24 వార్డుల ఎన్నికలు చెల్లరాదని కొందరు అభ్యర్థులు దావాలు చేశారు. ఆగస్టు 22-న ఎన్నికోద్యోగి ప్రచురించిన ఓటర్ల జాబితా సరిగా లేదన్నదే ఇందుకు కారణంగా పేర్కొన్నారు. దావాలు చేసిన వారిలో చెల్లు వార్డుల వారీ 2-శీరావు సూర్యారావు వగైరా. 5-వ వార్డులో శేషగిరిరావు. 10-వ వార్డు శాతమ్మ, బోగా రామస్వామి వగైరా. 17-ఓడూరి లక్ష్మణం పు, పువ్వుల వీర్రాజు. 24-బంటుమిల్లి వీరన్న వగైరాలు. (స్వ. వి.)

నేడే చూడండి
ఈస్టిండియా వారి
సంక్రాంతి
విశాలాంధ్ర • మైసూరు
రాష్ట్రములందంతటా
విజయవంతముగా
నడచుచున్నది....
ఇప్పుడు జయప్రదముగా 2-వ వారము మద్రాసు శ్రీ కృష్ణాలో నడుచుచున్నది. ప్రతి దినము 3 ఆటలు.

మీ కడుపులోని అమ్లాధిక్యతను నివారించును
బి. సి. పి. డబ్ల్యు. బ్రాండ్
మిల్క్ ఆఫ్
మెగ్నీషియా
అమ్లమువ్యవసవరచును
కడుపుబ్బరంనుగ్గించును శీఘ్రక్షిక
నేదిగా పనిచేయును. తీర్థక్షిక
కోర్చరును.
బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్
ఏజంట్లు:
ఎన్. దేశాయ్‌గౌండర్ & కో.
41, అందరు వీధి, మదరాసు.

ట్రెడ్ రబ్బర్
మరియు మరమ్మతు పరికరాలు
* లేటెక్సు ఫోం ప్రాడక్టులు
* రిబ్ రబ్బర్ మాటింగులు
* ఆటోమోటైల్ & సైకిల్ టూబులు
* పారిశ్రామిక రబ్బరు షీటింగులు
* పాదరక్షల టూబులు, హోస్ పైప్, ట్యూబింగులు వగైరా.
National
Tyre&RubberCo.of India.Ltd.
కోట్టయం.
దిగువ కోట్లు పిలిపోలు.
సైట్ హౌస్, తాండాపేట, బెంగుళూరు-2
335, తంబుచెట్టి వీధి, మద్రాసు.
36, పెమ్మాకల్, మధురై.

వరంగల్లు కాంగ్రెస్ కమిటీనుంచి రెండు ఏళ్ల పాటు బహిష్కరణ

మొన్నటి మునిసిపల్ ఎన్నికలలో అధికార అభ్యర్థులతో పోటీచేసినందువల్ల నిర్ణయం

వరంగల్లు అక్టోబర్ 18: ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికలలో అధికార కాంగ్రెసు అభ్యర్థులతో, పౌరసంఘం అభ్యర్థులుగా పోటీచేసిన కె. లక్ష్మీనారాయణ (పౌరసంఘం అధ్యక్షులు) మదూరి శంకరలింగం, ముద్దాల అనంతయ్యగార్లను రెండు సంవత్సరాల వరకు కాంగ్రెసునుంచి బహిష్కరించారు. ఈనిర్ణయంతో బాటు, ఇంకా తొలగింపబడవలసిన వారెవరైనా ఉంటే విచారణకై తెలియపరచవలసినదిగా ప్రకటికాంగ్రెసు సంఘం వారు పట్టణ కాంగ్రెసును కోరనట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈసందర్భంలో ఆంధ్రపత్రిక విలేఖరితో మాటాడుతూ, ఎన్నికల ఫలితాలు వెల్లడి అయిన పిమ్మట హైద్రాబాద్ కాంగ్రెసు పెద్దలతోను, స్థానిక కాంగ్రెసు వారితోను జరిగిన సంభాషణలు వాటి ఫలితాలు తిలక్రిందివని లక్ష్మీనారాయణ గారన్నారు. నగర శ్రేయోభివృద్ధి కార్యక్రమాలను పురస్కరించుకొని ఆచరణాత్మకంగా కృషి చేయుటకు తాపెప్పుడూ సంసిద్ధమేననీ, అయితే కాంగ్రెసు యొక్క ఈనిర్ణయంవలన, ఉండవలసిన పద్ధతం సంపుచితమై పోయిందనీ ఆయన చెప్పారు.

ఎన్నికలు జరిగి దాదాపు నాల్గు మాసములు గడచినను ఇంతవరకు మున్సిపల్ కమిటీ ఏర్పడే అవకాశం ప్రభుత్వం కల్పించనందున తీవ్రమైన సంచలనం కలిగింది. పౌరసంఘంవారు ఈసందర్భంలో ప్రభుత్వంపై "హైకోర్టులో రిట్" దాఖల్ చేయడానికి నిర్ణయించుకొన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఇదికాక, ఇంతవరకు ప్రభుత్వం నామినేట్ చేయవలసిన ఏడుగురు సభ్యులను ఖాళీ కొనుండటం ప్రజాస్వామిక వ్యవస్థకు వ్యతిరేకమని కూడ వీరు అభిప్రాయపడుతున్నారు.

పార్లమెంటుకు డా॥ గిద్వానీ తీర్థానాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 18: వ. పాకిస్తానునుండి వచ్చిన శరణార్థుల పునరుద్ధరణ కార్యక్రమాలు యెంత వరకు సాగినవో విచారించి నివేదిక పంపడానికి భారత ప్రభుత్వం నిష్పాక్షికమైన ఒక సంఘాన్ని యేర్పరచాలనే తీర్మానాన్ని వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదించ డా॥ పైత్రాయ్ గిద్వానీ నోటీసిచ్చారు. "కేంద్ర ప్రభుత్వం లోను, రాష్ట్రీయ ప్రభుత్వాల్లోను మంత్రులుగా ఉన్నవారు, మాజీమంత్రులు, అండర్ సెక్రటరీ హోదాకు పైబడిన అధికారులు, ఈహోదాతో సమానమైన హోదాకల యితర అధికారులు స్వాతంత్ర్యానికి పూర్వము అనంతరము గూడా తమ ఆస్తుల వివరాలను తమ, తమ భార్యాపిల్లల పేర నేల మాణిగలలో వున్న డిపాజిట్లు, బ్యాంకునిల్వలను తెలపాలని ప్రధాని కోరి, ఈ సమాచారమును పార్లమెంటు వారికి తెలపాలి" అనే తీర్మానాన్ని గూడా వచ్చే పార్లమెంటు సమావేశములో ప్రతిపాదింపడా॥ పైత్రాయ్ గిద్వానీ నోటీసిచ్చారు.

పెద్దాపురం మున్సిపల్ కమీషనర్: కౌన్సిల్ అభినందన

పెద్దాపురం, అక్టోబరు 12: ఈ మున్సిపాలిటీకి, శ్రీ తోటకూర రంగారావుగారు కమిషనరుగా వచ్చినదిలగాయతూ, ప్రజారంజకముగా పరిపాలన నిర్వహించినందుకు, వారిని అభినందిస్తూ, పురపాలకసంఘంవారు యిటీవలి సమావేశంలో ఒక తీర్మానం చేశారు. (ఎ. వి.)

దక్షిణభారతంలో ప్రాజెక్టుల నిర్ధారణకు ఉపసంఘం

అవసరమని ప్లానింగ్ కమిషన్‌కు కర్నాటక కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్పగారి సూచన

బొంబాయి, అక్టోబరు 18: దక్షిణ భారతదేశంలో మాటిమాటికి కరువులు రాకుండాచేసే పథకాన్ని నిర్వచించడానికి ప్ల